పేజీలు :12
వేల :5/-

మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక

www.mediatodaydaily.com

CHAIRMAN : K.KOTESWAR RAO(KKR)

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 178 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) మంగళవారం 29-9-2026 పేజీలు 15 వేల 5/-

సైమన్ గో బ్యాక్ తరహాలో..

సర్ గో బ్యాక్!

దేశంలో ఉద్యమం తథ్యం..

బ్రిటీషోడి తరహాలో నరేంద్ర మోదీ పాలనఈసీని

అడ్డుపెట్టుకొని ప్రజాస్వామ్యానికి ఎసరు

ఓట్లపై కలెక్టర్ అధికారాల్నీ లాక్కున్నారు

జనాభా పెరుగుతుంటే ఓట్లు తగ్గుతున్నాయి

ఇప్పటికే 13 కోట్ల ఓట్లు తొలగించారు

మొత్తం 30 కోట్ల ఓట్లకు ఎసరు పెట్టారు

గతంలో ఏ 'సర్'లోనూ ఇలా చేయలేదు

తెలంగాణ ప్రాజెక్టుల్ని మోదీ తొక్కిపట్టారు

సెమీ కండక్టర్‌ను గుజరాత్‌కు తీసుకెళ్లారు

డీలిమిటేషన్‌ను మళ్లీ ఫ్రీజ్ చేయాల్సిందే

సంఖ్యాబలం పెత్తనం వల్లే తెలంగాణ వచ్చింది

శివుడు పేదల దేవుడు.. రాముడు సంపన్నుల దేవుడు..

'ప్రతిదిన్' సదస్సులో సీఎం రేవంత్



న్యూఢిల్లీ, సెప్టెంబరు 28 మీడియా టుడే

ఎన్నికల సంఘాన్ని అడ్డం పెట్టుకొని అడ్డగోలుగా ఓటర్లను తొలగిస్తున్న కేంద్ర ప్రభుత్వ ఏకపక్ష విధానాలను అడ్డుకొనేందుకు దేశ ప్రజలంతా ఏకమయ్యే రోజు వచ్చిందని రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. వందేళ్ల క్రితం సైమన్ కమిషన్ నియామకాన్ని వ్యతిరేకిస్తూ దేశ ప్రజలంతా ఉద్యమించిన తీరునే మళ్లీ 'సర్ గో బాక్' పేరుతో అన్ని రాష్ట్రాల ప్రజలు ఉద్యమించడం తథ్యమని చెప్పారు. ఓట్ల తొలగింపు కేవలం కాంగ్రెస్ పార్టీ సమస్య కాదని, మొత్తం దేశానికి సంబంధించిన సమస్య అన్నారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి మమతా బెనర్జీ, శరద్ పవార్, ఉద్ధవ్ ఠాక్రే, స్టాలిన్ తదితర విపక్ష నేతలంతా ఏకమౌతారని అన్నారు. సోమవారం ఆయన ఢిల్లీలో అస్సాం దినపత్రిక ప్రతిదిన్ పత్రిక నిర్వహించిన సదస్సులో మాట్లాడారు. స్వాతంత్రోద్యమ సమ యంలో ఏకపక్షంగా భారత ప్రభుత్వ చట్టాన్ని రూపొందించే ప్రయత్నాన్ని అడ్డుకొనేందుకు లాలా లజపతి రాయ్ సైమన్ గోబ్యాక్ ఉద్యమాన్ని నిర్మించారని రేవంత్‌రెడ్డి గుర్తు చేసుకున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ కూడా ఏకపక్షంగా సైమన్ కమిషన్ తరహాలో ఎన్నికల సంఘం నిర్మాణాన్ని మార్చి సొంత అవసరా లకు వాడుకుంటున్నారని ఆరోపించారు. బీజేపీ 'బ్రిటిష్ జనతా పార్టీగా మారిపోయిందని ఎద్దేవా చేశారు. స్వాతంత్ర్యం వచ్చాక రాజ్యాంగ సభలో సుదీర్ఘం గా చర్చించి ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించారని, ఆ తర్వాత జరిగిన అన్ని స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్లలో ప్రతీ పౌరుడికి ఓటుహక్కు కల్పించడమే లక్ష్యంగా పని చేశారని, మొదటిసారి ఓట్లను తొలగించడానికి దీన్ని దుర్మార్గంగా వాడుతున్నారని మండిపడ్డారు. దేశంలో జనాభా పెరుగుతుంటే ఓట్లు మాత్రం ఎందుకు తగ్గుతున్నాయని రేవంత్ ప్రశ్నించారు. మోదీ, సీఈసీ జ్ఞానేశ్ కుమార్ కలిసి కోట్ల కొద్దీ ఓట్లను తొలగిస్తున్నారని మండిపడ్డారు. 2014లో మోదీ ప్రధాని అయినప్పుడు దేశంలో 81 కోట్ల ఓట్లు ఉండగా 2019 నాటికి 91 కోట్లకు, 2024 నాటికి 97 కోట్లకు చేరాయన్నారు. తాజాగా ఏకంగా 13 కోట్ల ఓట్లు తొలగించారని చెప్పారు. వీటితో పాటు కొర్రీల ద్వారా మొత్తం 30 కోట్ల ఓట్లు తొలగించడం లక్ష్యంగా పని చేస్తున్నారని ఆరోపించారు. ప్రశ్నించే వారిని, ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతూ వాట్సాప్, సోషల్ మీడియాలో పోస్టులు పెడుతు న్న వారిని లక్ష్యంగా చేసుకొని ఓట్లు తొలగిస్తు న్నారని చెప్పారు. మోదీజీకి అనుకూలంగా ఉన్నవారికి మాత్రమే ఓటు హక్కు ఉండేలా కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. బూత్ స్థాయి అధికారికి, కలెక్టర్‌కు ఉండే అధికారాలను సైతం ఢిల్లీలో కూర్చు న్న ఎన్నికల సంఘం తన గుప్పిట్లోకి తీసుకుం దని, ఏఐ టెక్నాల జీని వాడి ఓట్లను తొలగిస్తోందని అన్నారు. ముగ్గురు ఎన్నికల కమిషనర్లలో ఇద్దర్ని పక్కన బెట్టి జ్ఞానేశ్ కుమార్ ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. రాజ్యాంగ నిర్మాతలు దేశంలో ప్రజాస్వామ్యం పరిఢవిల్లాలని ప్లాన్ చేస్తే మోదీ ఎన్నికల సంఘాన్ని అడ్డం పెట్టుకొని మొత్తం ప్రజాస్వామ్యానికే ఎసరు పెడుతున్నారని అన్నారు. జ్ఞానేశ్ కుమార్‌ను పది రోజులు ఉత్తర కొరియాకు పంపించాలని, ఆయన కిమ్ దగ్గర శిక్షణ తీసుకొచ్చి, ప్రధాని మోదీకి దేశంలో వందకు వంద శాతం ఓట్లు వేయిస్తారని రేవంత్ ఎద్దేవా చేశారు. 'సైమన్ గో బ్యాక్' తరహాలో సర్ గో బ్యాక్' నినాదం కింద దేశమంతా ఏకమవడం తథ్యమని చెప్పారు.

బిహార్‌లో సంకీర్ణ భాగస్వామిగా

ఉన్నందుకు సిగ్గుపడుతున్నా


నేరగాళ్లకు భయం ఉండట్లేదు.. మహిళలపై నేరాలకు అడ్డేలేదు

నన్ను మంత్రి పదవి నుంచి తొలగించినా భయపడను

కేంద్ర మంత్రి, ఎల్‌జేపీ(ఆర్వీ) చీఫ్ చిరాగ్ పాసవాన్ వ్యాఖ్యలు

ఎన్నికల సంఘం మీదా ఇటీవల విసుర్లు

మహిళల పట్ల నేరాలకు అడ్డే లేదు



పట్నా : బిహార్‌లో మహిళల పట్ల నేరాలు పెరిగిపోతుండటంపై కేంద్ర మంత్రి ఎన్డీఏ భాగస్వామ్య పక్షం ఎల్‌జేపీ(ఆర్వీ) అధినేత చిరాగ్ పాశ్వాన్ ఆందోళన వ్యక్తం చేశారు. తాను బిహార్ రాష్ట్ర ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్నందుకు సిగ్గ పడుతున్నానన్నారు. ఇటీవల జమూయ్, సమస్తిపూర్, బంకా, తదితర జిల్లాల్లో మైనర్ బాలికల మీద వరుసగా జరిగిన అత్యాచార యత్నాలను ఆయన ప్రస్తావించారు. ఇవి దేశవ్యాప్తంగా బిహార్ పరువు తీశాయన్నారు. ఏ బాలిక మీదైనా చేయి వేయడానికి నేరగాళ్లు వణికిపోయే విధంగా ప్రభుత్వ చర్యలు ఉండాలని చెప్పారు. పోలీసులు అంటే భయం లేకుండా పోయిందని, ఇలా ఉంటే శాంతి భద్రతలను ఎలా కాపాడతారని ప్రశ్నించారు. కూటమి భాగస్వామిగా మాట్లాడినందుకు తనకు నోటీసు ఇచ్చినా, తనను పదవి నుంచి పీకేసినా భయపడేది లేదన్నారు. రెండు రోజుల క్రితం ఆయన ఎన్నికల సంఘం(ఈసీ) విషయంలోనూ ఎన్డీఏ కూటమి వైఖరికి భిన్నంగా మాట్లాడారు. వివిధ వర్గాలు లేవనెత్తుతున్న అనుమానాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత ఈసీ మీద ఉందన్నారు. ప్రభుత్వంలో ఉన్నంత మాత్రాన గుడ్డిగా ఎవర్నీ సమర్థించే ప్రసక్తే లేదని చెప్పారు. బిహార్ సంకీర్ణ భాగస్వామి అయిన ఎల్‌జేపీకి 19మంది ఎమ్మెల్యేలు, ఐదుగురు ఎంపీల బలం ఉంది.

నేరుగా ప్రధాని మోదీ రాజీనామాను అడగండి

సీజేపీకి కేజ్రీవాల్ సలహా



న్యూఢిల్లీ, సెప్టెంబరు 28 మీడియా టుడే

భారత ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని, లేకుంటే తాము అక్టోబర్ 2న భారీ నిరసన చేపడతామని కాక్రోచ్ జనతా పార్టీ(సీజేపీ) ప్రకటించిన నేపథ్యంలో ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. 'నేరుగా ప్రధాని మోదీ రాజీనామా కోసం డిమాండ్ చేయండి' అని ఆయన సలహా ఇచ్చారు. సోమవారం ఓ టీవీ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ వ్యాఖ్యలు చేశారు. 'మొదట మీరు (సీజేపీ) ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు డిమాండ్ చేశారు. ఇప్పుడు జ్ఞానేష్ కుమార్ రాజీనామా కోరుతున్నారు. ఇవన్నీ ఎందుకు? నేరుగా బాస్ రాజీనామా చేయాలని నిరసన చేయండి. ఎందుకంటే ఇప్పటివరకు అన్నీ ఆయన ఆజ్ఞలతోనే జరిగాయి' అని కేజ్రీవాల్ పేర్కొన్నారు. అనంతరం ఆయన ఈ వ్యాఖ్యలను ఎక్స్‌లో షేర్ చేశారు. ఇకపై నిరసనలు మోదీ రాజీనామా కోసం జరుగుతాయని క్యాప్షన్ పెట్టారు. కాగా 'సర్' ప్రక్రియలో పలు అంశాలపై ఎన్నికల కమిషనర్లే అభ్యంతరాలు వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. దీంతో ఎన్నికల సంఘం చుట్టూ వివాదం రాజుకుంది. ఈ నేపథ్యంలో సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని, లేనిపక్షంలో అక్టోబర్ 2న నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే హెచ్చరించారు.

సచివాలయం వద్ద

నిరసనలు సిగ్గుచేటు

ఈ దుస్థితికి రేవంత్, భట్టి తలదించుకోవాలి: హరీశ్



హైదరాబాద్, సెప్టెంబరు 28 : మీడియా టుడే

రాష్ట్ర పరిపాలనకు కేంద్రంగా ఉండాల్సిన తెలంగాణ సచివాలయం. కాంగ్రెస్ పాలనలో నిరసనలకు అడ్డాగా మారిందని, ఇది సిగ్గుచేటని బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు పేర్కొన్నారు. రిటైర్డ్ ఉద్యోగులు, కాంట్రాక్టర్లు సచివాలయం వద్ద ఆందోళనకు దిగాల్సిన పరిస్థితి ఏర్పడినందుకు సీఎం రేవంత్‌రెడ్డి, ఆర్థికమంత్రి భట్టి విక్రమార్క తలదించుకోవాలని ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. బడా కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తూ.. చిన్న కాంట్రాక్టర్లు, రిటైర్డ్ ఉద్యోగుల బిల్లులు నెలల తరబడి పెండింగ్‌లో పెట్టడం దారుణం అని, ఏళ్ల తరబడి బిల్లులు పెండింగ్‌లో పెట్టి.. ఎన్నోసార్లు బాధితులు మొరపెట్టుకున్నా పట్టించుకోకుండా.. ఇంకెంతకాలం తప్పించుకు తిరుగుతారు? అని ప్రశ్నించారు. పెండింగ్ బిల్లుల మంజూరు కోసం 20-30శాతం కమిషన్ డిమాండ్ చేస్తున్నారంటూ గతంలో సచివాలయంలో ఆర్థిక మంత్రి చాంబర్ ముందు బాధితులు ఆందోళనకు దిగారని.. మరి, కమిషన్లు ఇవ్వడం లేదనే బిల్లులు ఆపుతున్నారా? అని ప్రశ్నించారు. రిటైర్డ్ ఉద్యోగులకు బకాయిలు విడుదల చేస్తామని మే నెలలో సీఎం రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హామీ ఇచ్చారని గుర్తుచేస్తూ.. మాటలు కోటలు, దాటితే చేతలు గడప కూడా దాటవనేందుకు ఇంతకంటే నిదర్శనం ఏం ఉంటుంది? అని ప్రశ్నించారు. 30ఏళ్లకు పైగా సేవలందించిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే గౌరవం ఇదేనా? వారిగోడు ఈ ప్రభుత్వానికి పట్టదా? అని అడిగారు.

బీసీ సంక్షేమానికి

ప్రభుత్వ ప్రాధాన్యం

రూ.60 కోట్లతో 50 వేల మందికి కాటమయ్య రక్షణ

కవచాలు: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్, సెప్టెంబరు 28 : మీడియా టుడే

రాష్ట్రంలో బీసీ సంక్షేమ పథకాల అమలుకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. బీసీ సంక్షేమ శాఖపై సోమవారం ప్రజాభవన్‌లో నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఇప్పటివరకు 1.30 లక్షల మంది విద్యార్థులకు ప్రీ-మెట్రిక్, పోస్ట్-మెట్రిక్ స్కాలర్‌షి?పల నిధులు రూ.450 కోట్లను నేరుగా వారి ఖాతాల్లో జమ చేశామన్నారు. గీత కార్మికుల సంక్షేమానికి ఉద్దేశించిన 'కాటమయ్య రక్షణ కవచాలు' పథకం కింద ఇప్పటివరకు 50 వేల మందికి కిట్లు మంజూరు కాగా, ఇప్పటికే 40 వేల కిట్లను అందించామని తెలిపారు. ప్రస్తుతం శిక్షణ పొందుతున్న మరో 10 వేల మందికీ కిట్లను అందిస్తామన్నారు. ఈ పథకం కోసం మొత్తం రూ.60 కోట్లను ఖర్చు చేస్తున్నామని తెలిపారు. బీసీ నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించే లక్ష్యంతో రూపొందించిన 'రాజీవ్ యువ వికాసం' పథకాన్ని నవంబరు నుంచి ప్రారంభిస్తామని భట్టి తెలిపారు. మహాత్మా జ్యోతిబా పూలే గురుకులాల్లో పెండింగ్ బిల్లులను త్వరలోనే క్లియర్ చేస్తామని హామీ ఇచ్చారు. గురుకుల విద్యాలయాలకు సొంత భవనాలను మంజూరు చేయాలని ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేయగా... ఆ అంశాన్ని పరిశీలిస్తామని భట్టి విక్రమార్క తెలిపారు. ఈ ఏడాది ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకం కింద 180 మంది విద్యార్థులకు రూ.18.40 కోట్ల నిధులను విడుదల చేశామని చెప్పారు. ఈ పథకం దరఖాస్తు గడువును అక్టోబరు 15 వరకు పొడిగిస్తున్నామని ప్రకటించారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్' భవనాల నిర్మాణ పనులను వేగవంతం చేసి, ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని భట్టి విక్రమార్క ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒకటి చొప్పున నిర్మిస్తున్న ఈ భవనాల నిర్మాణానికి కలెక్టర్లతో కలిసి ఇంజనీరింగ్ అధికారులు వెంటనే ప్రత్యేక 'వర్క్ క్యాలెండర్'ను రూపొందించాలని ఆదేశించారు.

ఎండీఆర్‌పై 'స్టే' విధించలేం!

చట్టబద్ధత ఏంటో పరిశీలిస్తాం: సుప్రీం



న్యూఢిల్లీ, సెప్టెంబరు 28: మీడియా టుడే

రూ.2 వేలు దాటిన యూపీఐ చెల్లింపులపై మర్చంట్ డిస్కౌంట్ రేట్(ఎండీఆర్) విధించడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు విచారణకు స్వీకరించింది. ఎండీఆర్‌పై తక్షణం 'స్టే' విధిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయలేమని స్పష్టం చేసింది. అయితే, ఈ వ్యవహారంపై విచారణ చేస్తామని, ఎండీఆర్ విధింపునకు ఉన్న చట్టబద్ధత ఏంటో పరిశీలిస్తామని ధర్మాసనం వ్యాఖ్యా నించింది. పిల్‌పై కౌంటర్ అఫిడవిట్ వేయాలని కేంద్రాన్ని ఆదేశించింది. దీనిపై 4వారాల్లోగా సమగ్ర వివరాలను అందిం చాలని కోరుతూ.. కేంద్ర ప్రభుత్వం, ఆర్బీఐ, నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(ఎన్‌పీసీఐ)లకు నోటీసులు జారీ చేసింది. కాగా, ఎండీఆర్ విధానం అక్టోబరు 15 నుంచి అమల్లోకి రానుంది.

అల్యూమినియం తయారీ హబ్‌గా

భారతదేశ తూర్పు ప్రాంతం

ఒడిశా, పశ్చిమ బెంగాల్ సామర్థ్యాలను

సమన్వయపరుస్తాం: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 28 మీడియా టుడే

ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశ తూర్పు ప్రాంతాన్ని పారిశ్రామిక అభివృద్ధి కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఖనిజాల నిర్వహణకు సంబంధించి ఒడిశాకు ఉన్న సామర్థ్యాన్ని పశ్చిమబెంగాల్‌లోని పారిశ్రామిక, ఆర్థిక, రవాణా సామర్థ్యంతో అనుసంధానించడం ద్వారా.. తూర్పు ప్రాంతాన్ని ప్రపంచస్థాయి అల్యూమినియం తయారీ హబ్‌గా మార్చవచ్చన్నారు. సోమవారం కోల్‌కతాలో నిర్వహించిన 'అంగుల్ అల్యూమినియం పార్క్ రోడ్ షో'లో పరిశ్రమలు, వ్యాపార రంగాల ప్రతినిధులను ఉద్దేశించి కిషన్‌రెడ్డి మాట్లాడారు. రక్షణ, రైల్వే, ఎలక్ట్రిక్ వాహనాలు, ఏరోస్పేస్ వంటి అనేక రంగాల్లో అల్యూమినియం కీలకమని.. 'భారత్ నెట్ జీరో 2070' లక్ష్య సాధనలోనూ అల్యూమినియం ప్రధానపాత్ర పోషిస్తుందని తెలిపారు. 'అల్యూమినియం విజన్ 2047' ద్వారా అల్యూమినియం ఉత్పత్తిని ఆరు రెట్లు పెంచడం, బాక్సైట్ ఉత్పత్తిని ఏటా 150 మిలియన్ టన్నులకు తీసుకెళ్లడం, రీసైక్లింగ్‌ను గణనీయంగా పెంచడం, లో కార్బన్ టెక్నాలజీలను ప్రోత్సహిస్తామని కిషన్‌రెడ్డి తెలిపారు. ప్రపంచ అల్యూమినియం మార్కెట్‌లో భారత్ వాటాను 2047 నాటికి 10 శాతానికి తీసుకెళ్లాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు.


తులం బంగారం ఇస్తామన్న వాళ్ల ఫొటోలు పోలీస్ స్టేషన్లలో పెట్టాలి!

భూములకు పట్టాలు ఇప్పించమని అడుగుతున్న రైతుల ఫొటోలు కాదు

రైతుల మీదకు 4 వేల మంది పోలీసోళ్లను పంపిస్తారా?

ఇదేమైనా దండయాత్రా?

బుల్లెట్ ట్రెయిన్ ప్రాజెక్టు బాధిత రైతులతో కేటీఆర్



హైదరాబాద్, సెప్టెంబరు 28: మీడియా టుడే

తులం బంగారం ఇస్తామన్న హామీలతో అధికారంలోకి వచ్చి, ఆ తర్వాత ఆ హామీలను మర్చిపోయిన వాళ్ల ఫొటోలు పోలీస్ స్టేషన్‌లో పెట్టాలేగానీ రైతులవి కాదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తమ భూములకు పట్టాలు ఇప్పించమన్న రైతుల ఫోటోలను పోలీసులతో ఎందుకు తీయించారని ప్రభుత్వాన్ని నిలదీశారు. లంగలు, దొంగలు, ప్రజలకు మాట ఇచ్చి తప్పిన మోసగాళ్ల ఫొటోలే పోలీస్ స్టేషన్లలో ఉండాలన్నారు. న్యాయం చేయమని కోరుతున్న రైతులను వేధించడం దుర్మార్గమన్నారు. బుల్లెట్ ట్రెయిన్ ప్రాజెక్ట్‌లో భూములు కోల్పోనున్న బహదూర్‌పల్లికి చెందిన రైతులతో సోమవారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ఇందిరమ్మ రాజ్యంలో అందరికీ పట్టాలిస్తామని, ఎస్సీ, ఎస్టీ, బీసీలకు చెందిన అసైన్డ్ భూములకు పట్టాలు ఇస్తామని హామీలివ్వలేదా? ఆ మాట చెప్పిన వ్యక్తి మోసం చేస్తే పోలీస్ స్టేషన్‌లో ఆయన ఫొటో పెట్టాలా? లేక రైతుల ఫొటోలు పెట్టాలా?' అంటూ పరోక్షంగా సీఎం రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. రైతుల ఇళ్ల మీదకు ఏదో పక్క దేశం మీద దండయాత్రకు పోయినట్టు 4 వేల మంది పోలీసోళ్లను పంపారని విమర్శించారు. రైతుల భూముల విషయంలో ప్రభుత్వం వద్ద ఉన్న ఆధారాలను బహిరంగంగా చూపించాలని డిమాండ్ చేశారు. తాము బుల్లెట్ ట్రెయిన్‌కు వ్యతిరేకం కాదని, రియల్ ఎస్టేట్ దందాను మాత్రం ఒప్పుకోమని చెప్పారు. ఏడాది తర్వాత కేసీఆర్ మళ్లీ అధికారంలోకి వస్తారని, బహదూర్‌పల్లిలోనే మీటింగ్ పెట్టి రైతులకు పట్టాలు అందిస్తామని కేటీఆర్ పేర్కొన్నారు.

రాయనిగూడెం అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా పౌష్టికాహార పక్షోత్సవాలు

చిన్నారుల చిరునవ్వులే మా బలం: సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు గుండు రామంజి గౌడ్



గరిడేపల్లి: సెప్టెంబర్28: మీడియా టుడే:

గరిడేపల్లి మండలం పరిధిలోని రాయనిగూడెం గ్రామపంచాయతీలో అంగన్వాడీ కేంద్రం వేదికగా అద్భుతమైన రీతిలో పౌష్టికాహార కార్యక్రమం నిర్వహించారు. రేపటి పౌరులైన చిన్నారుల ఆరోగ్యం, గర్భిణీలు, బాలింతల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమం గ్రామంలో పండుగ వాతావరణాన్ని తలపించింది.?ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ మరియు సూర్యాపేట జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు, ప్రజానాయకులు గుండు రామంజి గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు స్వయంగా పౌష్టికాహారాన్ని అందించి, వారి ముఖాల్లో చిరునవ్వులు చిందించారు. ?ఆరోగ్యకరమైన బాల్యమే బలమైన భవిష్యత్తు సర్పంచ్ గుండు రామంజి గౌడ్ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో గుండు రామంజి గౌడ్ మాట్లాడుతూ.. దేశ భవిష్యత్తు అంగన్వాడీ కేంద్రాల్లోనే రూపుదిద్దుకుంటుందని ఉద్ఘాటించారు. చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని సమూలంగా నివారించడం, వారి శారీరక మరియు మానసిక ఎదుగుదలకు పౌష్టికాహారం అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు.గర్భిణీలు మరియు బాలింతలు తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. తల్లులు ఆరోగ్యంగా ఉంటేనే పుట్టబోయే బిడ్డలు ధృఢంగా ఉంటారని, ఆ దిశగా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఆయన సూచించారు. గ్రామంలోని ప్రతి పేద కుటుంబానికి, ప్రతి చిన్నారికి సంక్షేమ ఫలాలు అందేలా తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని రామంజి గౌడ్ భరోసా ఇచ్చారు.?పౌష్టికాహార ప్రాముఖ్యతపై అవగాహన?ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది పౌష్టికాహార ప్రాధాన్యతను గ్రామస్తులకు పూసగుచ్చినట్లు వివరించారు. పిల్లలకు కేవలం ఆహారం అందించడమే కాకుండా, పరిసరాల పరిశుభ్రతను పాటించడం వల్ల అనారోగ్య సమస్యలను దూరం చేయవచ్చని తెలిపారు. "పౌష్టికాహారం – ఆరోగ్యకరమైన బాల్యం – బలమైన భవిష్యత్తు" అనే సమున్నత సందేశంతో ఈ కార్యక్రమం సాగింది. గ్రామస్తులు, తల్లులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.?పాల్గొన్న ప్రముఖులు:?ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి సునీత, అంగన్వాడీ టీచర్లు చంద్రకళ, నాగమణి, రాయని గూడెం ఏఎన్ఎం డాక్టర్ సుష్మ, ఆశ వర్కర్లు, అంగన్వాడీ సిబ్బంది మరియు గ్రామ పెద్దలు, తల్లులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

నూతన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు ప్రొసీడింగ్ పత్రాలను పంపిణీ చేసిన హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి



హాలియా మున్సిపాలిటీ, నల్గొండ జిల్లా, మీడియా టుడే నల్లగొండ బ్యూరో

హాలియా మున్సిపాలిటీ సమావేశ మందిరంలో మొదటి విడతలో భాగంగా 34 మంది నూతన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను పంపిణీ చేసిన మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి, కమిషనర్ కె.రవీందర్ రెడ్డి, వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్,2 వ వార్డు కౌన్సిలర్ నకిరేకంటి అన్నపూర్ణ సైదులు, 5 వ వార్డు కౌన్సిలర్ సలహాదారు చిట్టిపోలు కరుణాసాగర్,9 వ వార్డు కౌన్సిలర్ చెరుపల్లి ముత్యాలు, కో ఆప్షన్ సభ్యులు, చెన్ను రాజేశ్వరి, వర్కాల శేఖర్ రెడ్డి,ఎండి రషీద్, హౌసింగ్ ఏఈ గారు, లబ్ధిదారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా చైర్మన్ గారు మాట్లాడుతూ,పేదలకు గృహవసతి కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి సురక్షితమైన గృహం అందించడం జరుగుతోందని తెలిపారు.ఇల్లు నిర్మాణం చేసుకునే క్రమంలో ఎక్కువ దబ్బులు వెచ్చించి ఆర్థిక ఇబ్బందుల్లో పడకూడదని సూచించారు.ఈ సమావేశానికి హాజరైన లబ్ధిదారులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ప్రభుత్వం మరియు చైర్మన్ గారికి,వైస్ చైర్మన్ గారికి, కౌన్సిలర్లకు, కోఆప్షన్ సభ్యులకు,మున్సిపాలిటీ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

విప్లవ వీర కిశోరం భగత్ సింగ్‌కు జాతీయ రత్న ఇవ్వాలి

సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం.బాల నరసింహ

మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (సెప్టెంబర్ 28):

విప్లవ వీరకేశ్వరం భగత్ సింగ్ జాతీయ రత్న ఇవ్వాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నరసింహ జిల్లా కార్యదర్శి ఎం డి ఫయాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భగత్ సింగ్ జయంతి సందర్భంగా నిర్వహించిన సభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాల నరసింహ సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్ డిమాండ్ చేశారు.భారతదేశ బానిస సంకెళ్లు తేల్చడానికి ఉరి కంబానికి ఉయ్యాలగా భావించి మృత్యుని ముద్దాడిన విప్లవ వీర కిషోర్డు అమరుడు షహీద్ భగత్ సింగ్ గారికి భారతరత్న ఇవ్వాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఏం బాల నరసింహ సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎంఎస్ డిమాండ్ చేశారు. భగత్ సింగ్ 119వ జయంతి వేడుకలు స్థానిక సిపిఐ జిల్లా కార్యాలయంలో అఖిలభారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం కోసం ములుగు మీసాల వయసులోనేప్రాణాలర్పించినఅమరులత్యాగాలను స్మరించడానికి వీలులేనంత బిజీగా ఈ ప్రభుత్వాలు ఎందుకు మారాయిని వారు ప్రశ్నించారు. భగత్ సింగ్ జయంతి వేడుకలను వర్ధంతులను అధికారికంగా నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు.80 సంవత్సరాల స్వతంత్ర భారతదేశ చరిత్రలో భగత్ సింగ్ విగ్రహాన్ని సైతం భారత్ లో పార్లమెంట్లో లేకపోవడం అత్యంత బాధాకరమైన నేడు రాజ్యాన్ని నడుపుతున్న శక్తులు కులం మతం ప్రాంతం పేరుతో దేశాన్ని విడదీసే ప్రయత్నం చేస్తున్నాయని మరో మారు ఈ దేశానికి భగత్ సింగ్ వచ్చిందన్నారు. భగత్ సింగ్ స్ఫూర్తితో యువత ముఖ్యంగా పెద్ద ఎత్తున తమ హక్కుల సాధన కోసం ఉద్యమించాలన్నారు. అర్హత లేని అనేక వ్యక్తులకు భారతరత్న కావాలని అడుగుతున్నారు. ఎంతో మందికి భారతరత్న ఇచ్చి నేడు భగత్ సింగ్ పేరు ఎందుకు గుర్తుకు రావడం లేదని వారు ప్రశ్నించారు. ఈ దేశంలో మనిషి అనే వాడు ఉన్నంతవరకు భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్, చంద్రశేఖర్ ఆజాద్, అశోకుల్లా ఖాన్, రాంప్రసాద్, బిస్మిల్ ల పేర్లు చిరస్మారంగా నిలిచిపోతా యన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు హెచ్ ఆనం జి, భగత్ సింగ్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మధు గౌడ్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మారేడు



శివశంకర్, సిపిఐ పెద్ద కొత్తపల్లి మండల సహాయ కార్యదర్శి లక్ష్మీనారాయణ, నాగర్‌కర్నూల్ పట్టణ సహాయ కార్యదర్శి కొత్త రామస్వామి, డిహెచ్చిహెచ్ రాష్ట్ర సమితి సభ్యులు వంకేశ్వరం శ్రీనివాసులు, ఏఐవైఎఫ్ మాజీ జిల్లా అధ్యక్షులు ఈర్ల భూపేష్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి శివకృష్ణ, ఉపాధ్యక్షులు బాల పీర్,,సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి శేఖర్, హుస్సేన్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు విష్ణు, సిపిఐ నాయకులు సాయిలు, ఉషమ్మ, రాములు, తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

ఎస్ఐఆర్ (సర్)పై భారీ కాంగ్రెస్ పార్టీ నిరసన కార్యక్రమం

కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ తక్షణమే రాజీనామా చేయాలి



మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (సెప్టెంబర్ 28):

ఏఐసీసీ , టీపీసీసీ పిలుపు మేరకు సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోనీ కలెక్టర్ కార్యాలయం ముందు డీసీసీ అధ్యక్షుడు, అచ్చంపేట చిక్కుడు వంశీకృష్ణ ఆధ్వర్యంలో భారీ నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు ఏమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి,కల్వకుర్తి ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి, బాలాజీ సింగ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు మాట్లాడుతూఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, నిష్పక్షపాతిత్వం అత్యంత ముఖ్యమైనవి. ఎస్ఐఆర్ ప్రక్రియలో చోటుచేసుకున్న అక్రమాలు, అవకతవకలపై సమగ్ర విచారణ జరిపి ప్రజలకు వాస్తవాలను వెల్లడించాలి.ఎన్నికల వ్యవస్థపై ప్రజలకు పూర్తి విశ్వాసం ఉండేలా ఎన్నికల సంఘం వ్యవహరించాలని.ఎన్నికల సంఘం తీరుకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటం కొనసాగిస్తుందని . ఎస్ఐఆర్‌పై సమగ్ర సమీక్ష చేపట్టి, ప్రజల హక్కులను కాపాడాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఘనంగా ఆర్ట్ ఉ క్రాఫ్ట్ ప్రదర్శన



కోదాడ, సెప్టెంబర్ 28 (మీడియా టుడే)–:

జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, కోదాడలో సోమవారం ఆర్ట్, మరియు కల్చర్ ప్రోగ్రాం లో భాగంగా ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ ప్రదర్శనను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థినులు తమ స్వయంకృషితో వివిధ రకాల బొమ్మలు, పేపర్ క్రాఫ్ట్స్, పుష్పాల నమూనాలు, గ్రీటింగ్ కార్డులు, అలంకరణ వస్తువులు మరియు వివిధ కళాకృతులు తయారు చేసి ప్రదర్శించారు. విద్యార్థినులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమలోని సృజనాత్మకత, ఊహాశక్తి మరియు కళా నైపుణ్యాలను చాటుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి. సుశీలాబాయి మాట్లాడుతూ, విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. విద్యార్థులు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకొని కొత్త విషయాలను నేర్చుకుంటూ, తమ సృజనాత్మకతను మరింత అభివృద్ధి చేసుకొని ముందుకు సాగాలని సూచించారు.పాఠశాల దాత కట్ట సత్తిరెడ్డి కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులు తయారు చేసిన కళాకృతులను పరిశీలించి వారిని అభినందించారు. విద్యార్థుల సృజనాత్మక ప్రతిభను ప్రోత్సహించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయురాలు బి. సుశీలాబాయి, పాఠశాల దాత కట్ట సత్తిరెడ్డి ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు, పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థినులు పాల్గొన్నారు. విద్యార్థినులు రూపొందించిన ఆకర్షణీయమైన కళాకృతులతో ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

గ్రామ పంచాయతీ సిబ్బంది మృతి



జనగామ జిల్లా కొడకండ్ల మీడియాటుడే సెప్టెంబర్ 28:


కొడకండ్ల గ్రామ పంచాయతీ లో పారిశుధ్య కార్మికునిగా పని చేస్తున్న అందే లక్ష్మయ్య (50) ఆదివారం రోజు సాయంత్రం మృతి చెందగా సర్పంచ్ దూలం మమత జీపీ పాలక మండలి సభ్యుల తో కలిసి పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. అనంతరం గ్రామ పంచాయతీ వద్ద లక్ష్మయ్య మృతికి సంతాపం తెలిపి మౌనం పాటించారు. తక్షణ అవసరాల నిమిత్తం పది వేల రూపాయలను జీపీ నుంచి అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ జీపీ వర్కర్ లక్ష్మయ్య మరణం గ్రామ పంచాయతీ కి తీరని లోటు అని ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో జీపీ కార్యదర్శి ఆంజనేయులు, ఉపసర్పంచ్ ఎండీ షాన్నా,వార్డు సభ్యులు సిబ్బంది పాల్గొన్నారు.

మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ (ఎం.ఎస్.ఎఫ్)

గరిడేపల్లి మండల అధ్యక్షులుగా బుడిగ చక్రవర్తి నియామకం

గరిడేపల్లి: సెప్టెంబర్ 28: మీడియా టుడే:


గరిడేపల్లి మండల కేంద్రంలో సూర్యాపేట జిల్లా ఎం.ఎస్.ఎఫ్ ఇన్చార్జ్ పందిటి నవీన్ కుమార్ మాదిగ ఆధ్వర్యంలో ఎం.ఎస్.ఎఫ్ మండల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. గరిడేపల్లి మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కొత్తపల్లి రవి మాదిగ అధ్యక్షతన ఈ సమావేశం అత్యంత ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశంలో గరిడేపల్లి మండల ఎం.ఎస్.ఎఫ్ అధ్యక్షులుగా బుడిగ చక్రవర్తిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.?సమావేశ ముఖ్య ఉద్దేశం మరియు నాయకుల స్పందన?ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జ్ పందిటి నవీన్ కుమార్ మాదిగ విలేకరులతో మాట్లాడుతూ పలు కీలక విషయాలు వెల్లడించారు:?మందకృష్ణ మాదిగ ఆదేశాలు: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాలు, డిగ్రీ కళాశాలలు, జూనియర్ కళాశాలలు మరియు వివిధ విద్యాసంస్థలలో మాదిగ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించడానికి ఈ కమిటీలు ఏర్పాటు చేయబడుతున్నాయి. ?విద్యార్థుల సమస్యల పరిష్కారం: ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడం, హాస్టళ్లలో కల్పిస్తున్న వసతుల లోపాలు, విదేశీ విద్యకు సంబంధించిన ఇబ్బందులు మరియు విద్యారంగంలో ఉన్న ఇతర లోపాలను గుర్తించి వాటి పరిష్కారం కోసం ఈ వేదిక పోరాడుతుంది.?హక్కుల సాధన: మాదిగ జాతికి చెందిన ప్రతి ఒక్క విద్యార్థి ఎలాంటి అన్యాయానికి గురికాకుండా ఉన్నత విద్యను అభ్యసించేలా వారిని చైతన్యవంతం చేయడం మరియు వారి హక్కులను సాధించుకునే దిశగా నడిపించడమే ఈ ఫెడరేషన్ ప్రధాన ధ్యేయమని ఆయన స్పష్టం చేశారు.?పాల్గొన్న ప్రముఖులు?ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి నకిరేకంటి రవి మాదిగ, ఉపాధ్యక్షులు దూరే వినోద్ మాదిగ, మండల ప్రధాన కార్యదర్శి బరిగల సతీష్ మాదిగ,



కోశాధికారి ఆలంపల్లి శేఖర్ మాదిగ, రాయినిగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు తిమోతి రాజు పాల్గొన్నారు.?వీరితో పాటు మాచర్ల కనకయ్య, మచ్చ గురేష్, మాచర్ల నాగార్జున, మచ్చ సురేష్, పిట్ట వెంకటేష్, మచ్చ నాగార్జున, మచ్చ విష్ణు, వట్టెపు మధు, సతీష్, మచ్చ ఆదాం తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన అధ్యక్షునికి శుభాకాంక్షలు తెలిపారు.

కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమ ప్రభుత్వం


సర్పంచ్ మమత సతీష్ గౌడ్



జనగామ జిల్లా కొడకండ్ల మీడియా టుడే సెప్టెంబర్ 28:

కాంగ్రెస్ ప్రభుత్వం పేద బడుగు బలహీనా వర్గాల సంక్షేమ ప్రభుత్వం అని కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ అన్నారు. ఆదివారం రోజు మండల కేంద్రంలోని నీ గ్రామ పంచాయతీ వద్ద స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారు లకు పంపిణీ చేశారు . ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ స్మార్టీ రేషన్ కార్డులు నిరంతర ప్రక్రియ అని అర్హులందరి కి అందిస్తామన్నారు. నిరంతరం ప్రజా సంక్షేమశీ కోసం అనేక పథకాలను ప్రవేశ పెట్టిందన్నారు. ప్రజా పాలన ప్రభుత్వం కు ప్రజలు అందరూ తోడుగా అండగా ఉండాలని కోరారు. స్మార్ట్ కార్డ్ ను అందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి కి కృతజ్ఞతలు, లబ్ధిదారు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జి పి ఒ గూగులోతు రమేష్ వార్డు సభ్యులు అందే అరుణ్ కుమార్,సరోజన,శివరాత్రి వెంకన్న, అందే సాయిదయ్య తదితరులు పాల్గొన్నారు.

నల్లమల ఆదివాసి చెంచు పెంటల్లో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే



మీడియా టుడే నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (సెప్టెంబర్ 28):

నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లోని నల్లమల అటవీ ప్రాంతంలోని ఆదివాసి చెంచులు నివసించే అప్పాపూర్, బౌరాపూర్, ఈర్లపెంట, మేడిమల్కలు, సుంగిడి గుండాలు, కొల్లం, కొమ్మనపెంట ప్రాంతాల్లో ఆదివారం అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ విస్తృతంగా పర్యటించారు.ఈ సందర్భంగా ఆయా చెంచు పెంటల్లోని ఆదివాసులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా తాగునీరు, ఉపాధి అవకాశాలు, ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు, జనన ధృవీకరణ పత్రాలు తదితర సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.అలాగే ఆదివాసులు ఎదుర్కొంటున్న వైద్య, ఆరోగ్య సమస్యలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. చెంచు పెంటల్లో నివసించే ప్రజలకు నిరంతరం వైద్య సేవలు అందేలా ప్రతిరోజూ వైద్యులు, పారామెడికల్ సిబ్బంది పెంటలను సందర్శించేలా చర్యలు తీసుకోవాలని ఆదివాసులు ఎమ్మెల్యేను కోరారు.

బౌరాపూర్ ఆలయ అభివృద్ధికి రూ.10 లక్షలు

బౌరాపూర్‌లోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయాన్ని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా దేవాలయ అభివృద్ధికి రూ.10 లక్షల నిధులతో అభివృద్ధి పనులు చేపడతామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.నల్లమల ప్రాంతంలోని ఆదివాసి చెంచుల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవడమే తన ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ తెలిపారు.ఆదివాసి చెంచుల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి నాయకులు, చెంచులు మహిళలు, చిన్నారులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

యూఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఘనంగా భగత్ సింగ్ 119 వ జయంతి.



మీడియా టుడే అచ్చంపేట (సెప్టెంబర్ 28):

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణ కేంద్రంలో సోమవారం యుఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పట్టణంలోని సాహితీ పారామెడికల్ కళాశాలలో ఘనంగా భగత్ సింగ్ 119వ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ ఉపాధ్యాయులు ప్రసాద్ సార్ భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం యు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి. సయ్యద్ మాట్లాడుతూ భగత్ సింగ్ ఆశయలను సాధిద్దాం అని పిలుపునిచ్చారు.

బంజారలకు గతంలో హామీ ఇచ్చిన స్థలాన్ని కేటాయించాలి

అడ్వకేట్ సభావట్ చందులాల్ చౌహాన్

మీడియా టుడే అచ్చంపేట (సెప్టెంబర్ 28):

అచ్చంపేట పట్టణంలో సంత్ సేవాలాల్ ఆలయ మరియు బంజారా భవన్ నిర్మాణానికి స్థలం కేటాయించాలని కోరుతూ అడ్వకేట్ ఎస్. చందూలాల్ చౌహాన్ సోమవారం అచ్చంపేట మండల నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ అచ్చంపేట పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియం పక్కన, అటవీ శాఖ కార్యాలయం ఎదురుగా ఉన్న ప్రభుత్వ స్థలాన్ని సంత్ సేవాలాల్ ఆలయ మరియు బంజారా భవన్ నిర్మాణానికి కేటాయిస్తామని గతంలోనే ప్రజాప్రతినిధులు హామీ ఇచ్చారని ఆయన తెలిపారు. సెంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి కార్యక్రమం సందర్భంగా కూడా ఈ విషయాన్ని ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లగా, సదరు స్థలాన్ని లంబాడీ బంజారా సమాజానికి కోసం కేటాయిస్తామని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.బంజారా సమాజానికి సామాజిక, సాంస్కృతిక, విద్యా, ప్రజా కార్యక్రమాలు నిర్వహించేందుకు శాశ్వత భవనం అవసరమని,



ఆలయం కొరకు స్థలం విషయంలో గతంలో ఇచ్చిన హామీ మేరకు స్థల కేటాయింపు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు.గతంలో ఇచ్చిన హామీని అమలు చేసి, అచ్చంపేట పట్టణంలోని సదరు ప్రభుత్వ స్థలాన్ని సేవాలాల్ ఆలయ మరియు బంజారా భవన్ నిర్మాణానికి కేటాయించేలా సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.

ఓటు హక్కు పరిరక్షణపై నాయకులకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దిశానిర్దేశం

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 28 (మీడియా టుడే ప్రతినిధి)



కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సోమవారం నియోజకవర్గంలోని మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, ఇన్‌చార్జిలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానంగా ఎస్ఐఆర్‌కు సంబంధించిన ఓటర్ నమోదు, ఓట్ల పరిశీలన ప్రక్రియపై చర్చించారు. ఓటర్ నమోదు ప్రక్రియ గడువు ముగుస్తున్న నేపథ్యంలో పలువురు ఓటర్లకు ఓటు గల్లంతైనట్లు నోటీసులు రావడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సమయం తక్కువగా ఉన్నందున నాయకులు ప్రజలకు అందుబాటులో ఉండి, వారి ఓటు హక్కును పరిరక్షించేందుకు బాధ్యతగా పనిచేయాలని సూచించారు. ప్రతి పౌరుడు కొంత సమయాన్ని కేటాయించి తన ఓటు వివరాలను పరిశీలించుకోవాలని, ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే సంబంధిత బీఎల్‌ఏలను సంప్రదించి పరిష్కరించుకోవాలని కృష్ణారావు సూచించారు. ప్రజల్లో అవగాహన కల్పించి ఓట్లు గల్లంతు కాకుండా చూడాల్సిన బాధ్యత నాయకులు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. ఓటర్లకు ఎదురవుతున్న సమస్యలపై ఎప్పటికప్పుడు తనకు నివేదిక అందించాలని, అవసరమైతే స్థానిక బీఎల్‌ఏల సహకారంతో ఓటు హక్కును పరిరక్షించుకునేలా ప్రజలకు సహాయం చేయాలని ఎమ్మెల్యే సూచించారు.

ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

మీడియా టుడే అచ్చంపేట (సెప్టెంబర్ 28):



అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం మాచారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోరే రేణయ్య ని ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ గా నియమించిన సందర్భంగా సోమవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు అమ్రాబాద్ మండల కేంద్రం లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రేణయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందని అన్నారు. దళితులు,బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఎక్కడ అన్యాయం జరిగినా ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి తన వంతుగా పరిష్కరిస్తానని వారు అన్నారు. ఈ అవకాశాన్ని కల్పించిన అచ్చంపేట గౌరవ శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు హరి నారాయణ గౌడ్,మాజీ ఎంపీపీ తిరుమలయ్య, శ్రీ ఉమామహేశ్వర దేవస్థాన డైరెక్టర్ దాశరథి పవన్, ఉడిమిళ్ళ సర్పంచ్ భాస్కర్, సింగల్ విండో డైరెక్టర్ కృష్ణయ్య గౌడ్, సోషల్ మీడియా ఇన్చార్జి మహమ్మద్ అజీమ్, యువజన కాంగ్రెస్ తాలూకా ప్రధాన కార్యదర్శి జక్కా రామాంజనేయులు, సోషల్ మీడియా అమ్రాబాద్ మండల ఇన్చార్జి నంది, తదితరులు పాల్గొన్నారు.

ఎస్గి మారుమూల గ్రామం నుండి రాష్ట్ర స్థాయి ప్రజానేతగా ఎదిగిన అబ్దుల్ రహీంకు ప్రతిష్టాత్మక 'రాష్ట్రీయ సేవా రత్నా అవార్డు' ప్రదానం

15 ఏళ్ల రాజ్యాంగ రక్షణ, మానవ హక్కుల పోరాటానికి దక్కిన సముచిత గౌరవం!



హైదరాబాద్: సామాజిక సేవ, రాజ్యాంగ రక్షణ, మానవ హక్కుల పరిరక్షణ మరియు రైతుల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్న ప్రముఖ సామాజిక నేత శ్రీ అబ్దుల్ రహీం గారికి అత్యున్నత 'రాష్ట్రీయ సేవా రత్నా అవార్డు' లభించింది. ఆయన ప్రస్తుతం అంబేద్కర్ పూలే సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు, నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ రాష్ట్ర చైర్మన్, మరియు రైతు సంక్షేమ సమితి రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ప్రముఖ జాతీయ సామాజిక సేవా సంస్థ 'హెల్పింగ్ ఫౌండేషన్' ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ప్రసిద్ధ బిర్లా ఆడిటోరియంలో వైభవంగా నిర్వహించిన ప్రత్యేక మహాసభలో అబ్దుల్ రహీం గారికి ఈ విశిష్ట అవార్డును అందజేసి ఘనంగా సత్కరించారు. హెల్పింగ్ ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి శిరీష రెడ్డి గారి చేతుల మీదుగా అబ్దుల్ రహీం గారు ఈ పురస్కారాన్ని అందుకున్నారు. గతంలో ఆయన చేసిన అద్భుత సేవలకు గుర్తింపుగా లభించిన 'జాతీయ అంబేద్కర్ అవార్డు' అందించిన స్ఫూర్తితో, నేడు బిర్లా ఆడిటోరియం వేదికపై ఈ గౌరవాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత, సామాజిక చైతన్య రథసారథి అబ్దుల్ రహీం గారు మాట్లాడుతూ:"నేను సంగారెడ్డి జిల్లా నాగల్గిద్ద మండలంలోని ఎస్గి అనే గ్రామం లో ఒక సాధారణ పేద కుటుంబంలో జన్మించాను. ఒక పేద బిడ్డగా సామాన్యుల కష్టాలు, అణగారిన వర్గాల బాధలు, ఆకలి, అవమానాలు నాకు పూర్తిగా తెలుసు. అందుకే ఆనాడు మహాత్మా జ్యోతిరావు పూలే, బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గార్ల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని, గత 15 సంవత్సరాలుగా భారత రాజ్యాంగ రక్షణ, మానవ హక్కుల పరిరక్షణ, బాలల హక్కుల సాధన మరియు రైతుల సమస్యల పరిష్కారం కోసం నా జీవితాన్ని అంకితం చేశాను. దేశంలో రాజ్యాంగ పరిరక్షణ జరిగినప్పుడే బడుగు, బలహీన, అణగారిన వర్గాలకు నిజమైన న్యాయం జరుగుతుంది. బాబాసాహెబ్ మనకు ప్రసాదించిన అత్యంత శక్తివంతమైన ఆయుధం 'ఓటు హక్కు'. ఈ రాజ్యాంగ రక్షణతో పాటు ఓటు హక్కుపై ప్రతి సామాన్యుడిలో చైతన్యం తీసుకురావడమే నా ప్రధాన ధ్యేయం. అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం, ఎక్కడ మానవ హక్కుల ఉల్లంఘన జరిగినా బాధితులకు అండగా నిలబడతాను. దేశానికి అన్నంపెట్టే రైతు సంక్షేమం కోసం నా పోరాటం ఎప్పటికీ ఆపను. నన్ను గుర్తించి ఈ గౌరవాన్ని అందించిన హెల్పింగ్ ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి శిరీష రెడ్డి గారికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు. గతంలో వచ్చిన 'జాతీయ అంబేద్కర్ అవార్డు' (జాతీయ అంబేద్కర్ అవార్డు), నేడు దక్కిన ఈ 'రాష్ట్రీయ సేవా రత్నా అవార్డు' నాపై బాధ్యతను వంద రెట్లు పెంచాయి. నా చివరి శ్వాస వరకు ప్రజా క్షేత్రంలోనే ఉండి రాజ్యాంగ రక్షణకై సేవ చేస్తాను" అని హక్కుల సాధకుడిగా పేర్కొన్నారు. ఈ చారిత్రాత్మక అవార్డు ప్రధానోత్సవ మహాసభలో హెల్పింగ్ ఫౌండేషన్ జాతీయ, రాష్ట్ర అగ్ర నాయకులు, చలనచిత్ర రంగానికి చెందిన ప్రముఖ దర్శకులు, వివిధ ప్రజా సంఘాల రథసారథులు, మేధావులు, న్యాయ నిపుణులు మరియు రైతు సంఘాల ప్రతినిధులు పాల్గొని ప్రజా పక్షపాతి అబ్దుల్ రహీం గారిని అభినందించి ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

ముఖ్యమంత్రి పర్యటన ఈర్ష ద్వేషాలతో ఉండకూడదు



జగిత్యాల మీడియాటుడే-సెప్టెంబర్ 28

జగిత్యాల జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జీవన్ రెడ్డి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికర కాంగ్రెస్ పార్టీ పై నిప్పులు చెరిగారు.. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేటీఆర్ ను ఆదర్శంగా తీసుకొని రాష్ట్రమంతా ఆయన విధానాన్ని అమలు చేయాలి అని అన్నారు. సిరిసిల్లలో ముఖ్యమంత్రి పర్యటన స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ పై ఎలాంటి ప్రభావం చూపబోదని రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి మూడు సంవత్సరాల కాలమైన ఒక్క అభివృద్ధి పని కూడా చేయలేదు.. సిరిసిల్లలో చేనేత కార్మికుల మరియు మహిళా బీడీ కార్మికుల పొట్ట కొట్టారు. రైతాంగాన్ని మోసం చేశారు, అమలు కు నోచుకోని ఎన్నో హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెడుతున్నారు..ముఖ్యమంత్రి పర్యటన ఈర్షద్వేషాలతో కూడుకొని ఉండకూడదు. ఆయన పర్యటన కేటీఆర్ పై ఎలాంటి ప్రభావం చూపదు..కేటీఆర్ ను ఆదర్శంగా తీసుకొని ముఖ్యమంత్రి పాలన కొనసాగించాలి..ముఖ్యమంత్రి మూడు సంవత్సరాలు అయినా ప్రజలకు కానీ రైతంగానికి నేత కార్మికులకు ఏం చేశాడు..సిరిసిల్ల మహిళలు బీడీ కార్మికులుగా వారి భర్తలు నేత కార్మికులుగా ఉన్నారు..ప్రవీణ్ టు ఫండ్ చెల్లించి మూడు సంవత్సరాలైనా వారికి ఎలాంటి పెన్షన్ లేదు...సిరిసిల్లలో 8 ఎకరాలు అన్యక్రాంతం అయింది అంటున్న ముఖ్యమంత్రిశ్వేత పత్రం విడుదల చేయాలి..రాష్ట్రంలో ఎక్కడలేని విద్యా కేంద్రాలు సిరిసిల్లలో ఉన్నాయి..

పాలెంలో విజయవంతమైన నిషముక్త్ యువ పర్ వికసిత్ భారత్ సంకల్ప్

అభియాన్‌తో పాటు ప్రపంచ కుక్కకాటు యాంటీ రేబిస్ దినోత్సవం

పాలెం వైద్యాధికారి డాక్టర్ ఎం. ప్రియాంక.



మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (సెప్టెంబర్ 28):

నాగర్ కర్నూల్ జిల్లా పాలెం గ్రామంలోని 6వ తరగతి నుంచి 12వ తరగతి వరకు విద్యార్థులు/విద్యార్థినిలు చదువుతున్న పాఠశాలలు, కళాశాలల్లో కమిషనర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్, హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు నిషాముక్తి యువ వికసిత్ భారత్ సంకల్ప అభియాన్ కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. అలాగే ప్రపంచ రేబిస్ (కుక్కకాటు) దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాలెం వైద్యాధికారి డాక్టర్ ఎం. ప్రియాంక మాట్లాడుతూ యువత మత్తు పదార్థాల వినియోగానికి దూరంగా ఉండాలని సూచించారు. గుట్కా పొగాకు, సిగరెట్లు, గంజాయి తదితర మత్తు పదార్థాల వినియోగం వల్ల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావాలు పడతాయని తెలిపారు. కౌమార దశలో శారీరక, మానసిక మార్పుల కారణంగా యువత చెడు అలవాట్లకు త్వరగా ఆకర్షితులయ్యే అవకాశం ఉందని, అందువల్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మత్తు పదార్థాలు లేని భారతదేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగ్యస్వామమై ఉంటానని విద్యార్థిని విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులు సమతుల్య ఆహారం తీసుకోవడంతో పాటు ప్రతిరోజూ శారీరక వ్యాయామం, యోగా, మెడిటేషన్ వంటి ఆరోగ్యకరమైన అలవాట్లను జీవితంలో భాగం చేసుకోవాలని తెలిపారు. క్రమశిక్షణతో కూడిన జీవితాన్ని గడుపుతూ దేశానికి సేవ చేసే మంచి పౌరులుగా ఎదిగి కుటుంబానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఆర్‌బీఎస్‌కే వైద్యాధికారి డాక్టర్ అక్బర్ మాట్లాడుతూ ఆరోగ్యం అంటే కేవలం వ్యాధులు లేకపోవడం మాత్రమే కాదని, శారీరకంగా, మానసికంగా, సామాజికంగా దృఢంగా ఉండటమే సంపూర్ణ ఆరోగ్యమని తెలిపారు. ఆరోగ్యంగా ఉండేందుకు తాజా పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు, చిరుధాన్యాలు తదితర పోషకాహారాన్ని సమతుల్యంగా తీసుకోవాలని సూచించారు. హెల్త్ అసిస్టెంట్ గోవర్ధన్ మాట్లాడుతూ రేబిస్ వ్యాధి కుక్క కాటు పిల్లి గబ్బిలం కరిచినప్పుడు లేదా గీచినప్పుడు వాటి నుంచి వచ్చే లాలాజలం ద్వారా మానవ శరీరంలోనికి ప్రవహించి రేబిస్ వ్యాధిని కలగజేస్తుందని తెలిపారు. కుక్క కరిచిన వెంబడి పై నుండి నీరు ధారాళంగా నీరు లేదా నల్ల కింద పెట్టి నీరు వదులుతూ 10 నుంచి 15 నిమిషాలు సబ్బు లేదా డెటాల్ తో శుభ్రం చేసి దానికి ఎలాంటి కుట్లు వేయడం గాని బ్యాండేజ్ బిగుతుగా కట్టడం గాని చెట్ల పసరు, పసుపు లేదా నూనె రాయడం వంటివి చేయకూడదని తెలిపారు. తక్షణము ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి డాక్టర్ సలహా ప్రకారం ఏ ఆర్ వి వ్యాక్సిన్ తీసుకోవాలని సూచించారు. వ్యాధి తీవ్రతను బట్టి రేబిస్ ఇమినో గ్లోబిలిన్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కాబట్టి ఎంత తొందరగా వీలైతే అంత తొందరగా డాక్టర్ను సంప్రదించాలని సూచించారు. శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ స్వామి మాట్లాడుతూ వైద్య సిబ్బంది సూచించే విధంగా ప్రతి ఒక్కరు వారి సూచనలు పాటిస్తూ ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది వైద్య సిబ్బంది సి హెచ్ ఓ లీలావతి, హెల్త్ ఎక్స్టెన్షన్ అధికారి బాదం రాజేశ్వర్, హెల్త్ సూపర్వైజర్ గోవిందు, సుజాత, ఏఎన్ఎంలు పి. మల్లికా, సరస్వతి, ఆర్ బి ఎస్ కే వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, ఎస్.వరలక్ష్మి, డి. విజయ లీల, షమీం, జి. పార్వతి, జయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య సమరయోధుడు భగత్ సింగ్‌కు ఘన నివాళులు

భైంసా సెప్టెంబర్ 28 మీడియా టుడే జిల్లా ప్రతినిధి

భారత స్వాతంత్ర్య ఉద్యమంలో చెరగని ముద్ర వేసిన మహోన్నత స్వాతంత్ర్య సమరయోధుడు భగత్ సింగ్ జయంతిని పురస్కరించుకుని భైంసా పట్టణంలో భగత్ సింగ్ యువసేన ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. యువసేన సభ్యులు భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన త్యాగాలను స్మరించుకున్నారు. చిన్న వయసులోనే దేశభక్తి భగత్ సింగ్ 1907 సెప్టెంబర్ 28న అప్పటి పంజాబ్‌లోని బంగా గ్రామంలో జన్మించారు. చిన్ననాటి నుంచే దేశ స్వాతంత్ర్యం పట్ల ఆయనకు తీవ్ర ఆసక్తి ఉండేది. జలియన్‌వాలాబాగ్ ఘటన ఆయనపై తీవ్ర ప్రభావం చూపింది. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా దేశాన్ని స్వతంత్రం చేయాలనే సంకల్పంతో యువకుడిగానే స్వాతంత్ర్య ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. విప్లవ భావాలతో ముందుకు భగత్ సింగ్ హిందుస్తాన్ సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ వంటి విప్లవ సంస్థలతో కలిసి బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడారు. 1928లో లాలా లజపతిరాయ్‌పై జరిగిన లాఠీచార్జి అనంతరం ఆయన మరణానికి కారణమైన బ్రిటిష్ అధికారులపై చర్య తీసుకోవాలనే ఉద్దేశంతో విప్లవ కార్యకలాపాల్లో పాల్గొన్నారు. 1929 ఏప్రిల్ 8న భగత్ సింగ్, బటుకేశ్వర్ దత్‌లతో కలిసి ఢిల్లీలోని కేంద్ర శాసనసభలో బాంబులు విసిరారు. ప్రజలకు హాని చేయడం లక్ష్యం కాకుండా బ్రిటిష్ ప్రభుత్వాన్ని తమ నిరసన వైపు దృష్టి మళ్లించడమే ఉద్దేశంగా వారు పేర్కొన్నారు. అనంతరం ఇద్దరూ స్వచ్ఛందంగా అరెస్టయ్యారు. జైల్లోనూ పోరాటం జైలు జీవితంలో ఖైదీల హక్కుల కోసం భగత్ సింగ్ నిరాహార దీక్ష చేపట్టారు. స్వాతంత్ర్యం, సామాజిక సమానత్వం, యువతలో చైతన్యం వంటి అంశాలపై ఆయన రచనలు చేశారు. దేశం కోసం తన ప్రాణాలను సైతం త్యాగం చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు ఆయన తన చర్యల ద్వారా చాటిచెప్పారు. అమర వీరుడిగా నిలిచిన భగత్ సింగ్ 1929లో లాహోర్ కుట్ర కేసులో అరెస్టైన భగత్ సింగ్‌కు మరణశిక్ష విధించారు. 1931 మార్చి 23న భగత్ సింగ్‌తో పాటు రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లను బ్రిటిష్ ప్రభుత్వం ఉరితీసింది. ఆ సమయంలో భగత్ సింగ్ వయస్సు కేవలం 23 సంవత్సరాలు. చిన్న వయసులోనే దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన ఆయన భారత చరిత్రలో అమర వీరుడిగా నిలిచారు. యువతకు స్ఫూర్తి ఈ సందర్భంగా భగత్ సింగ్ యువసేన సభ్యులు మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం భగత్ సింగ్ చేసిన త్యాగాలు, పోరాట స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శమన్నారు. యువత భగత్ సింగ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని దేశ సేవలో ముందుకు సాగాలని సూచించారు. యువతలో దేశభక్తి, సామాజిక బాధ్యతను పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. భగత్ సింగ్ ఆశయాలను ఆచరణలో పెట్టడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యువసేనసభ్యులు సుదర్శన్, శ్రీనివాస్, దేవేందర్, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



కేంద్ర ఎన్నికల కమిషన్ విధానాలకు వ్యతిరేకంగా కందుకూరులో కాంగ్రెస్ భారీ నిరసన ర్యాలీ

తక్షణమే రాజీనామా చేయాలి: కాంగ్రెస్ నాయకుల డిమాండ్

బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిది (, సెప్టెంబర్ 28



ఓటర్ల జాబితా సవరణ (ఎ×ఐ=) పేరుతో కాంగ్రెస్ పార్టీ అనుకూల ఓట్లను తొలగిస్తున్నారంటూ కేంద్ర ఎన్నికల కమిషన్ విధానాలను నిరసిస్తూ రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కందుకూరు మండల కేంద్రంలో సోమవారం భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఏఐసీసీ పిలుపు మేరకు చేపట్టిన ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి నాయకత్వం వహించారు. సామ నర్సింహారెడ్డి గార్డెన్స్ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు సాగిన నిరసన ర్యాలీలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ కార్యదర్శి, తెలంగాణ కోఆర్డినేటర్ సచిన్ సావంత్ ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ ప్రజాస్వామ్యబద్ధంగా, పారదర్శకంగా జరగాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజలకు పూర్తి విశ్వాసం కలిగేలా ఎన్నికల సంఘం వ్యవహరించాల్సి ఉండగా, ఏకపక్ష నిర్ణయాలు తీసు కోవడం సరికాదని వారు పేర్కొన్నారు. ఓటర్ల హక్కులను పరిరక్షిం చాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందని అన్నారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ నాయకులు నినాదాలు చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో మాజీ డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జీ కిచెన్నగారి లక్ష్మారెడ్డి, చేవెళ్ల నియోజకవర్గ ఇంచార్జీ భీమ్ భరత్, కాంగ్రెస్ మీడియా కమిటీ మాజీ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, ఎల్బీనగర్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే రాంమోహన్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే రాచమల్ల సిద్దేశ్వర్, తీగల అనిత హరినాథ్ రెడ్డి, శేఖర్ గౌడ్, ఏనుగు జంగారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షుడు రాణప్రతాప్ రెడ్డి, స్థానిక సర్పంచ్ సరికొండ పాండుతో పాటు పలువురు మార్కెట్ కమిటీ చైర్మన్లు, డైరెక్టర్లు, జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు, మండల మరియు డివిజన్ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, మాజీ కార్పొరేటర్లు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో పటిష్ట భద్రత ఏర్పాట్లు : జిల్లా ఎస్పీ

రాజన్న సిరిసిల్ల జిల్లా బ్యూరో మీడియా టుడే , సెప్టెంబర్ 28

జిల్లాలో ఈ నెల 30వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో చేపట్టాల్సిన భద్రతా ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ మహేష్ బి.గీతే జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వీవీఐపీ భద్రత, బందోబస్తు విధులు, సభా ప్రాంగణం భద్రత, హెలిప్యాడ్ భద్రత, ముఖ్యమంత్రి ప్రయాణించే రూట్ బందోబస్తు , వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, రూట్ క్లియరెన్స్, ప్రజల రాకపోకల నియంత్రణ, అత్యవసర పరిస్థితుల నిర్వహణ, పోలీస్ సిబ్బంది విధుల కేటాయింపు తదితర అంశాలపై సమీక్షించారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి ప్రతి ప్రాంతంలో భద్రతా చర్యలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ మహేష్ బి. గీతే ఆదేశించారు వివిధ జిల్లాల నుండి బందోబస్తుకి వచ్చే అధికారులు, సిబ్బందిని సమన్వయం చేస్తూ విధులు నిర్వహించాలన్నారు. ముఖ్యమంత్రి ప్రయాణించే రూట్‌లో ముందస్తు తనిఖీలు నిర్వహించి, రూట్ క్లియరెన్స్‌ను పకడ్బందీగా చేపట్టాలని,సభా ప్రాంగణంలో ప్రవేశించే వ్యక్తులు, వాహనాలపై నిఘా ఉంచి, అవసరమైన చోట మెటల్ డిటెక్టర్లు మరియు ఇతర భద్రతా తనిఖీలు నిర్వహించాలన్నారు. ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టడంతో పాటు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భద్రతా చర్యలతో పాటు ట్రాఫిక్ నియంత్రణను సమర్థవంతంగా చేపట్టాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు. ఈసమావేశంలో డిఎస్పీ లు నాగేంద్రచారి, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, సి.ఐ లు, ఆర్.ఐ లు, ఎస్.ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు. ఎస్గి మారుమూల గ్రామం నుండి రాష్ట్ర స్థాయి ప్రజానేతగా ఎదిగిన అబ్దుల్ రహీంకు ప్రతిష్టాత్మక 'రాష్ట్రీయ సేవా రత్నా అవార్డు' ప్రదానం: 15 ఏళ్ల రాజ్యాంగ రక్షణ, మానవ హక్కుల పోరాటానికి దక్కిన సముచిత గౌరవం!హైదరాబాద్: సామాజిక సేవ, రాజ్యాంగ రక్షణ, మానవ హక్కుల పరిరక్షణ మరియు రైతుల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్న ప్రముఖ సామాజిక నేత శ్రీ అబ్దుల్ రహీం గారికి అత్యున్నత 'రాష్ట్రీయ సేవా రత్నా అవార్డు' లభించింది. ఆయన ప్రస్తుతం అంబేద్కర్ పూలే సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు, నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ రాష్ట్ర చైర్మన్, మరియు రైతు సంక్షేమ సమితి రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ప్రముఖ జాతీయ సామాజిక సేవా సంస్థ 'హెల్పింగ్ ఫౌండేషన్' ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ప్రసిద్ధ బిర్లా ఆడిటోరియంలో వైభవంగా నిర్వహించిన ప్రత్యేక మహాసభలో అబ్దుల్ రహీం గారికి ఈ విశిష్ట అవార్డును అందజేసి ఘనంగా సత్కరించారు. హెల్పింగ్ ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి శిరీష రెడ్డి గారి చేతుల మీదుగా అబ్దుల్ రహీం గారు ఈ పురస్కారాన్ని అందుకున్నారు. గతంలో ఆయన చేసిన అద్భుత సేవలకు గుర్తింపుగా లభించిన 'జాతీయ అంబేద్కర్ అవార్డు' అందించిన స్ఫూర్తితో, నేడు బిర్లా ఆడిటోరియం వేదికపై ఈ గౌరవాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత, సామాజిక చైతన్య రథసారథి అబ్దుల్ రహీం గారు మాట్లాడుతూ:"నేను సంగారెడ్డి జిల్లా నాగల్గిద్ద మండలంలోని ఎస్గి అనే గ్రామం లో ఒక సాధారణ పేద కుటుంబంలో జన్మించాను. ఒక పేద బిడ్డగా సామాన్యుల కష్టాలు, అణగారిన వర్గాల బాధలు, ఆకలి, అవమానాలు నాకు పూర్తిగా తెలుసు. అందుకే ఆనాడు మహాత్మా జ్యోతిరావు పూలే, బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గార్ల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని, గత 15 సంవత్సరాలుగా భారత రాజ్యాంగ రక్షణ, మానవ హక్కుల పరిరక్షణ, బాలల హక్కుల సాధన మరియు రైతుల సమస్యల పరిష్కారం కోసం నా జీవితాన్ని



అంకితం చేశాను. దేశంలో రాజ్యాంగ పరిరక్షణ జరిగినప్పుడే బడుగు, బలహీన, అణగారిన వర్గాలకు నిజమైన న్యాయం జరుగుతుంది. బాబాసాహెబ్ మనకు ప్రసాదించిన అత్యంత శక్తివంతమైన ఆయుధం 'ఓటు హక్కు'. ఈ రాజ్యాంగ రక్షణతో పాటు ఓటు హక్కుపై ప్రతి సామాన్యుడిలో చైతన్యం తీసుకురావడమే నా ప్రధాన ధ్యేయం. అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం, ఎక్కడ మానవ హక్కుల ఉల్లంఘన జరిగినా బాధితులకు అండగా నిలబడతాను. దేశానికి అన్నంపెట్టే రైతు సంక్షేమం కోసం నా పోరాటం ఎప్పటికీ ఆపను. నన్ను గుర్తించి ఈ గౌరవాన్ని అందించిన హెల్పింగ్ ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి శిరీష రెడ్డి గారికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు. గతంలో వచ్చిన 'జాతీయ అంబేద్కర్ అవార్డు' (జాతీయ అంబేద్కర్ అవార్డు), నేడు దక్కిన ఈ 'రాష్ట్రీయ సేవా రత్నా అవార్డు' నాపై బాధ్యతను వంద రెట్లు పెంచాయి. నా చివరి శ్వాస వరకు ప్రజా క్షేత్రంలోనే ఉండి రాజ్యాంగ రక్షణకై సేవ చేస్తాను" అని హక్కుల సాధకుడిగా పేర్కొన్నారు. ఈ చారిత్రాత్మక అవార్డు ప్రధానోత్సవ మహాసభలో హెల్పింగ్ ఫౌండేషన్ జాతీయ, రాష్ట్ర అగ్ర నాయకులు, చలనచిత్ర రంగానికి చెందిన ప్రముఖ దర్శకులు, వివిధ ప్రజా సంఘాల రథసారథులు, మేధావులు, న్యాయ నిపుణులు మరియు రైతు సంఘాల ప్రతినిధులు పాల్గొని ప్రజా పక్షపాతి అబ్దుల్ రహీం గారిని అభినందించి ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

సూర్యాపేటలో జ్ఞానేష్ కుమార్ దిష్టిబొమ్మ దగ్ధం

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి

సూర్యాపేట, సెప్టెంబర్ 28 (మీడియా టుడే)

ఓట్ల చోరీ వ్యవహారంలో జ్ఞానేష్ కుమార్‌ను వెంటనే అరెస్టు చేసి, సమగ్ర విచారణ జరిపించాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బీజేపీ అనుకూల ఏకపక్ష నాయకుల వైఖరిని నిరసిస్తూ జ్ఞానేష్ కుమార్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓట్ల చోరీకి సంబంధించిన ఆరోపణలపై సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను ప్రజల ముందుంచాలని కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదని, ఓటర్ల హక్కులకు భంగం కలిగించే ఎలాంటి చర్యలైనా ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు. ఓట్ల వ్యవహారంపై అనుమానాలు, ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ఎన్నికల అధికారులు, సంబంధిత దర్యాప్తు



సంస్థలు నిష్పక్షపాతంగా విచారణ చేపట్టాలని కోరారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో నమ్మకం నిలబెట్టేందుకు అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలని అన్నారు. ఓటర్ల హక్కులను కాపాడేందుకు ప్రజాస్వామ్య వాదులు, రాజకీయ పార్టీలు బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. ఓట్ల చోరీ వ్యవహారంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

వదంతులను నమ్మవద్దు

విద్యార్థుల్లో ఎలుకలు కరిచిన ఆనవాళ్లు లేవుబి - విద్యార్థుల ఆరోగ్యంపై క్షుణ్ణంగా ఆరా తీసిన కలెక్టర్

పాఠశాలలో పరిశుభ్రత, పౌష్టికాహారంపై ప్రత్యేక దృష్టి సారించాలి -అనుమతి లేకుండా బయటి వ్యక్తులను పాఠశాలలోకి రానివ్వొద్దు

పాలకుర్తి సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ - జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



జనగామ జిల్లా మీడియాటుడే సెప్టెంబర్ 28:

సోమవారం రోజు , జిల్లాలోని పాలకుర్తి మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సందర్శించి, సమగ్రంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఆర్డీఓ కిరణ్ ప్రకాష్ తో కలిసి కలెక్టర్ విద్యార్థులతో నేరుగా మాట్లాడి, ఈ నెల 22న విద్యార్థులను ఎలుకలు కరిచినట్లు వచ్చిన సమాచారంపై పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులను ఉద్దేశించి భోజనం ఎలా ఉంది? ఆరోగ్యం ఎలా ఉంది? రాత్రి సమయంలో జ్వరం వస్తుందా? ఎలుకలు కరిచినట్లు మీరు వాటిని చూసారా? మీ పేరు ఏమిటి? మీ అమ్మానాన్న పేర్లు? వారు ఏం చేస్తారు? ఏ ఊరు? టీకాలు తీసుకున్నారా? అని ప్రశ్నించారు. అలాగే విద్యార్థుల కాళ్లు, చేతులను నిశితంగా పరిశీలిస్తూ, ఏ సమయంలో జరిగింది? ఆ సమయంలో రక్తం వచ్చినట్లు అనిపించిందా? నొప్పిగా ఏమైనా ఉందా? అని వివరాలు తెలుసుకున్నారు.దీనిపై స్పందించిన విద్యార్థులు.. తమకు జ్వరం లేదని, రక్తం కూడా రాలేదని, భోజనం మంచిగా ఉందని, ఆరోగ్యం బాగుందని కలెక్టర్ కు వివరించారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ మాట్లాడుతూ.. వదంతులను నమ్మవద్దని పేర్కొన్నారు. విద్యార్థులను పరిశీలించిన అనంతరం ఎలుకలు కరిచిన ఆనవాళ్లు ఏవీ లేవని, వారి చేతులు, కాళ్లపై ఎటువంటి గీతలు కూడా కనిపించలేదని తెలిపారు.అనంతరం పాఠశాలలోని భోజన గది, సరుకుల నిల్వ గది, వంటశాల, మరుగుదొడ్లు, మూత్రశాలలు, తదితర ప్రాంతాలను కలియతిరిగి విస్తృతంగా పరిశీలించారు. విద్యార్థుల మంచాలను కూడా తనిఖీ చేశారు.పాఠశాల పరిసరాలను పరిశీలించిన కలెక్టర్, పరిశుభ్రత విషయంలో పంచాయతీ కార్యదర్శిపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని, పనికిరాని వస్తువులను వెంటనే తొలగించాలని పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డికి ఆదేశించారు.విద్యార్థులకు నాణ్యమైన, శుభ్రమైన పౌష్టికాహారాన్ని అందించాలని, నిల్వ లేకుండా తాజా కూరగాయలతో ఆహారం అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనుమతి లేకుండా బయటి వ్యక్తులను పాఠశాల లోపలికి రానివ్వకూడదని స్పష్టం చేశారు.ఎంపిడిఓ, తహసీల్దార్ లు పాఠశాలలను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని సూచించారు. విద్యార్థులు సయానుగుణంగా ఆహారం తీసుకోవాలని, బాగా చదువుకొని ఉన్నత స్థాయిలో స్థిరపడాలని ప్రోత్సహించారు.ఈ పర్యవేక్షణలో తహసీల్దార్ సరస్వతి, ఎంపీడీఓ వేదవతి, వైస్ ప్రిన్సిపల్ వరలక్ష్మి, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు...

విశ్వ సమ్మేళన పోరాటంతోనే ప్రాణాంతక రేబీస్ వ్యాధి నివారణ

కోదాడ, సెప్టెంబర్ 28 (మీడియా టుడే)-:

కోదాడ పట్టణం ప్రాంతీయ పశువైద్యశాలలో "ప్రపంచ రేబీస్ -2026" వేడుకలు నిర్వహించిన స్థానిక అసిస్టెంట్ డైరెక్టర్ డా పి పెంటయ్య. అనంతరం మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతీ సంవత్సరం విశ్వవ్యాప్తంగా ప్రాణాంతక రేబీస్ అంటు వ్యాధి నిర్మూలనకై సెప్టెంబర్ 28 వ తేదీన చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగా ఈ సంవత్సరం " రేబీస్ నిర్మూలనకు విశ్వ సమ్మేళన పోరాటం " మరియు గ్లోబల్ అలయెన్స్ ద్వారా స్ట్రాంగర్ టుగెదర్ అనే థీమ్ తో ఈరోజు ప్రపంచ రేబీస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది అన్నారు. వన్ హెల్త్ (ఒకే ఆరోగ్యం) కోసం 2030 నాటికి ప్రపంచంలో రేబీస్ తో ప్రజల మరణాలను సమూలంగా నివారించడానికి జరుపుతున్న ఉద్యమంలో స్థానిక సంస్థలైన గ్రామ పంచాయితీలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్ లు , అధికారులు , పశువైద్యులు,ఆరోగ్య కార్యకర్తలు,ఎన్ జి ఓ లు , పెంపుడు జంతువుల యజమానులు సంయుక్తంగా రేబీస్ నివారణ లో భాగస్వాములు కావాలని అన్నారు. దీని కోసం వీది కుక్కలు, పెంపుడు కుక్కలు పిల్లలకు మరియు వాటి యజమానులకు పెద్ద ఎత్తున సామూహిక టీకా కార్యక్రమాలతో పల్స్ పోలియో మాదిరిగా ప్రతీ సంవత్సరం రేబీస్ టీకాలు వేయించడం మరియు ఈ ప్రాణాంతక వ్యాధి పై అవగాహన కల్పించడం చెయ్యాలని, అలాగే కుక్క కరిచిన వెంటనే చెయ్యాల్సిన ప్రాథమిక చికిత్స , తదుపరి టీకాలు , జాగ్రత్తల పై ప్రజారోగ్య, పశు వైద్య, మున్సిపాలిటీ, కార్పొరేషన్ పంచాయితీ రాజ్ శాఖలు అన్నీ ఒక్క తాటిపైకి వచ్చి కృషి చెయ్యాలని ఈ ప్రాణాంతక వ్యాధి నిర్మూలనకు ఇదే ఏకైక మార్గం అని అన్నారు. అనంతరం పిల్లలు, కుక్కలకు



ఉచితంగా రేబీస్ నివారణ టీకాలు వేశారు కార్యక్రమములో. వెటరినరీ అసిస్టెంట్ సర్జన్ డా సిరిపురపు సురేంద్ర, సిబ్బంది కొండా సాయికృష్ణ, బడేటి శివ, కాంపాటి చంద్రకళ, రోహిత్ పాల్గొన్నారు

ఏలినో ప్రభావాన్ని అధిగమించే ప్రత్యామ్నాయ పంటలపై

రైతులు మొగ్గు చూపాలని జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్



(మీడియా టుడే) సెప్టెంబర్ 28

సోమవారం కొడిపల్లి మండలం, ముత్రాజ్ పల్లి గ్రామంలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని సంప్రదాయ వరి సాగును వదిలి పాలీహౌస్ లో 20 గుంటలలో కూరగాయలను సాగు చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించారు .ముందుగా పాలీహౌస్ లో కీరా దోసకాయసాగు చేస్తున్నగ్రామానికి చెందిన రైతు కె. రవీందర్ కు చెందిన పాలీహౌస్ ను కలెక్టర్ సందర్శించారు. రైతుతో సాగు ఖర్చు, దిగుబడి, మార్కెటింగ్ మరియు వస్తున్న ఆదాయం గురించి కలెక్టర్ గారు అడిగి తెలుసుకున్నారు. పాలీహౌస్లో కూరగాయల సాగు విధానంపై రైతు రవీందర్ కలెక్టర్ కు వివరిస్తూ రాష్ట్ర పథకం 2018-19 కింద ఏర్పాటు చేసిన ఈ పాలీహౌస్ లో ప్రస్తుతం యూరోపియన్ కీర దోసకాయ సాగు చేస్తున్నానని . 2000 చ.మీ పాలీహౌస్ లో 90 రోజులలో 25 నుండి 30 టన్నుల దిగుబడి వస్తుందని, పంటకు రూ. 7-8 లక్షల వరకు నికర లాభం వస్తుందని రైతు తెలిపారు. రైతును కలెక్టర్ అభినందించి, ఇలాంటి ఆధునిక సాగు విధానాలను యువ రైతులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు .అనంతరం ఆయిల్ పామ్ లో పరాగ చీవీజూ-ర్రా పథకం కింద సాగు చేస్తున్న ఆయిల్ పామ్ తోటలో పరాగ సంపర్క పురుగులను (ఎలిడోబియస్ కామెరూనికస్) స్వయంగా కలెక్టర్ విడుదల చేశారు. ఈ పురుగుల వలన ఆయిల్ పామ్ లో పరాగ సంపర్కం సమర్థవంతంగా జరిగి, గెల బరువు మరియు దిగుబడి పెరుగుతుందని రైతులకు వివరించారు. ఆయిల్ ఫామ్ పంటను పరిశీలించి రైతులందరూ ప్రత్యామ్నాయ పంటలపై మొగ్గుచూపి అధిక ఆదాయం పొందాలన్నారు.వీ×ణ× పథకం కింద నిర్మించిన ఫామ్ పాండ్ (వ్యవసాయ కొలను) ను పరిశీలించారు. వేసవిలో ఉద్యాన పంటలకు రక్షక తడులు అందించడానికి ఈ కొలను ఎంతగానో ఉపయోగపడుతుందని అధికారులు కలెక్టర్కు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారి ప్రతాప్ సింగ్, జిల్లా వ్యవసాయ అధికారి, దేవ్ కుమార్ ఉద్యాన విస్తరణ అధికారులు, లివ్ పామ్ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

ఓట్ల తొలగింపుపై బగ్గుమన్న కాంగ్రెస్

సీఈసీ జ్ఞానేష్ కుమార్‌ను తొలగించి, అరెస్ట్ చేయాలి- ఓటర్ల జాబితాను ప్రభావితం చేస్తున్నారని ఆరోపణ..

జిల్లా కలెక్టరేట్ ఎదుట కాంగ్రెస్ మహా ధర్నా - తెలంగాణలో 30 శాతం ఓట్లు ప్రభావితమవుతున్నాయి.

సీఈసీపై పోరాటం ఇది ఆరంభం మాత్రమే.. రాహుల్ నాయకత్వంలో పోరాటం కొనసాగిస్తాం.

భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.

సూర్యాపేట బ్యూరో (మీడియా టుడే)

ఓటర్ల జాబితాలో అక్రమాలు, ఓట్ల తొలగింపును నిరసిస్తూ అఖిల భారత కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. డీసీసీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య ఆధ్వర్యంలో కొత్త బస్‌స్టాండ్ నుంచి కలెక్టరేట్ వరకు కాంగ్రెస్ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించి, అనంతరం కలెక్టరేట్ ఎదుట మహా ధర్నా చేపట్టారు. అనంతరం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. దేశంలో ఎన్నికల సంఘం వ్యవహారం ప్రజాస్వామ్యంలో చీకటి రోజుగా అభివర్ణించారు. గతంలో ఎవరు అధికారంలో ఉన్నా ప్రజాస్వామ్యం వర్ధిల్లేదని, ఎన్నికలు సజావుగా, స్వేచ్ఛగా జరిగేవని అన్నారు. ఇతర దేశాలు సైతం భారత ఎన్నికల వ్యవస్థను అభినందించేవని పేర్కొన్నారు.బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత జ్ఞానేష్ కుమార్‌ను కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్‌గా నియమించి ఓటర్ల జాబితాను ప్రభావితం చేస్తున్నారని ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. తమకు ఇష్టంలేని వారి ఓట్లను తొలగిస్తున్నారని, వివిధ రాష్ట్రాల్లో ఓట్లు తొలగించి బీజేపీ అధికారంలోకి వస్తోందని ఆరోపించారు. తొలగించిన ఓట్లను తిరిగి చేర్చుకునే అవకాశం లేకుండా కుట్ర చేస్తున్నారని అన్నారు.తెలంగాణలో సైతం 30 శాతం ఓట్లు ప్రభావితమవుతున్నాయని ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న జ్ఞానేష్ కుమార్‌ను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.స్వేచ్ఛగా ఓటర్ల నమోదు జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.దేశంలో సీఈసీ, బీజేపీ కలిసి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. సీఈసీపై కాంగ్రెస్ చేస్తున్న పోరాటం ఇది ఆరంభం మాత్రమేనని, రాహుల్ గాంధీ నాయకత్వంలో పోరాటం కొనసాగుతుందని తెలిపారు.సీఈసీపై చర్యలు తీసుకునే వరకు విశ్రమించేది లేదన్నారు. ఎన్ని కుట్రలు చేసినా రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయమని వ్యాఖ్యానించారు.రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి ప్రజల నుంచి భారీగా మద్దతు లభిస్తోందని తెలిపారు. ఎన్నికల



ప్రక్రియపై ప్రజల్లో అనుమానాలు కలుగుతున్నాయని, బీజేపీ తగిన మూల్యం చెల్లించుకుంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, ఎమ్మెల్యే మందుల సామేల్, ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్, తెలంగాణ వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్,డీసీసీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య, పీసీసీ ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు మొరిశెట్టి లక్షాది, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలి

ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు హెల్ప్‌డెస్క్ ప్రారంభించిన వేనారెడ్డి.

సూర్యాపేట, సెప్టెంబర్ 28 (మీడియా టుడే)

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవడంతో పాటు, ఇప్పటికే నమోదైన ఓటర్ల వివరాల్లో మార్పులు, చేర్పులు చేసుకునేందుకు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని విద్యానగర్‌లో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి కార్యాలయంలో ఓటరు నమోదు హెల్ప్‌డెస్క్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా కొప్పుల



వేణారెడ్డి మాట్లాడుతూ.. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకుని తన ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఓటరు నమోదు ప్రక్రియకు అవసరమైన సహాయాన్ని అందించేందుకు హెల్ప్‌డెస్క్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు ఇప్పటికే ఓటరుగా నమోదైన వారు తమ వివరాల్లో అవసరమైన మార్పులు, చేర్పులు చేసుకోవడంతో పాటు, గతంలో ఓటరు జాబితాలో పేరు ఉన్నప్పటికీ ప్రస్తుత ఎన్నికల ప్రక్రియలో తిరిగి నమోదు చేసుకోవాల్సిన వారు కూడా హెల్ప్‌డెస్క్‌ను సంప్రదించవచ్చని తెలిపారు.అర్హులైన పట్టభద్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని, ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని కొప్పుల వేణారెడ్డి కోరారు.

ఉద్యోగం ఇప్పిస్తానని డబ్బులు తీసుకున్నాడు

జగిత్యాల మీడియా టుడే- సెప్టెంబర్ 28



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం చిల్వకోడూరు గ్రామానికి చెందిన అలియా ఫాతిమ అనే మహిళ తనకు కాంట్రాక్టు పద్ధతిలో ఉద్యోగం మహమూద్ అలీ అనే వ్యక్తి మోసం చేశాడని సోమవారం రోజు జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉర్దూ మధ్యమంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ మరియు బీఈడీ పూర్తి చేసి నిరుద్యోగిగా ఉన్నాను.... తన భర్త స్నేహితుడైన మహిమూద్ అలీ అనే వ్యక్తి జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసు నందు కాంట్రాక్టు పద్ధతిలో సూపర్డెంట్ గా పనిచేస్తున్నాడు..నీకు మైనార్టీ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలో నమ్మించి అందుకు ఒక లక్ష రూపాయల వరకు ఖర్చు అవుతుందని ముందుగా ఒక యాభై వేల రూపాయలు చెల్లించాలని ఆమె నుండి 50 వేల రూపాయలు తీసుకొని నాలుగు సంవత్సరాలు గడిచిన ఎలాంటి ఉద్యోగం ఇప్పించక మమ్మల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నాడు..ఉద్యోగం ఇప్పించడం లేదు కదా మా డబ్బులు మాకు తిరిగి ఇవ్వాలని అడగగా రేపు తర్వాత అంటూ కాలయాపన చేస్తూ అంతేకాకుండా ఎవరికైనా ఈ విషయం చెబితే ఒక్క రూపాయి కూడా ఇవ్వను అని మమ్మల్ని బెదిరింపులకు గురి చేస్తున్నాడు. కావున మాయందు దయతలచి మాకు తగిన న్యాయం చేసి మా డబ్బులు మాకు ఇప్పించాలని వారు కలెక్టరేట్లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు.

మతోన్మాదం, అసమానతలకు వ్యతిరేకంగా యువత పోరాడాలి

ములుగు సెప్టెంబర్ 28(మీడియా టుడే):



భగత్‌సింగ్ 119వ జయంతి, జాషువా 131వ జయంతిని పురస్కరించుకుని ఖఫూా ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఖఫూా జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్ మాట్లాడుతూ.. భగత్‌సింగ్, జాషువా ఆశయాలను యువత ముందుకు తీసుకెళ్లాలని, కుల, మత వివక్షలకు వ్యతిరేకంగా ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని అన్నారు.యువత డ్రగ్స్, గంజాయి, బెట్టింగ్ వంటి వ్యసనాలకు దూరంగా ఉండి స్వచ్ఛంద రక్తదానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. విద్య, ఉపాధి, సామాజిక న్యాయం కోసం ప్రజాస్వామ్య పద్ధతుల్లో పోరాడాలని సూచించారు. కార్యక్రమంలో కెవిపిఎస్, కేజీకేఎస్,ఎస్ఎఫ్ఐ నాయకులతో పాటు పలువురు పాల్గొని రక్తదానం చేశారు.

వృద్ధాశ్రమంలో ఐకాన్ హాస్పిటల్ మేనేజర్ సజ్జల రాజిరెడ్డి పుట్టినరోజు వేడుకలు

మిర్యాలగూడ, సెప్టెంబర్ 28 (మీడియా టుడే)



మిర్యాలగూడ పట్టణం అవంతిపురంలోని గురు సాయి వెల్ఫేర్ వృద్ధాశ్రమంలో ఐకాన్ హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్ సజ్జల రాజిరెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. వృద్ధుల మధ్య కేక్ కట్ చేసి, వారితో కలిసి పుట్టినరోజు ఆనందాన్ని పంచుకున్నారు. సజ్జల రాజిరెడ్డి గత మూడు సంవత్సరాలుగా తన జన్మదిన వేడుకలను వృద్ధాశ్రమంలోనే నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా వృద్ధులతో కొంత సమయం గడిపి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పుట్టినరోజు వేడుకలను సేవా కార్యక్రమంతో జరుపుకోవడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. వృద్ధుల మధ్య పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం ద్వారా సామాజిక సేవ పట్ల తనకున్న నిబద్ధతను చాటుకున్నారని ఐకాన్ హాస్పిటల్ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరపు నరేష్, పిల్లుట్ల సంతోష్ కుమార్, దమ్మలపాటి అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

ఖేల్ ఇండియా వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో తేజ టాలెంట్

స్కూల్ విద్యార్థిని శివానికి రెండు కాంస్య పతకాలు

కోదాడ, సెప్టెంబర్ 28 (మీడియా టుడే)-:



తేజ టాలెంట్ స్కూల్ కోదాడకు చెందిన పదో తరగతి విద్యార్థిని శివాని క్రీడా రంగంలో విశేష ప్రతిభ కనబరిచి పాఠశాలకు, తల్లిదండ్రులకు, కోదాడ ప్రాంతానికి గర్వకారణంగా నిలిచింది. ఆదివారం వారం కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో "ఖేలో ఇండియా" కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ఉమెన్స్ వెయిట్ లిఫ్టింగ్ లీగ్-2 పోటీల్లో శివాని జూనియర్ మరియు యూత్ కేటగిరీలలో అండర్--77 కేజీల విభాగంలో రెండు కాంస్య పతకాలు (దీతీశీఅఓవ వీవఃఱశ్రీం) సాధించింది. ఈ సందర్భంగా ఆమెకు రెండు పతకాలతో పాటు ప్రశంసాపత్రాలను అందజేశారు.శివాని సాధించిన ఈ ఘనత పట్ల తేజ టాలెంట్ స్కూల్ డైరెక్టర్ శ్రీ ఎస్. జానకి రాములు , ప్రిన్సిపల్ శ్రీ వి. రామూర్తి మరియు పాఠశాల ఉపాధ్యాయులు పీ ఈ టీ రాంబాబు హర్షం వ్యక్తం చేశారు. శివానిని ప్రత్యేకంగా అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.విద్యతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారి ప్రతిభను వెలికితీసేందుకు తేజ టాలెంట్ స్కూల్ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని పాఠశాల యాజమాన్యం తెలిపింది.

మల్లంపల్లిలో ఎరువుల దుకాణాలపై అధికారుల తనిఖీలు

అనుమతి లేని ఎరువులు విక్రయిస్తే చర్యలు తప్పవు: ఏఈ శ్రీధర్

మల్లంపల్లి, సెప్టెంబర్ 28 (మీడియా టుడే



రైతులకు నాణ్యమైన ఎరువులు అందించడంతో పాటు, ఎరువుల అక్రమ విక్రయాలకు అడ్డుకట్ట వేసేందుకు అధికారులు తనిఖీలు చేపట్టారు. మల్లంపల్లి మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ షాపులు, గోదాంలను ఏఈ శ్రీధర్ ఆధ్వర్యంలో అధికారులు సోమవారం తనిఖీ చేశారు.తనిఖీల్లో భాగంగా శ్రీ నాగార్జున, సుధ, సృజన, వెంకటేశ్వర, అగ్రోస్ తదితర ఫర్టిలైజర్ షాపులను సందర్శించారు. దుకాణాల్లోని ఎరువుల నిల్వలను పరిశీలించడంతో పాటు స్టాక్ రిజిస్టర్లు, బిల్లు బుక్కులు, ఎరువుల విక్రయాల వివరాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఏఈ శ్రీధర్ మాట్లాడుతూ.. అనుమతి లేని ఎరువులు, నిబంధనలకు విరుద్ధమైన మిశ్రమాలను రైతులకు విక్రయించరాదని స్పష్టం చేశారు. నిబంధనలను ఉల్లంఘించి అనధికారిక ఎరువులు లేదా మిశ్రమాలు విక్రయించినట్లు గుర్తిస్తే ఎరువుల నియంత్రణ చట్టం ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు.రైతులకు ఎరువులు విక్రయించే సమయంలో తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలని, స్టాక్ వివరాలను రిజిస్టర్లలో సక్రమంగా నమోదు చేయాలని సూచించారు. ఎరువుల నిల్వలు, నాణ్యత, విక్రయాలపై నిరంతరం నిఘా కొనసాగుతుందని తెలిపారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, నాణ్యమైన ఎరువులు అందేలా వ్యాపారులు నిబంధనలు పాటించాలని అధికారులు సూచించారు.

ప్రజావాణికి 140 దరఖాస్తులు స్వీకరణ

అర్జీలు స్వీకరించిన జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ



రాజన్న సిరిసిల్ల స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , సెప్టెంబర్ 28

ప్రజావాణికి 140 దరఖాస్తులు వచ్చాయి. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, వాటిని పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. మొత్తం 140 దరఖాస్తులు రాగా, ఆయా శాఖల అధికారులకు అందించి.. పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.

ఆర్డీఓ కార్యాలయాల్లో..

సిరిసిల్ల ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో 4 దరఖాస్తులు రాగా, వాటిని సంబంధిత అధికారులకు అందజేసి పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే వేములవాడ ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో 2 దరఖాస్తు రాగా, సంబంధిత శాఖ అధికారులకు అందజేసి.. పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణిలో జడ్పీ సీఈవో వెంకట మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం గద్వాలజిల్లాలో కాంగ్రెస్ పార్టీ నిరసన,దిష్టి బొమ్మ దగ్ధం

ప్రక్రియలో అక్రమాలు,అవకతవకలపై ఆందోళన..కేంద్ర ఎన్నికల సంఘం తీరుపై ఆగ్రహం

కేంద్ర ఎన్నికల సంఘం కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలి

డిసిసి అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి



గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి
నాగరాజు (సెప్టెంబర్ 29)

జోగులాంబ గద్వాల జిల్లా లో ప్రజాస్వామ్య పరిరక్షణ,ఓటు హక్కు సంరక్షణ కోసం ఏఐసీసీ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ ఆదేశానుసారం జోగులాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు.డీసీసీ అధ్యక్షుడు మలిచేటి రాజీవ్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ూ×= ప్రక్రియలోఅక్రమాలు ,అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ కేంద్ర ఎన్నికల సంఘం కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ఏకపక్ష ధోరణికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు.జిల్లా కేంద్రంలోని వైఎస్ఆర్ సర్కిల్‌లో కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహిస్తూ కేంద్ర ప్రభుత్వం,బీజేపీ ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు అనంతరం బీజేపీ కేంద్ర ప్రభుత్వానికి ప్రతీకగా రూపొందించిన 'రావణాసురుడి' పోలుస్తూ మోదీ తో దిష్టిబొమ్మను దహనం చేసి తమ నిరసనను వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ "ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది ఓటు హక్కును కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత" అని అన్నారు. ప్రజల ఓటు హక్కును ఏ విధంగానూ బలహీనపరిచే చర్యలను సహించబోమని స్పష్టం చేశారు."ప్రజాస్వామ్యంలో అధికారం ప్రజల ఓటుతో వస్తుంది..ఆ ఓటు హక్కు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా వినియోగించుకునే వాతావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ఎన్నికల వ్యవస్థపై ఉంది" అని పేర్కొన్నారు అలాగే ఎన్నికలు కేవలం ప్రభుత్వాలను ఎన్నుకునే ప్రక్రియకాదు ప్రజాస్వామ్యంపై ప్రజలకు ఉన్న నమ్మకానికి ప్రతీక అని,ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత,నిష్పక్షపాత వైఖరి తప్పనిసరిగా ఉండాలని డిమాండ్ చేశారు.అనంతరం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ర్యాలీగా జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకుని అడిషనల్ కలెక్టర్ నర్సింగరావు కు వినతిపత్రం అందజేశారు ూ×= ప్రక్రియపై సమగ్రంగా పరిశీలించి,ప్రజల అనుమానాలను నివృత్తి చేసే విధంగా పారదర్శక చర్యలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తుమ్మల జయలక్ష్మి నర్సింహులు యాదవ్, వైస్ చైర్మన్ శంకర్,గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు, మాజీ గ్రంథాలయ చైర్మన్ రామన్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ జిల్లా వైస్ ప్రెసిడెంట్లు రామేశ్వరమ్మ కుర్మన్న,గౌస్, మద్దిలేటి,జనరల్ సెక్రటరీ శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్, మధు నాయుడు,ధరూర్ రవి,నర్సిరెడ్డి, డాక్టర్ నర్సింగరావు,ఎల్లారెడ్డి, శ్యామ్,తిమ్మప్ప, తిమ్మరెడ్డి,నరేందర్, యోగిరెడ్డి నగేష్,మహేందర్, మహబూబ్, సతీష్,గద్వాల పట్టణ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు,మండల, పట్టణ నాయకులు ,ప్రజాప్రతినిధులు,యువజన కాంగ్రెస్ మహిళా కాంగ్రెస్,సోషల్ మీడియా విభాగం నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పట్టభద్రులంతా ఓటు నమోదు చేసుకోవాలి

ఎమ్మెల్సీ ఎన్నికల హెల్ప్‌డెస్క్ ప్రారంభించిన మాజీ మంత్రి జగదీష్ రెడ్డి.

సూర్యాపేట, సెప్టెంబర్ 28 (మీడియా టుడే)
: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వాణిజ్య భవన్ సెంటర్‌లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఓటరు నమోదు హెల్ప్‌డెస్క్‌ను మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి ప్రారంభించారు. తొలిరోజే ఆయన సతీసమేతంగా ఓటు హక్కును నమోదు చేసుకున్నారు.ఈ సందర్భంగా జగదీష్ రెడ్డి మాట్లాడుతూ.. పట్టభద్రులైన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటు హక్కును నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటరు నమోదుకు ఎన్నికల కమిషన్ సోమవారం నోటిఫికేషన్ జారీ చేసిందని తెలిపారు. గతంలో ఉన్న గ్రాడ్యుయేట్ ఓటర్ల జాబితా పూర్తిగా రద్దయిందని, పాత ఓటర్లతో పాటు కొత్తగా అర్హత పొందిన ప్రతి పట్టభద్రుడు తిరిగి ఓటు నమోదు చేసుకోవాలని అన్నారు.అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు ఎలా ఉంది, ప్రతిపక్షంగా బీఆర్ఎస్ చేస్తున్న పోరాటం ఎలా కొనసాగుతోంది అనే అంశాలను ప్రతి పట్టభద్రుడు గమనించి నిర్ణయం తీసుకోవాలని జగదీష్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో జరగనున్న రెండు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతి ఓటరు తన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటు నమోదు కోసం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సూర్యాపేటలోని వాణిజ్య భవన్ సెంటర్‌లో పట్టభద్రులు తమ ఓటును నమోదు చేసుకోవచ్చని, ఇందుకోసం అవసరమైన అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు



చెప్పారు.విశ్రాంత ఉద్యోగులు, ప్రస్తుత ఉద్యోగులు, నిరుద్యోగ యువత, వ్యాపారులు తదితర పట్టభద్రులంతా ఓటు హక్కును నమోదు చేసుకోవాలని జగదీష్ రెడ్డి పిలుపునిచ్చారు.

మిర్యాలగూడలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు అందజేసిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



మిర్యాలగూడ, సెప్టెంబర్ 28 (మీడియా టుడే
మిర్యాలగూడ పట్టణంలోని ఎస్వీ గార్డెన్స్ నందు మిర్యాలగూడ నియోజకవర్గ లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పౌర సరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ప్రజలు, పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పదేళ్లు అధికారంలో లేకపోయినా కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తను గుర్తుపెట్టుకుంటామని అన్నారు. కార్యకర్తల త్యాగాలు, కృషి ఫలితంగానే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని పేర్కొన్నారు. సాగర్ జలాశయంలో సరిపడా నీరు ఉంటే పంటలకు నీరు ఇవ్వకుండా ప్రభుత్వం ఎందుకు ఉంటుందని ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా ఎల్ నినో ప్రభావంతో కరువు పరిస్థితులు ఏర్పడ్డాయని తెలిపారు. మిర్యాలగూడ నియోజకవర్గంలోని ఎత్తిపోతల పథకాలతో పాటు పలు అభివృద్ధి పనులను కూడా త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు. ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి విజ్ఞప్తి మేరకు మిర్యాలగూడ నియోజకవర్గంలో వారం రోజుల్లోనే కొత్త రేషన్ షాపులను మంజూరు చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రజాప్రతి నిధులు, సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సీఎం పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

ఏర్పాట్లను పరిశీలించిన ప్రభుత్వ విప్ లు ఆది శ్రీనివాస్, బల్మూరి వెంకట్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె

రాజన్న సిరిసిల్ల మండల రిపోర్టం
మీడియా టుడే, సెప్టెంబర్ 28
: ఈ నెల 30వ తేదీన బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశించారు. ఈ నెల 30వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి రాక నేపథ్యంలో రగుడు బై పాస్ రోడ్ వద్ద పబ్లిక్ మీటింగ్ స్థలాన్ని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ప్రభుత్వ విప్ బల్మూరి వెంకట్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె, కామారెడ్డి ఎస్పీ రాజేష్ చంద్ర, ఐఎస్ డబ్ల్యూ ఎన్ సీ ఎస్పీ మాధవ రావులతో కలిసి పరిశీలించారు. అంతకుముందు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని జూనియర్ కళాశాల గ్రౌండ్ లో హెలిప్యాడ్ నిర్మాణ పనులు కొనసాగుతుండగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్... ఎస్పీ మహేష్ బి గితె, కామారెడ్డి ఎస్పీ రాజేష్ చంద్ర, ఐఎస్ డబ్ల్యూ ఎన్ సీ ఎస్పీ మాధవ రావు, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, వివిధ శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారని, అలాగే సిరిసిల్ల రగుడు బై పాస్ రోడ్ వద్ద ఉన్న మైదానంలో పబ్లిక్ మీటింగ్ నిర్వహించనున్నారని తెలిపారు. పోలీస్ అధికారులు హెలిప్యాడ్ నుంచి పబ్లిక్ మీటింగ్ స్థలం వరకు బందోబస్త్, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.

అధికారులతో సమీక్ష

ఈ నెల 30వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి రాక నేపథ్యంలో వివిధ శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె, కామారెడ్డి ఎస్పీ రాజేష్ చంద్ర, ఐఎస్ డబ్ల్యూ ఎన్ సీ ఎస్పీ మాధవ రావు, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈఈ ఆర్ అండ్ బీ హెలిప్యాడ్, స్థభ స్థలం వద్ద స్టేజ్, పార్కింగ్ ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్లు, జిల్లా పంచాయతీ అధికారి పారిశుధ్య పనులు, తాగు నీటి సరఫరా కోసం ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఎన్ పీడీసీఎల్ అధికారులు విద్యుత్ సరఫరా ఇతర ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రోటోకాల్



ప్రకారం అన్ని పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.సమావేశంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు శ్రీధర్ బాబు, కే ఎస్ బీ కుమారి, ఆర్ అండ్ బీ ఈఈ భీమ్లానాయక్, జిల్లా వైద్యాధికారి ఏంజెలా ఆల్ఫ్రెడ్, జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, ఎక్సైజ్ అధికారి హిమశ్రీ, ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత, డీఎస్పీలు నాగేంద్రాచారి, నర్సిరెడ్డి, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

గద్వాల మహారాణి ఆదిలక్ష్మీ దేవమ్మ కళాశాలలో ఘనంగా భగత్ సింగ్ జయంతి వేడుకలు

గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు
(సెప్టెంబర్ 28)



గద్వాల్ శాఖ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ూదీఎ్వూ) ఆధ్వర్యంలో మహారాణి ఆదిలక్ష్మీ దేవమ్మ కళాశాలలో భగత్ సింగ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల ూదీఎ్వూ విద్యార్థుల సమక్షంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలశాల అధ్యక్షుడు నరేష్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం భగత్ సింగ్ చేసిన త్యాగాలు, ఆయన చూపిన ధైర్యసాహసాలు,దేశభక్తి మరియు ఆశయాలు నేటి యువతకు స్ఫూర్తి దాయకమని పేర్కొన్నారు. భగత్ సింగ్ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని యువత దేశం పట్ల బాధ్యతతో నిబద్ధతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.దేశం కోసం భగత్ సింగ్ చేసిన త్యాగాలను స్మరించుకుంటూ ఆయన ధైర్యస్ఫూర్తి మరియు దేశభక్తిని యువత తమ జీవితాల్లో ఆచరణలో పెట్టాలని వక్తలు సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ూదీఎ్వూ విద్యార్థులు ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా టస్మా ఆధ్వర్యంలోఎస్. పాండుకు సేవారత్న అవార్డు ప్రధానం

పవిత్రాత్మ పాఠశాల విద్యార్థులు అస్మిత ఊషు పోటీలలో ప్రతిభ

మీడియా టుడే పలిగొండ సెప్టెంబర్ : 28



యాదాద్రి భువనగిరి జిల్లా ట్రస్మా ఆధ్వర్యంలో విద్య సేవ రత్న అవార్డు-2026కు పవిత్రాత్మ పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ జెనీఫర్,తెలుగు ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న ఎస్.పాండు ను ఉత్తమ ఉపాధ్యాయులుగా ఆదివారం సన్మానించినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిస్టర్ సవిత అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులను గుర్తించి ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో ట్రస్మా వారు ఈ కార్యక్రమాన్ని చేపట్టినందుకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం భువనగిరి వైయస్సార్ గార్డెన్లో అస్మిత ఊషు లీగ్ పోటీలు నిర్వహించగా పాఠశాల నుండి 23మంది విద్యార్థులు పాల్గొనగా నలుగురికి గోల్డ్ మెడల్స్, ముగ్గురికి సిల్వర్ మెడల్స్,16 మంది విద్యార్థులకు బ్రోంజ్ మెడల్స్ తోపాటు ప్రశంసా పత్రాలను అందుకున్న విద్యార్థులను ప్రోత్సహిస్తూ ముందు ముందు జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలకు వెళ్లి అనేక బహుమతులు పొందాలని సూచించారు. మండల స్థాయి నుండి జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్స్ కు ఎంపికైన విద్యార్థి హేమంత్ సాయిని అభినందించారు.ఈ కార్యక్రమంలో సిస్టర్ సంగీత, సిస్టర్ శైల, మాస్టర్స్ రాజు, మాస్టర్ సిద్ధార్థ, వ్యాయామ ఉపాధ్యాయులు పరుశురాం, ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యువత వ్యాపార రంగాల్లో రాణించాలి
సర్పంచ్ దున్నా శ్రీనివాస్



నడిగూడెం, సెప్టెంబర్ 28. మీడియా టుడే:
గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువత వ్యాపార రంగాల్లో రాణించాలని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ కోరారు. సోమవారం నడిగూడెం మండల కేంద్రంలో సిరిపురం గ్రామానికి చెందిన యువకుడు అబ్దుల్ సలీం నూతనంగా ఏర్పాటు చేసిన మన మొబైల్ జోన్ సెల్ షాపును ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత చెడు మార్గాలకు బానిసలు కాకుండా, సన్మార్గంలో నడుస్తూ ఉపాధి రంగాలను ఎంచుకొని స్వశక్తితో ఎదగాలని సూచించారు.కస్టమర్లకు మంచి సర్వీస్ అందిస్తూ అందరి మన్ననలు పొందాలన్నారు.నూతనంగా ప్రారంభించిన సెల్ షాప్ దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాసాని వెంకటేశ్వర్లు,గుండు శ్రీనివాస్,ఒట్టికూటి చలపతి,పసుపులేటి రఘు,ప్రొప్రైటర్ అబ్దుల్ సలీం,కుటుంబ సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు..

తొలిముద్ద'తో అంగన్‌వాడీ చిన్నారులకు పోషక భరోసా

బాల్యంలోనే పౌష్టికాహారం అందిస్తే ఆరోగ్యవంతమైన భవిష్యత్తు.

ఆటపాటలతో కూడిన విద్యతో అంగన్‌వాడీలపై నమ్మకం పెంచాలి.

అంగన్‌వాడీలకు సొంత భవనాలు.. మౌలిక వసతుల కల్పనకు కార్యాచరణ.

రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క



ములుగు జిల్లా సెప్టెంబర్28(మీడియా టుడే)

చిన్నారులకు బాల్యంలోనే సంపూర్ణ పౌష్టికాహారం అందించి ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు బాటలు వేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం 'తొలిముద్ద' కార్యక్రమాన్ని చేపట్టిందని రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం(కలెక్టరేట్)లో మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన తొలిముద్ద అల్పాహార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావుతో కలిసి మంత్రి సీతక్క'తొలిముద్ద' అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ, మూడు నుంచి ఆరు సంవత్సరాల చిన్నారుల శారీరక, మానసిక, సామాజిక, భావోద్వేగ వికాసానికి అవసరమైన పౌష్టికాహారాన్ని అందించడమే 'తొలిముద్ద' ప్రధాన ఉద్దేశమని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చిన చిన్నారికి అందించే మొదటి ఆహారాన్ని 'తొలిముద్ద'గా నామకరణం చేసినట్లు చెప్పారు.వెనుకబడిన జిల్లాల్లోని చిన్నారులకు మరింత మెరుగైన పోషకాహారం అందించాలనే లక్ష్యంతో ములుగు సహా ఎంపిక చేసిన ఆరు జిల్లాల్లో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. అక్టోబర్ ఒకటో తేదీ నుంచి అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో మూడు నుంచి ఆరు సంవత్సరాల చిన్నారులకు గుడ్డుతో పాటు ఒకరోజు ఉప్మా, మరోరోజు కిచిడీ రూపంలో పౌష్టిక అల్పాహారం అందించనున్నట్లు తెలిపారు. శారీరక ఎదుగుదలకు అవసరమైన అన్ని పోషక విలువలు ఉండేలా అల్పాహారాన్ని రూపొందించినట్లు వివరించారు.ములుగు జిల్లాలో చిన్నారులకు ఇప్పటికే వంద మిల్లీలీటర్ల పాలను అందిస్తున్నామని, ఇకపై పాలు, గుడ్లు, అల్పాహారం, మధ్యాహ్న భోజనం ద్వారా సంపూర్ణ పోషకాహారం లభిస్తుందని మంత్రి తెలిపారు. పోషకాహార లోపం ఉన్న చిన్నారులకు బాలామృతం, బాలామృతం ప్లస్ అందిస్తున్నామని చెప్పారు. పిల్లలు బరువు తగ్గకుండా, పోషకాహార లోపానికి గురికాకుండా ముందస్తుగా సంరక్షించేందుకు 'తొలిముద్ద' దోహదపడుతుందని పేర్కొన్నారు.వ్యాధులు వచ్చిన తర్వాత చికిత్స చేయడం కంటే చిన్నతనంలోనే పౌష్టికాహారం అందించి ఆరోగ్య సమస్యలను నివారించడం ఎంతో ముఖ్యమన్నారు. చిన్నారుల సంపూర్ణ వికాసానికి పౌష్టికాహారంతో పాటు ఆటపాటలు, పూర్వ ప్రాథమిక విద్య అవసరమని తెలిపారు. అంగన్‌వాడీ టీచర్లు పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యను అందించాలని సూచించారు.అంగన్‌వాడీ కేంద్రాల్లో పాలు, గుడ్లు, అల్పాహారం, మధ్యాహ్న భోజనం, ఆట వస్తువులు, ఆకర్షణీయమైన ఏకరూప దుస్తులు అందిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లే ముందే పిల్లలకు అంగన్‌వాడీ కేంద్రాల్లో బలమైన పునాది వేయాలని అన్నారు. అంగన్‌వాడీ టీచర్లు ఇంటింటికీ వెళ్లి తల్లిదండ్రులను చైతన్యపరిచి పిల్లలను కేంద్రాలకు పంపించేలా ప్రోత్సహించాలని సూచించారు.ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో కనీసం 20 మంది చిన్నారులు ఉండేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని మంత్రి ఆదేశించారు. కేంద్రాలకు వచ్చే చిన్నారులకు మంచి పోషకాహారం అందించి ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దితే తల్లిదండ్రుల్లో అంగన్‌వాడీలపై మరింత నమ్మకం పెరుగుతుందన్నారు. పిల్లలతో నృత్యాలు చేయించడం, ఆటలాడించడం, పాటలు పాడించడం ద్వారా వారిలో ఆసక్తిని పెంచుతున్న అంగన్‌వాడీ టీచర్లను అభినందించారు.అంగన్‌వాడీ కేంద్రాలను మరింత బలోపేతం చేసి ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని మంత్రి సూచించారు. సొంత భవనాలు లేని కేంద్రాలను గుర్తించి ఉపాధి హామీ పథకం ద్వారా భవనాలు నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే మంజూరైన భవనాల నిర్మాణాలను వేగంగా పూర్తి చేయాలని తెలిపారు. కేంద్రాలకు బీరువాలు, బల్లలు, తాగునీరు సహా అవసరమైన మౌలిక వసతులను సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.మినీ అంగన్‌వాడీ కేంద్రాలను ప్రధాన అంగన్‌వాడీ కేంద్రాలుగా ఉన్నతీకరించామని, అర్హులైన వారికి పదోన్నతులు కల్పించామని తెలిపారు. ఖాళీలను గుర్తించి భర్తీ ప్రక్రియ చేపట్టినట్లు వెల్లడించారు. అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు విధి నిర్వహణలో మరణిస్తే వారి కుటుంబాలకు కారుణ్య నియామకాలు కల్పించే అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని అన్నారు. అందుకు సంబంధించిన ప్రతిపాదనలను మరోసారి సమర్పించి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.పోషణ మాసంలో భాగంగా అధిక మాంసకృత్తులతో కూడిన ఆహారం తీసుకోవడం, హానికరమైన చిరుతిళ్లకు దూరంగా ఉండటంపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు, చిన్నారులకు పౌష్టికాహారం అందేలా అంగన్‌వాడీ టీచర్లు బాధ్యతగా పనిచేయాలని కోరారు. ఉత్తమ సేవలతో రాష్ట్ర, జాతీయస్థాయి పురస్కారాలు అందుకునేలా ముందుకు రావాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ, చిన్నారులకు పౌష్టిక అల్పాహారం అందించే 'తొలిముద్ద' కార్యక్రమానికి ములుగు జిల్లా ఎంపిక కావడం సంతోషకరమన్నారు. బాల్యంలోనే పౌష్టికాహారం అందించడం ద్వారా భవిష్యత్తులో వచ్చే అనేక ఆరోగ్య సమస్యలను నివారించవచ్చని తెలిపారు. వ్యాధి వచ్చిన తర్వాత చికిత్స చేయడం కంటే ముందుగానే ఆరోగ్య సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవడం ఉత్తమమని పేర్కొన్నారు. కార్యక్రమాన్ని జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.అనంతరం అంగన్‌వాడీ టీచర్లకు 'తొలిముద్ద' అల్పాహార సామగ్రిని మంత్రి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు తో కలిసి అందజేశారు. బేటీ బచావో--బేటీ పఢావో కార్యక్రమంలో భాగంగా కిశోర బాలికలకు పోషకాహార కిట్లను పంపిణీ చేశారు. 'తొలిముద్ద' కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు మంత్రి, జిల్లా కలెక్టర్ స్వయంగా అల్పాహారం తినిపించారు.ఐడీఓసీ ఆవరణలో పోషణ మాసాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన వివిధ స్టాల్ లను మంత్రి, జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పౌష్టికాహార పదార్థాలు, తల్లీబిడ్డల ఆరోగ్య సంరక్షణపై ఏర్పాటు చేసిన ప్రదర్శనలను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, మున్సిపల్ చైర్‌పర్సన్ చింతనిప్పుల చంద్రకళ, వైస్ చైర్‌పర్సన్ ఆసియా షాహిన్, ఆత్మ కమిటీ ప్రతినిధులు రఘు, రవీందర్ రెడ్డి, అరుణ, ప్రాంతీయ సంయుక్త సంచాలకురాలు కృష్ణవేణి, జిల్లా రెవెన్యూ అధికారి రవి కుమార్, జిల్లా సంక్షేమ అధికారి ప్రేమలత, సీడీపీఓ శిరీష, స్థానిక ప్రజాప్రతినిధులు, అంగన్‌వాడీ టీచర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



సూర్యాపేట, సెప్టెంబర్ 28 (మీడియా టుడే):
ప్రజల సమస్యల పరిష్కారానికి వేదికగా కొనసాగుతున్న ప్రజావాణి కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సోమవారం జరిగే ప్రజావాణికి జిల్లా స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు. జిల్లా, మండల స్థాయిలో స్వీకరించే ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. పోర్టల్‌లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని, రాష్ట్ర ప్రజావాణిలో పెండింగ్‌లో ఉన్న అర్జీలపై సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని అన్నారు.అధికారుల లాగిన్‌లలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని, అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించకపోతే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. మండల స్థాయిలో నిర్వహిస్తున్న ప్రజావాణికి అన్ని శాఖల మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరయ్యేలా జిల్లా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. స్థానిక సమస్యలను మండల స్థాయిలోనే పరిష్కరిస్తే ప్రజలకు ఇబ్బందులు తగ్గుతాయని పేర్కొన్నారు.

90 దరఖాస్తులు :

సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో మొత్తం 90 దరఖాస్తులు అందినట్లు కలెక్టర్ తెలిపారు. వీటిలో భూ, రెవెన్యూ సమస్యలకు సంబంధించి 52, డీపీఓకు 5, డీఎంహెచ్ఓకు 4, డీడబ్ల్యూఓకు 3, ఇతర శాఖలకు సంబంధించి 26 దరఖాస్తులు ఉన్నాయని తెలిపారు. సంబంధిత శాఖల వారీగా దరఖాస్తులను పరిష్కారం కోసం పంపించినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. హరిసింగ్, డీఆర్వో ప్రేమ్‌రాజ్, జిల్లా పరిషత్ సీఈఓ శిరీష, డీఆర్డీఓ పీడీ సన్యాసయ్య, డీఎంహెచ్ఓ వెంకటరమణ, డీఈఓ అశోక్, డీఏఓ శ్రీధర్‌రెడ్డి, డీఎస్ఓ మోహన్‌బాబు, డీడబ్ల్యూఓ నరసింహారావు, మున్సిపల్ కమిషనర్ హనుమంత్‌రెడ్డి తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మరణించిన కార్మికుడు గొర్ల నాగరాజు

కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

వారి కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలి


తెలంగాణ గ్రామ పంచాయతి ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్



యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,సెప్టెంబర్ 28:రామన్నపేట,ప్రతినిధి
రామన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ గోర్ల నాగరాజు దశదినకర్మ కు సి ఐ టి యు రామన్నపేట మండల కమిటీ నుండి 9వేల రూపాయలు మరియు 25 కిలోల బియ్యం ఆర్థిక సహాయం చేయడం జరిగింది చనిపోయిన కార్మికుడు గొర్ల నాగరాజు కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలి కనీసం ఇల్లు లేని పరిస్థితి ఇద్దరు చిన్న పిల్లలు భార్యకు ఉద్యోగం ఇవ్వాలి ఆరోగ్యం బాగాలేక హాస్పిటల్ సరైన వైద్యం చేయించుకోవడానికి డబ్బులు లేక మరణించడం జరిగింది. కనీసం ఇన్సూరెన్స్ సౌకర్యం కూడా లేని పరిస్థితి గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం లేని పరిస్థితి వారికి తీరని అన్యాయం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నకిరెకంటి రాము,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బందెల భిక్షం, మండల అధ్యక్షులు గాదె ఎల్లయ్య,ముత్యాల సాయిలు,స్వామి,సాలయ తదితరులు పాల్గొన్నారు.


140kg ల రాష్ట్రస్థాయి వెయిట్‌లిఫ్టింగ్లో మక్తల్ విద్యార్థిని జాహ్నవికి బంగారు పథకం

మక్తల్ ప్రతినిధి, సెప్టెంబర్28,మీడియా టుడే:



రాష్ట్ర స్థాయి లో వెయిట్‌లిఫ్టింగ్లో జాహ్నవి కి బంగారు పథకం సాది0చడం గర్వకారణం అని మక్తల్ కాలనీ వాసులు అన్నారు. సోమవారము మీడియా ప్రతినిది తశీద్రి గోవింద్ చారి ని కలవగా ఈ సందర్భంగా మట్లాడుతు హకీమ్ పేట్ క్రీడా పాఠశాల ఇంటర్1వ సంవత్సరం చదువుతు కోచ్ సంపత్ ఆధ్వర్యం వెయిట్‌లిఫ్టింగ్లో శిక్షణ ఫొందుతుంది అని,ఆదివాజరం హైదరాబాద్ దిల్సుఖ్ నగర్ లో జరిగిన ఆస్మిత ఖేలో ఇండియా వెయిట్ లిఫ్టింగ్ చాంపియన్‌షిప్ బాడీ వేట్ 77కాటగిరి లో యూత్ సీనియర్ మరియు జూనియర్ విబాగాలలో బంగారు పతకం సాదిశీచింది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కోచ్ సంపత్, నిర్వాహకులు తడితరుల్లు పాల్గొన్నారు.

పిచ్చికుక్క కాటుతో ఆవు మృతి




పాలపైనే ఆధారపడి జీవిస్తున్న రైతు కుటుంబానికి ఆర్థిక దెబ్బ

పిట్టల క్రాంతి కుమార్ మీడియా టుడే సిద్దిపేట జిల్లా సెప్టెంబర్ 28
అక్కన్నపేట మండలం బొడిగపల్లి గ్రామానికి చెందిన యువ రైతు మెడబోయిన అజయ్‌కు చెందిన ఆవును ఇటీవల పిచ్చికుక్క కరవడంతో తీవ్ర అనారోగ్యానికి గురై మృతి చెందింది. కుక్క కాటుతో ఆవుకు రేబిస్ వ్యాధి సోకినట్లు రైతు తెలిపాడు. ఆవు మృతి చెందడంతో పాల విక్రయంపైనే ఆధారపడి జీవనం కొనసాగిస్తున్న అజయ్ కుటుంబానికి ఆర్థికంగా తీవ్ర నష్టం వాటిల్లింది. పశుపోషణను జీవనాధారంగా చేసుకుని ప్రతిరోజూ పాలు విక్రయిస్తూ కుటుంబ అవసరాలు తీర్చుకుంటున్న రైతుకు ఉన్న ఒక్క ఆవు మృతి చెందడం ఆందోళన కలిగిస్తోంది. పిచ్చికుక్కల సంచారం కారణంగా పశువులకు, ప్రజలకు ప్రమాదం పొంచి ఉందని గ్రామస్థులు పేర్కొంటున్నారు. సంబంధిత అధికారులు స్పందించి గ్రామాల్లో పిచ్చికుక్కల నియంత్రణకు చర్యలు తీసుకోవడంతో పాటు పశువులకు అవసరమైన టీకాలు, వైద్య సేవలు అందించాలని రైతులు కోరుతున్నారు. ఆవు మృతితో నష్టపోయిన రైతు అజయ్‌ను ప్రభుత్వం ఆదుకుని తగిన పరిహారం అందించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

ప్రతి వార్డులో మంచినీటి సమస్య లేకుండా చర్యలు

పార్టీలకు అతీతంగా అభివృద్ధికి కృషి: చైర్‌పర్సన్ నివేదిత.

సూర్యాపేట, సెప్టెంబర్ 28 (మీడియా టుడే)



: పట్టణంలోని ప్రతి వార్డులో మంచినీటి సమస్య లేకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాధి అన్నారు. పార్టీలకు అతీతంగా ప్రతి వార్డును అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 8వ వార్డు కుసుమవారిగూడెంలో మంచినీటి పైపులైన్ పనులకు ఆమె శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ 8వ వార్డులో నెలకొన్న మంచినీటి సమస్యను దృష్టిలో ఉంచుకుని పైపులైన్ పనులు చేపట్టినట్లు తెలిపారు. పట్టణంలోని అన్ని వార్డుల్లో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ పోతురాజు ఇందుశ్రీ అనిల్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, మున్సిపల్ డీఈ ప్రణయ్‌రెడ్డి, ఏఈ తిరుమలయ్య, వాటర్ సప్లై సూపర్‌వైజర్ సమ్మీ, వార్డు ఆఫీసర్ యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

పాఠా లీగల్ వాలంటీర్లతో సమావేశం నిర్వహించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి



గద్వాల జిల్లా మీడియా టుడ
ప్రతినిధి జి నాగరాజు (సెప్టెంబర్ 28)
జోగులాంబ గద్వాల జిల్లా న్యాయ సేవాధికార సంస్థ (ఞూూూ) కార్యాలయంలో పాఠా లీగల్ వాలంటీర్ల (గ్రూఎం)తో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి జి. నిష్మా పత్రుడు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ, పాఠా లీగల్ వాలంటీర్లు న్యాయ సేవలను ప్రజలకు చేరువ చేయడంలో కీలక పాత్ర పోషించాలని సూచించారు. ముఖ్యంగా పేదలు, అణగారిన వర్గాలు, మహిళలు,పిల్లలు, వృద్ధులు, దివ్యాంగులకు న్యాయ సహాయం అవసరమైన ఇతర వర్గాలకు ఉచిత న్యాయ సేవలు, సహాయం న్యాయ అవగాహన అందుబాటులో ఉన్న విషయాన్ని తెలియజేయాలని సూచించారు.పాఠా లీగల్ వాలంటీర్లు తమ పరిధిలో ప్రజల సమస్యలను గుర్తించి, అవసరమైన వారికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా అందించే న్యాయ సేవలకు అనుసంధానం చేయాలని తెలిపారు. అలాగే లోక్ అదాలత్‌లు, ఉచిత న్యాయ సహాయం, న్యాయ అవగాహన కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, మహిళలు, బాలల హక్కులు బాల్య వివాహాల నివారణ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.అదేవిధంగా పాఠా లీగల్ వాలంటీర్లు తమకు అప్పగించిన విధులు, బాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తూ, ప్రజలకు న్యాయ సేవలు సకాలంలో అందేలా కృషి చేయాలని కార్యదర్శి ఆదేశించారు.సమావేశం అనంతరం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ తరఫున పాఠా లీగల్ వాలంటీర్లకు ఐడీ కార్డులను కార్యదర్శి శ్రీమతి జి. నిష్మా పత్రుడు అందజేశారు. ఈ ఐడీ కార్డులను విధి నిర్వహణ సమయంలో తప్పనిసరిగా ధరించాలని, ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ న్యాయ సేవలపై అవగాహన కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది, పాఠా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

భగత్ సింగ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుందాం ఏఐటియూసి మండల కార్యదర్శి : ఎల్లంకి మహేష్

మీడియా టుడే వలిగొండ సెప్టెంబర్ : 28
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో ఏఐటీయూసీ మండల సమితి ఆధ్వర్యంలో భగత్ సింగ్ 119 వ జయంతినీ పురస్కరించుకొని భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏఐటియూసి మండల అధ్యక్షులు కనకబోయిన ఆంజనేయులు అధ్యక్షతన జరిగింది. ఏఐటియుసి మండల కార్యదర్శి ఎల్లంకి మహేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూలి భగత్ సింగ్ ఈ దేశానికి సంపూర్ణమైన స్వాతంత్రం కావాలని, బ్రిటిష్ సామ్రాజ్యానీ వ్యతిరేకంగా పోరాడారని అతి చిన్న వయసులో ఉరికంబాన్ని ముద్దాడి తన తోపాటు రాజు గురు, సుఖదేవ్ లు ప్రాణాలను ఇచ్చారని అన్నారు. వారి స్ఫూర్తితో నేటి సమాజమంతా చైతన్య మవ్వాలని ప్రజాస్వామ్య హక్కులను కాపాడుకోవాలని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం "సర్" స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ పేరుతోని దాదాపు 13 కోట్లా మంది ఓటర్లను తొలగించిందని అన్నారు. కేంద్ర ఎన్నికల సంస్థను బ్రష్టు పట్టించారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేశ్వర్ కుమార్ తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు పోలపాక యాదయ్య, ఏఐవైఎఫ్ మండల అధ్యక్షుడు మారోజు నరసింహ చారి, ఏఐటియుసి సీనియర్ నాయకులు బోడిగె సుదర్శన్, మామిడికాయల నరేష్, ఇంజమూరి సాయిలు,



ఎడవల్లి వేణు, శ్యామల నరేందర్, ఎక్కలదేవి విజయ్, యాట నరసింహా, సోమేశ్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

వహీద్ భగత్ సింగ్ స్ఫూర్తితో ఓట్ల దొంగలను తరిమికొడదాం

- ములకలపల్లి రాములు పిలుపు



కోదాడ, సెప్టెంబర్ 28 (మీడియా టుడే)–:
78 ఏళ్ల స్వతంత్ర భారతానికి ప్రజాస్వామ్యానికి ప్రమాదం పొంచి ఉందని భారత రాజ్యాంగం ప్రసాదించిన ఓటు హక్కును ఓట్ల దొంగలైన జ్ఞానేష్ కుమార్ మోడీ అమిత్ షా లను దేశం నుంచి తరిమివేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు పిలుపు నిచ్చారు సోమవారం కోదాడ పట్టణంలోని ఖమ్మం క్రాస్ రోడ్ భగత్ సింగ్ సెంటర్లో సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 119వ జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కును అపహరించే దొంగలను తరిమికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు కేంద్రంలో మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాజ్యాంగం ప్రసాదించినట అన్ని హక్కులను వాటి స్వతంత్రను భంగం కలిగిస్తూ రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు పార్లమెంట్లో తన మండి బలాన్ని ఉపయోగించుకొని చట్టాలను మార్చి తన మనువాద సిద్ధాంతాన్ని అనుకూలంగా రాజ్యాంగం ల్లో అనేక మార్పులు తెస్తున్నారని ఆయన విమర్శించారు వాస్తవంగా రాజ్యాంగం ప్రకారం ఎలక్షన్ కమిషన్ నియమించే విషయంలో ప్రధానమంత్రి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రతిపక్ష పార్టీ నాయకుడు కలిసి చీఫ్ ఎలక్షన్ కమిషన్ నియమిస్తారని దానికి విరుద్ధంగా 2023లో రాజ్యాంగంలో మార్పులు తీసుకొచ్చి దాన్ని సవరించి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి తొలగించి కేంద్ర మంత్రిని కమిషన్ లో చేర్చుకోవటం రాజ్యాంగ విరుద్ధమైనది అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఇలాంటి తప్పుడు పద్ధతుల్ని ప్రజలు ప్రజాతంత్ర వాదులు మేధావులు లందరూ ఖండించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు దేశంలో మోడీ మరోసారి గెలవడం కోసమే ఎలక్షన్ కమిషన్ను అడ్డం పెట్టుకొని ఓట్ల చోరీకి పాల్పడుతున్నారని ఆయన విమర్శించారు ప్రతిపక్ష పార్టీల ఓటర్ల పైన ముఖ్యంగా మైనారిటీల మీద దాడి జరుగుతుందని ఆయన అన్నారు ప్రజాస్వామ్య దేశంలో ప్రతి పౌరుడికి ఓటు హక్కు ఉంటుందని కానీ ఆ ఓటును ఈరోజు తొలగించడం అన్యాయం అని అన్నారు చీఫ్ ఎలక్షన్ కమిషన్ జ్ఞానేష్ కుమార్ ని తొలగించేంతవరకు భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలని ఆయన ఈ సందర్భంగా పిలుపు ఇచ్చారు ఈ యొక్క కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎస్కే సైదా సిఐటియు జిల్లా అధ్యక్షులు కోటగిరి వెంకటనారాయణ సిపిఎం పట్టణ కార్యదర్శి ఏం. ముత్యాలు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుంజ వెంకటేశ్వర్లు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి

ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకటరెడ్డి డిమాండ్ - రామన్నపేట కోర్టు ముందు ఐలు నిరసన

యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,
ఎప్టెంబర్ 28: రామన్నపేట,ప్రతినిధి
భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఐలు నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఐలు తెలంగాణ రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులు మామిడి వెంకటరెడ్డి మాట్లాడుతూ, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వ్యవహారశైలి ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా ఉందని విమర్శించారు.ఇతర ఎన్నికల కమిషనర్ల భిన్నాభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా తీసుకుంటున్న నిర్ణయాలు అధికార పక్షానికి అనుకూలంగా ఉన్నాయనే ఆందోళన వ్యక్తం చేశారు.దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థను పరిరక్షించాలంటే జ్ఞానేశ్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఆయన రాజీనామా కోరుతూ జరుగుతున్న ప్రజా ఆందోళనలకు ఐలు సంఘీభావం ప్రకటిస్తుందని తెలిపారు. భారత రాజ్యాంగం కల్పించిన సార్వత్రిక వయోజన ఓటు హక్కును,రాజ్యాంగ నిర్మాతలు ఆశించిన ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడటం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. ఎన్నికల వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని పరిరక్షించేందుకు ప్రధాన ఎన్నికల కమిషనర్ స్వతంత్రంగా, నిష్పాక్షికంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. జ్ఞానేశ్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని, రాజీనామా చేయని పక్షంలో ఆయన తొలగింపునకు రాజ్యాంగబద్ధమైన పార్లమెంటరీ ప్రక్రియ చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో



ఐ లు జిల్లా కమిటీ సభ్యులు ఎండి ఖయ్యూం,గడ్డం నరసింహ శ్రీకాంత్, శ్రీశైలం, తాటిపాముల కిరణ్ పాల్గొన్నారు.

పేదలకు సంజీవని సీఎం సహాయనిధి : నీలం మధు ముదిరాజ్

లబ్ధిదారులకు CMRF చెక్కులు అందజేసిన నీలం



పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, సెప్టెంబర్ 27 :
కష్టకాలంలో పేద ప్రజలకు సీఎం సహాయనిధి ఒక సంజీవనిలా మారిందని, పేదల ఆరోగ్య భద్రతకు ఈ నిధి ఎంతో ధైర్యాన్ని ఇస్తుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. సోమవారం చిట్కుల్ లోని ఆయన క్యాంపు కార్యాలయంలో గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని కానుకుంటకి చెందిన కుమ్మరి రామదాసు రూ. 60,000 , ఇస్నాపూర్ మున్సిపాలిటీకి చెందిన అడపా ఎల్లమ్మ రూ.60,000 మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందులతో ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఖరీదైన వైద్యం చేయించుకోలేక ఇబ్బందులు పడుతున్న నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో అండగా నిలుస్తోందని తెలిపారు. సరైన సమయంలో వైద్యం అందక, అప్పుల పాలవుతున్న ఎన్నో కుటుంబాలను ప్రభుత్వం ఈ నిధి ద్వారా ఆదుకుంటోందని, నిరుపేదలు అనారోగ్యం బారిన పడినప్పుడు అధైర్యపడకుండా ప్రభుత్వ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలనేదే తమ సంకల్పమని ఆయన స్పష్టం చేశారు. నియోజకవర్గంలో అనారోగ్యంతో బాధపడుతూ సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్న బాధితుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వీలైనంత త్వరగా నిధులు మంజూరయ్యేలా ప్రత్యేక చొరవ తీసుకుంటున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ గోపాల్ రెడ్డి, మన్నే రాఘవేంద్ర, నారాయణదాసు, మణికంఠ, సర్పంచ్ కొరివి సురేష్, మాజీ ఉప సర్పంచ్ శోభకృష్ణ రెడ్డి, స్థానిక నాయకులు శ్రీనివాస్, వీరేష్, నర్సింలు, రాము, వెంకటేష్, భిక్షపతి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు పరిరక్షణ కోసం కాంగ్రెస్ ధర్నా సీఈసి జ్ఞానేష్ కుమార్ రాజీనామాకు డిమాండ్

భూపాలపల్లి/ మీడియా టుడే సెప్టెంబర్ 28
ఏఐసీసీ, పీసీసీ ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ ఆధ్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జ్ఞానేష్ కుమార్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు హాజరై మాట్లాడుతూ, ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ఇటీవల ప్రచురించిన కథనంలో ఎన్నికల కమిషన్‌లోని ఇద్దరు కమిషనర్లు ఎస్ ఐ ఆర్ ఓటర్ల నమోదు తొలగింపు, ఫారం-6 మార్పులు, ఓటర్ల డేటా నిర్వహణ వంటి అంశాలపై పలు అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు వెల్లడైందన్నారు. కథనం ప్రకారం, గత పది నెలల్లో కనీసం 14 సందర్భాల్లో ఈ అభ్యంతరాలు నమోదు అయినట్లు పేర్కొంది. ఈ పరిణామాలపై దేశ ప్రజలకు, ముఖ్యంగా ఓటు హక్కు కలిగిన ప్రతి పౌరుడికి ఎన్నికల కమిషన్ స్పష్టమైన సమాధానం ఇవ్వాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు డిమాండ్ చేశారు. ఎన్నికల వ్యవస్థపై ప్రజల్లో ఎలాంటి అనుమానాలు లేకుండా పూర్తి పారదర్శకత ఉండాలని అన్నారు.కాంగ్రెస్ పార్టీ తరఫున మూడు ప్రధాన డిమాండ్లు:సీ ఈసీ జ్ఞానేష్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలి ఎన్నికల కమిషన్ పనితీరుపై లేవనెత్తబడిన ప్రశ్నలకు బాధ్యత వహిస్తూ పదవికి రాజీనామా చేయాలి.ఎస్ఐఆర్ ప్రక్రియపై పూర్తి పారదర్శకతతో స్వతంత్ర విచారణ జరపాలి ఓటర్ల పేర్ల నమోదు, తొలగింపు, పునరుద్ధరణ, ఫారం -6 మార్పులు, ఓటర్ల డేటా నిర్వహణకు సంబంధించిన అంశాలపై సమగ్ర విచారణ జరపాలి.అర్హత కలిగిన ప్రతి పౌరుడి ఓటు హక్కును నిర్ధారించాలి అర్హత ఉన్న ఒక్క ఓటరు పేరు కూడా అన్యాయంగాతొలగించకుండా, తొలగించబడిన అర్హులైన ఓటర్ల పేర్లను పరిశీలించి పునరుద్ధరించేలా పారదర్శకమైన విధానం అమలు చేయాలి. కలెక్టర్ అందుబాటులో లేకపోవడంతో ఎస్ ఐ ఆర్ ప్రక్రియకు సంబంధించిన పలు అంశాలతో కూడిన వినతిపత్రాన్ని ఆర్డీవో కి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ అయితే ప్రకాష్ రెడ్డి జిల్లా గ్రంధాలయ చైర్మన్ కోట రాజాబాబు పట్టణ అధ్యక్షుడు దాట్ల శ్రీనివాస్, మాజీ పట్టణ అధ్యక్షుడు దేవన్, మున్సిపల్ వైర్మన్ బుర్ర కొమురయ్య వైస్ చైర్మన్ అంబాల శీను పిసిసి మెంబర్ చల్లూరు మధు మండల అధ్యక్షులు రామినేని రవీందర్, భాస్కరరావు పున్నం రవి , ఓం ప్రకాష్ అనిల్ కృష్ణారెడ్డి, జంగిటి



శ్రీనివాస్, జాడి రాజయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు సుందర్ వెంకీ యాదవ్, పరమేశ్వరి, లక్ష్మి ముత్యాల రాజయ్య, పంతకాని సమ్మయ్య ప్రేమ్ కుమార్, అంగజాల అశోక్, దొంతుల శీను కౌన్సిలర్లు స్వామి సహదేవ్ అరుణ్ రావు బౌద్ధ రాజేష్ శ్రీనివాస్ శారద చల్ల రేణుక ఆఫీస్ హైమద్ ఎన్ ఎస్ యు ఐ నాయకులు సురేష్ రాజు నాగరాజు విజయభాస్కర్ అఖిల్ సాయి రత్నాకర్ యూత్ కాంగ్రెస్ నాయకులు పృద్వి చరణ్ శివ సేవాదళ్ నాయకుడు ఏకు రవి మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి జ్యోతి రెడ్డి కోమల పుష్పఓటు మా హక్కు ప్రజాస్వామ్యం మా బాధ్యత! ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించాలి

యూపీ లెవెల్ హిందీ కాంప్లెక్స్ మీటింగ్ జడ్పీహెచ్ఎస్ నడిగూడెం

నడిగూడెం, సెప్టెంబర్ 28. మీడియా టుడే:



ఈరోజు జడ్పీహెచ్ఎస్ నడిగూడెం పాఠశాలలో యూపీ లెవెల్ హిందీ కాంప్లెక్స్ సమావేశము జరిగింది. ఈ సమావేశానికి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు ఆర్ శ్రీదేవి అధ్యక్షత వహించి పాఠశాలలో హిందీ బోధన గురించి తెలుసుకొని సూచనలు చేశారు. ఎండి మౌలానా మరియు ఎస్.కె రంజాన్ బేగం ఆర్పీలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వనం సత్యనారాయణ మాట్లాడుతూ పాఠశాలల్లో హిందీ ఉపాధ్యాయులు అందరూ పాఠశాల విద్యార్థుల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు . ఈ సమావేశంలో ఉపాధ్యాయులు తీసుకుని వచ్చిన టిఎల్ఎం ను కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు మరియు ఎంఈఓ సమక్షంలో ప్రదర్శించడం జరిగింది. ఉపాధ్యాయులు పిల్లలకు ఉపయోగపడే టి ఎల్ ఎం ను చాలా అద్భుతంగా తయారు చేశారు.ఇదే కాంప్లెక్స్ సమావేశంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని సన్మానం పొందిన హిందీ ఉపాధ్యాయులు సాజిదా , నిర్మల , పర్వీన్ మరియు రాజశేఖర్ కాంప్లెక్స్ సమావేశంలో సన్మానించడం జరిగినది.ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు మరియు సిఆర్పిలు పాల్గొన్నారు.

విబిజి రాంజీ ఉపాధి పనులపై ప్రణాళికలు సిద్ధం చేయాలి : ఎంపీడీవో మల్సూర్ నాయక్

నడిగూడెం, సెప్టెంబర్ 28. మీడియా టుడే:



మండలంలోని అన్ని గ్రామాల్లో 2026 – 27 ఆర్థిక సంవత్సరానికి చేపట్టబోయే వి.బి జీ రాంజీ ఉపాధి హామీ పనులపై గ్రామాల్లో ప్రణాళికలు సిద్ధం చేయాలని ఎంపీడీవో మల్సూర్ నాయక్ కోరారు.సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో వి. బి. జి రాంజీ ఉపాధి హామీ పనులపై సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులకు నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడుతూ అన్నారు. 374 రకాల పనులను వి బి జి రాంజీ ఉపాధి హామీ ద్వారా చేపట్టవచ్చని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచులు దున్నా శ్రీనివాస్, కంభంపాటి సరిత చైతన్య, నరసింహారావు,విమలపంగు సరోజినీ రంగయ్య,పాటిబండ్ల రుక్మిణి వెంకటేశ్వర్లు,ఏపీఓ శ్రీనివాసరావు,ఈసీ శ్రీనివాస్,నడిగూడెం పంచాయతీ యలక ఉమారాణి,వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు,టి ఏ లు,ఫీల్డ్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు.

ఎన్నికల సంఘం తీరుపై రాజేష్ ముదిరాజ్ గళం

మేడ్చల్‌లో కాంగ్రెస్ భారీ నిరసన ర్యాలీ

ఎస్ఐఆర్ ప్రక్రియలో అక్రమాలపై విచారణకు డిమాండ్

మీడియా టుడే, మేడ్చల్, సెప్టెంబర్ 28:



ఎన్నికల సంఘం తీరుకు, ఎస్ఐఆర్ ప్రక్రియలో అక్రమాలు జరిగా యన్న ఆరోపణలకు నిరసనగా మేడ్చల్‌లో కాంగ్రెస్ ఆధ్వర్య ంలో భారీ ర్యాలీ నిర్వహి ంచారు. మేడ్చల్ చెక్‌పోస్ట్‌లోని మైఎస్సార్ విగ్రహం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ సాగింది.ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డితో కలిసి చిలుకానగర్ డివిజన్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ములకలపల్లి రాజేష్ ముదిరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఏకపక్షంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో జరిగినట్లు ఆరోపిస్తున్న అక్రమాలపై విచారణ జరిపి ఓటర్ల హక్కులను కాపాడాలని డిమాండ్ చేశారు.

పర్యాటక దినోత్సవ పోటీలలో జిల్లా ద్వితీయ బహుమతి సాధించిన క్రిష్ణవేణి విద్యార్థులు

యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,సెప్టెంబర్ 28:రామన్నపేట,ప్రతినిధి



ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలో యువ టూరిజం క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ పోటీలలో మండల కేంద్రంలోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ జిల్లా ద్వితీయ బహుమతి సాధించినట్లు పాఠశాల కరెస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి తెలిపారు. పాఠశాల విద్యార్థులు ఎస్.శరణ్ తేజ్,ఎల్.విశ్వ సాయి,ఎస్ శ్రీకారుణ్య, తస్లీం ఖానం,ఈ.శ్రీవిద్య తదితరులు జిల్లా పర్యావరణ మరియు టూరిజం శాఖ ఆధ్వర్యంలో జరిగిన పోటీలలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబర్చినట్లు ఆయన తెలిపారు.జిల్లా స్థాయి ద్వితీయ బహుమతి సాధించిన విద్యార్థులను,గైడ్ టీచర్ మురళి ని కరెస్పాండెంట్ తో పాటు ప్రిన్సిపాల్ బి.సురేష్,అకాడమిక్ డైరెక్టర్ జె వి ఎన్ ఎస్ మణి అభినందించారు.

ఆసుపత్రి కార్మికుల హక్కుల కోసం ఐక్య పోరాటం

- రామన్నపేట ఆస్పత్రిలో పారిశుద్ధ్య సిబ్బందికి నూతన కమిటీ

- రేపటి మహాధర్నాను విజయవంతం చేయాలి: పిట్టల లింగయ్య

మీడియా టుడే, సెప్టెంబర్ 28, రామన్నపేట:



ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న పారిశుద్ధ్య, భద్రత, రోగుల సంరక్షణ సిబ్బంది హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలని పిట్టల లింగయ్య పిలుపునిచ్చారు. ఉద్యోగ భద్రత, కనీస వేతనాలు, భవిష్యనిధి, బీమా, సెలవులు తదితర చట్టబద్ధ ప్రయోజనాలు కల్పించాలని కోరారు. రేపటి మహాధర్నాలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.ఇదిలా ఉండగా, తెలంగాణ పారిశుద్ధ్య, వైద్య సేవల కార్మికుల సంఘం ఆధ్వర్యంలో రామన్నపేట ప్రభుత్వ ప్రాంతీయ ఆస్పత్రిలో నూతన కమిటీని ఏర్పాటు చేశారు. అధ్యక్షురాలిగా మేడి ఎల్లమ్మ, ప్రధాన కార్యదర్శిగా మేకల శేఖర్, ఉపాధ్యక్షురాలిగా కొమ్ము యాదమ్మ, కోశాధికారిగా గాదే యాదమ్మను నియమించారు. సిబ్బంది సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని కమిటీ సభ్యులు తెలిపారు.

బృందావన్ కాలనీలో మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు పాదయాత్ర

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 28 (మీడియా టుడే ప్రతినిధి)



కూకట్‌పల్లి లోని హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని బృందావన్ కాలనీలో కాలనీవాసుల పిలుపు మేరకు మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా కాలనీలోని సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాలనీలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ లైన్‌కు సంబంధించిన సమస్యల కారణంగా తరచూ కాలనీవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం అవసరమైన ప్రాంతాల్లో కొత్త డ్రైనేజీ లైన్ ఏర్పాటు చేయాలని కాలనీవాసులు కోరినట్లు చెప్పారు.అలాగే కాలనీలో కొన్ని ఇళ్లు దిగువ స్థాయిలో ఉన్నందున వారికి ఇబ్బందులు తలెత్తకుండా డ్రైనేజీ లెవెల్స్‌ను సక్రమంగా ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమస్యను శాసనసభ్యులు ఆరెకపూడి గాంధీ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని కాలనీవాసులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బృందావన్ కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా -సిఎంఓ అధికారులతో కలెక్టర్, సిపి సమీక్ష



కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే , సెప్టెంబర్ 28 :

కరీంనగర్ నూతన కలెక్టరేట్ ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి హాజరవుతున్న నేపథ్యంలో అధికారులు తప్పిదాలకు ఆస్కారం లేకుండా సమన్వయంతో విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు. ఈ నెల 30న ముఖ్యమంత్రి కరీంనగర్ జిల్లా పర్యటన నేపథ్యంలో ముఖ్యమంత్రి కార్యాలయ సెక్యూరిటీ అధికారులు, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలంతో కలిసి హెలిప్యాడ్, నూతన కలెక్టరేట్ భవనం, కలెక్టరేట్ పరిసరాలను తనిఖీ చేశారు. సిపి,సీఎమ్ఓ అధికారులతో పర్యటనకు సంబంధించిన పలు విషయాలను చర్చించారు.అనంతరం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. వివిధ శాఖల అధికారులు తమ కేటాయించిన విధులను సమన్వయంతో తూచా తప్పకుండా పాటించాలని ఆదేశించారు.నిర్దిష్ట సమయంలో పనులు పూర్తి చేయాలని,ఎలాంటి తప్పిదాలకు తావు ఇవ్వరాదని తెలిపారు. నిర్లక్ష్యం వహిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ముఖ్యంగా రోడ్లు భవనాలు, అటవీ శాఖ, ఎలక్ట్రిసిటీ, ఎక్సైజ్, పోలీస్, రెవెన్యూ సిబ్బంది అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని అన్నారు.వారికి కేటాయించిన విధులను పూర్తి చేసి సర్టిఫై చేయాలని ఆదేశించారు. సీఎం పర్యటనకు పటిష్ట బందోబస్తు: పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం:సిపి గౌస్ ఆలం మాట్లాడుతూ సీఎం పర్యటన నేపథ్యంలో పటిష్ట బందోబస్తు ఉంటుందని తెలిపారు. హెలిపాడ్, సీఎం కాన్వాయ్, గౌరవ వందనం, సెక్యూరిటీ తదితర అంశాలపై పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. హెలిపాడ్ వద్ద ముఖ్యమంత్రికి స్వాగతం మొదలుకొని తిరిగి హెలికాప్టర్ బయలుదేరే వరకు ప్రతిక్షణం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అధికారులంతా తమకు కేటాయించిన విధులు నిర్వహించాలని, పోలీసు సిబ్బందికి సహకరించాలని కోరారు. ముఖ్యమంత్రి పర్యటన కోసం విధులు కేటాయించిన రోప్ సిబ్బంది, రూట్ ఆఫీసర్లు ప్రముత్తంగా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అవసరమైన చోట భారీ కేడ్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. పార్కింగ్ ఏర్పాట్లను పర్యవేక్షించాలని ట్రాఫిక్ పోలీసులను ఆదేశించారు.సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్, అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీవో షర్మిల, సీఎంఓ ఇంటలిజెన్స్ సెక్యూరిటీ అధికారులు ఎస్పీ రామచందర్ రావు, డిఎస్పి శ్యామ్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మొబైల్ రోబోట్లపై గీతం విద్యార్థులకు శిక్షణ

పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, సెప్టెంబర్ 27 :

రోబోటిక్స్, ఆటోమేషన్ లో అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలపై విద్యార్థులకు ఆచరణాత్మక అవగాహన కల్పించేందుకు, గీతం స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ హైదరాబాదులోని మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం స్వయం ప్రతిపత్తి గల మొబైల్ రోబోట్లపై రెండు రోజుల స్వీయ అనుభవం గడించే కార్యశాలను విజయవంతంగా నిర్వహించింది. ఈ వర్కుషాపులో సుమారు 70 మంది విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు. ముఖాముఖి శిక్షణతో పాటు ఆచరణాత్మక ప్రదర్శనల ద్వారా విలువైన అనుభవాన్ని పొందారు. ఆసక్తికరమైన చర్చలు, ప్రశ్న–జవాబు కార్యక్రమాల ద్వారా, స్వయం ప్రతిపత్తి గల మొబైల్ రోబోటిక్స్ పై తమ అవగాహనను మరింత పెంచుకోవడానికి, అలాగే తమ సాంకేతిక సందేహాలను నివృత్తి చేసుకోవడానికి ఈ కార్యశాలలో పాల్గొనవారికి అవకాశం లభించింది. వేగంగా అభివృద్ధి చెందుతున్న రోబోటిక్స్, ఆటోమేషన్ రంగంలో ఇది విలువైన అంతర్దృష్టులను అందించిందని పేర్కొంటూ, ఇందులో పాల్గొన్నవారు ఈ కార్యశాల యొక్క ఆచరణాత్మక, పరిశ్రమకు సంబంధించిన విధానాన్ని ప్రశంసించారు. ఈ కార్యక్రమం ద్వారా పొందిన జ్ఞానం, నైపుణ్యాలు తమ కెరీర్ అవకాశాలను విస్తృతం చేసుకోవడానికి, ఈ రంగంలో అభివృద్ధి చెందుతున్న అవకాశాలకు అనుగుణంగా తమను తాము సిద్ధం చేసుకోవడానికి సహాయపడతాయని కూడా వారు తెలిపారు. గీతం స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ డైరెక్టర్ ప్రొఫెసర్ రమేష్



వడ్డి, మెకానిక్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ జయప్రకాష్ శ్రీవాస్తవల పర్యవేక్షణలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎ. కిరణ్ కుమార్ ఈ కార్యశాలను సమన్వయం చేశారు.

ఏఐ-ఆధారిత ఫార్మకోవిజిలెన్స్ పై శిక్షణ

ఐఐటీ హైదరాబాదు నిపుణులతో గీతం ఫార్మసీ విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి



పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, సెప్టెంబర్ 27 :

ఫార్మాస్యూటికల్ భద్రత, నియంత్రణ వ్యవహారాలు, నియమపాలనలో కృత్రిమ మేధస్సు (ఏఐ) యొక్క అభివృద్ధి చెందుతున్న అనువర్తనాలపై దృష్టి సారిస్తూ, మేక్ఇంటర్న్, ఇ-సెల్, ఐఐటీ హైదరాబాదు నిపుణులతో గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ విద్యార్థులకు సెప్టెంబర్ 28 నుంచి 30వ తేదీ వరకు మూడు రోజుల ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఫార్మకోవిజిలెన్స్, ఫార్మాస్యూటికల్ క్వాలిటీ సిస్టమ్స్, రెగ్యులేటరీ సైన్స్ రంగాలలో పనిచేసే మహమ్మద్ హషీమ్ ఈ కార్యక్రమంలో ప్రధాన శిక్షకుడిగా వ్యవహరిస్తున్నారు.'ఏఐ-ఆధారిత ఫార్మకోవిజిలెన్స్, వాస్తవ ప్రపంచ ఔషధ భద్రతా విశ్లేషణలు', 'ప్రపంచ నియంత్రణ నిఘా, ఏఐ-ఆధారిత నియమపాలన' అనే రెండు కీలక అంశాలపై విద్యార్థులు శిక్షణ పొందుతున్నారు. ఫార్మకోవిజిలెన్స్, వాస్తవ ప్రపంచ ఔషధ భద్రత, నియంత్రిత నిఘా, ఫార్మాస్యూటికల్ నియమపాలనలో ఏఐ, డేటా-ఆధారిత సాంకేతికతల యొక్క అభివృద్ధి చెందుతున్న పాత్రపై విద్యార్థులకు ఆచరణాత్మక అంతర్దృష్టులను అందించడానికి ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. నిపుణులతో నిర్వహించే ఈ శిక్షణ, పరిశ్రమ-ఆధారిత అభ్యాసం ద్వారా, సమకాలీన నియంత్రణ పద్ధతులపై విద్యార్థుల అవగాహనను పెంపొందించడం, వేగంగా మారుతున్న ఫార్మాస్యూటికల్, ఆరోగ్య సంరక్షణ రంగానికి సంబంధించిన నైపుణ్యాలను వారికి అందించడం ఈ కార్యక్రమం యొక్క లక్ష్యం. విద్యను అభివృద్ధి చెందుతున్న పరిశ్రమ అవసరాలతో అనుసంధానించడానికి, అలాగే ఫార్మాస్యూటికల్ సాంకేతికత, నియంత్రణ వ్యవహారాలు, ఏఐ-ఆధారిత ఆరోగ్య సంరక్షణ పరిష్కారాలలో విద్యార్థులలో భవిష్యత్తుకు సిద్ధంగా ఉండే సామర్థ్యాలను పెంపొందించుకోవడానికి వీలు కల్పిస్తున్నారు. ఈ మూడు రోజుల కార్యక్రమం, ఔషధ భద్రత, ప్రపంచ నియంత్రణ నియమపాలన, భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న ప్రస్తుత పోకడలు, సాంకేతికతలు, ఆచరణాత్మక విధానాలతో మమేకమవ్వడానికి గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ విద్యార్థులకు ఐఐటీ నిపుణులతో ఒక అవకాశాన్ని అందిస్తోంది.

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంత్రి సీతక్క హామీ

అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తాం: మంత్రి సీతక్క



ములుగు జిల్లా సెప్టెంబర్28(మీడియా టుడే)

జర్నలిస్టులు ఏళ్లుగా ఎదుర్కొంటున్న ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క హామీ ఇచ్చారు. అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించేలా కృషి చేస్తానని తెలిపారు.ములుగు నూతన కలెక్టరేట్‌లో సోమవారం ప్రింట్ మీడియా జర్నలిస్టులు మంత్రి సీతక్కను కలిసి తమ సమస్యలను వివరించారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం పనిచేస్తున్న జర్నలిస్టుల సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు.ఇళ్ల స్థలాల కేటాయింపు ప్రక్రియను వేగవంతం చేసి, అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు న్యాయం జరిగేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి సీతక్క హామీ ఇచ్చారు. మంత్రి సానుకూలంగా స్పందించడంతో ఇళ్ల స్థలాల కోసం చాలాకాలంగా ఎదురుచూస్తున్న జర్నలిస్టుల్లో ఆశాభావం వ్యక్తమైంది.ఈ కార్యక్రమంలో ప్రింట్ మీడియా జర్నలిస్టులు బొమ్మన బోయిన పృథ్వీరాజ్, రామిడి కృష్ణారెడ్డి, గండ్రకోట విష్ణు, కొమురయ్య, జాలిగం శ్రీనివాస్, బిక్కనూరి సుమన్, రాజవర్ధన్, శంకర్, గంగాధర్ రెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రమైన పరిసరాలతోనే సీజనల్ వ్యాధుల నియంత్రణ

జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు

ములుగు జిల్లా సెప్టెంబర్28(మీడియా టుడే)



పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా వంటి సీజనల్ వ్యాధుల వ్యాప్తిని సమర్థవంతంగా అరికట్టవచ్చని జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు తెలిపారు.సోమవారం రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మదనపల్లి గ్రామంలో జిల్లా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'స్వచ్ఛతా హి సేవ--2026' కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరిసరాల్లో చెత్తాచెదారం పేరుకుపోవడం, మురుగునీరు నిల్వ ఉండటం వల్ల దోమలు వృద్ధి చెంది సీజనల్ వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా స్వీకరించినప్పుడే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించాలని వైద్యారోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే పరీక్షలు నిర్వహించి బాధితులకు సకాలంలో మెరుగైన చికిత్స అందించాలని స్పష్టం చేశారు. గ్రామాల్లో ఇంటింటి ఆరోగ్య సర్వేను పకడ్బందీగా చేపట్టి వ్యాధుల నియంత్రణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ గోపాల్‌రావు మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల నియంత్రణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. మలేరియా, డెంగ్యూ కేసులు నిర్ధారణైన ప్రాంతాల్లో తక్షణమే ఇంటింటి సర్వే నిర్వహిస్తూ, దోమల నివారణ మందులను పిచికారీ చేస్తున్నట్లు చెప్పారు. వ్యాధిగ్రస్తులను గుర్తించి సకాలంలో చికిత్స అందిస్తున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నాగ అనీష్, మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్ డాక్టర్ దీప్తి, డాక్టర్ తరుణ్, సూపర్‌వైజర్ దేవమ్మ, ఆరోగ్య కార్యకర్తలు రవి, రాజయ్య, కల్పన, దేవి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

లైసెన్స్‌డ్ సర్వేయర్లపై భూయజమానుల ఆరోపణలు

మోకా రిసర్వే నిర్వహించి భూ హద్దులు తేల్చాలని డిమాండ్

మల్లంపల్లి, సెప్టెంబర్ 28 (మీడియా టుడే)



రామచంద్రపురం శివారు-2లోని సెక్టార్-7లో లైసెన్స్‌డ్ సర్వేయర్లు నిర్వహించిన సర్వేలో తమ భూముల వివరాలను సక్రమంగా నమోదు చేయకుండా పలువురికి నోటీసులు జారీ చేశారని భూయజమానులు తిప్పని రవీందర్, బొల్లపల్లి కుమారస్వామి ఆరోపించారు.తమ కుమారుల పేర్లపై 16 ఎకరాల 12 గుంటల భూమికి పట్టాలు ఉన్నాయని, పట్టా పాస్‌బుక్కులు, లింక్ డాక్యుమెంట్లు తమ వద్ద ఉన్నాయని తెలిపారు. సంబంధిత పత్రాలను పరిశీలించకుండానే సర్వే చేయడంతో వివాదం ఏర్పడిందన్నారు.అధికారులు సమగ్ర విచారణ చేపట్టి, క్షేత్రస్థాయిలో మోకా రిసర్వే నిర్వహించి భూమి హద్దులను నిర్ధారించాలని, అన్ని పత్రాలు, రెవెన్యూ రికార్డులను పరిశీలించి న్యాయం చేయాలని వారు కోరారు.

వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళికపై శిక్షణ

గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా పనులు చేపట్టాలి

ఖానాపూర్ మండలం సెప్టెంబర్ 28,మీడియా టుడే .



వరంగల్ జిల్లా ఖానాపూర్ మండల కార్యాలయంలో సోమవారం వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళికపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది హాజరయ్యారు.ఈ సందర్భంగా గ్రామాల సమగ్ర అభివృద్ధికి చేపట్టాల్సిన జలశిరి పనులు, అలాగే వీబీ గ్రామీణ ఉపాధి పథకం కింద ప్రతిపాదించాల్సిన 375 రకాల పనులపై సిబ్బంది, ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించారు. గ్రామాల్లోని అవసరాలను గుర్తించి, వాటికి అనుగుణంగా అభివృద్ధి పనులను ప్రాధాన్యతా క్రమంలో ఎంపిక చేసి గ్రామ పంచాయతీ ప్రణాళికలో పొందుపరచాలని సూచించారు.గ్రామాల అభివృద్ధికి అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి గ్రామాల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.అనంతరం సర్పంచులతో కలిసి జలశిరి పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీమతి అద్వైత, ఎంపీఓ, ఏపీఓ, ఈసీ, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జనగామ కలెక్టర్ కార్యాలయం ముట్టడి

చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీనామా చేయాలని డిమాండ్



జనగామ జిల్లా మీడియా టుడే సెప్టెంబర్28:

జనగామ జిల్లా కేంద్రంలోని డీసీసీ కార్యాలయం వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తలు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి, పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం జనగామ చౌరస్తా నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నినాదాలు చేస్తూ కలెక్టర్ కార్యాలయం వద్ద చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్వర్ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు.అనంతరం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కి ఎమ్మెల్యే కడియం శ్రీహరి , నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి , జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు లకవత్ ధన్వంతి, లక్ష్మీనారాయణ తో కలిసి పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి మాట్లాడుతూ, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ఆందోళన కార్యక్రమాల్లో భాగంగానే జనగామ కలెక్టర్ కార్యాలయం ముట్టడించారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని డిమాండ్ చేస్తూ ఈ నిరసన చేపట్టినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, నియోజకవర్గ ఇంచార్జులు, గ్రంథాలయ చైర్మన్లు, మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, ఏఎంసీ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, బ్లాక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, సర్పంచులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, యువజన నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

రెవెన్యూ అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్ జి.



ములుగు జిల్లా సెప్టెంబర్28(మీడియా టుడే)

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు సమర్పించిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యతనిస్తూ, సమస్యలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్ జి సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్ జి, అదనపు కలెక్టర్ సంపత్ రావుతో కలిసి ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు.ప్రజావాణిలో మొత్తం 24 దరఖాస్తులు అందగా, వాటిలో భూ సమస్యలకు సంబంధించినవి 15, ఇందిరమ్మ ఇండ్లకు 3, ఉద్యోగాలకు సంబంధించినవి 4, ఇతర సమస్యలకు సంబంధించినవి 2 ఉన్నాయి.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రెవెన్యూ మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత శాఖల అధికారులకు పంపించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి అర్హత ఆధారంగా సమస్యలను పరిష్కరించాలని, దరఖాస్తుల పరిష్కారంలో నిర్లక్ష్యానికి తావివ్వొద్దని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డీఆర్వో రవికుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

భగత్‌సింగ్ స్ఫూర్తితో యువత ఉద్యమించాలి



గీసుకొండ మండలం సెప్టెంబర్ 28,మీడియా టుడే.

దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన విప్లవ వీరుడు భగత్‌సింగ్ ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని ఎంసీపీఐయూ కేంద్ర కమిటీ సభ్యుడు గోనె కుమారస్వామి, యువజన సంఘం అధ్యక్షుడు మంద రవి అన్నారు. భగత్‌సింగ్ జయంతి సందర్భంగా వరంగల్ జిల్లా గీసుకొండ మండలం ఓంకార్‌నగర్‌లో సోమవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశానికి స్వాతంత్ర్యం కోసం భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ చేసిన పోరాటం చరిత్రలో చిరస్మరణీయమన్నారు. చిన్న వయసులోనే బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడి, ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి కృషి చేశారని తెలిపారు. భగత్‌సింగ్ త్యాగం యువతలో విప్లవ స్ఫూర్తిని రగిలించిందన్నారు.స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడిచినా పేదరికం, నిరుద్యోగం, రైతులు, వ్యవసాయ కూలీల సమస్యలు, విద్య, వైద్యం, మహిళల భద్రత తదితర సమస్యలు కొనసాగుతున్నాయని వారు పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం యువత సంఘటితంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. భగత్‌సింగ్ చూపిన స్ఫూర్తితో ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణకు కృషి చేయాలని కోరారు.కార్యక్రమంలో మండల కార్యదర్శి కనకం సంధ్య, సహాయ కార్యదర్శి గూడ సురేష్, మండల కమిటీ సభ్యులు జిట్టి రాజు, రేణుక, కోర కుమారస్వామి, సారన్న, ఖలీల్, కవిత, శాంతమ్మ, వెంకటమ్మ, రాజన్న, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పెంటారెడ్డి కాలనీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా గణేష్ ఉత్సవాలు

- లడ్డూ ప్రసాదం రూ.2.81 లక్షలకు తీగల జీవన్‌రావు--ప్రజ్వల దంపతులకు

- పంచ, కండువాలు రూ.82 వేలకు అజయ్--మమత దంపతుల సొంతం





మీడియా టుడే, సెప్టెంబర్ 28,బోడుప్పల్

పెంటారెడ్డి కాలనీ గణేష్ ఉత్సవ కమిటీ చైర్మన్ తలారి మధు సురేంద్రనాయుడు ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన వేలంపాటలో భక్తులు గణేశుడి ప్రసాదాలను దక్కించుకున్నారు.గణేశుడి లడ్డూ ప్రసాదాన్ని తీగల జీవన్‌రావు--ప్రజ్వల దంపతులు రూ.2,81,000కు దక్కించుకున్నారు. స్వామివారి పంచ, కండువాలను అజయ్--మమత దంపతులు రూ.82,000కు సొంతం చేసుకున్నారు. వేలంలో విజేతలను ఉత్సవ కమిటీ సభ్యులు అభినందించారు.అనంతరం గణేశుడి శోభాయాత్రను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కనకయ్య, వైస్‌చైర్మన్ సురేష్, రామకృష్ణరాజు, సంపత్‌రెడ్డి, టీవీఎస్ఎస్ ప్రసాద్, నవీన్, గిరి, అరుణ్‌తో పాటు కాలనీవాసులు పాల్గొన్నారు.

ఘనంగా భగత్ సింగ్ జయంతి వేడుకలు



జగిత్యాల మీడియా టుడే– సెప్టెంబర్ 28

భగత్ సింగ్ జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని భగత్ సింగ్ చౌరస్తా వద్ద గల ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.. ఈ సందర్భంగా పట్టణ బిజెపి అధ్యక్షులు కాశెట్టి తిరుపతి మాట్లాడుతూ భగత్ సింగ్ దేశ స్వాతంత్రం కోసం తన ప్రాణాన్ని తృణ ప్రాయంగా త్యాగం చేశారని ఆయన సేవలు మరువలేనివి.. భావితరాలకు ఉజ్వల భవిష్యత్తు అందించాలని సంకల్పంతో చిన్న వయసులోనే ఉరికంబాన్ని ముద్దాడిన భగత్ సింగ్ ఆదర్శంగా తీసుకొని దేశ అభివృద్ధికి యువత తమవంతు పాత్ర పోషించాలని అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ లో లీడర్ వేముల శ్రీనివాస్, ఆముద రాజు, సిరిపురం శ్రీనివాస్, గట్టుపల్లి జ్ఞానేశ్వర్, పవన్ సింగ్, నరేష్, శివ తదితరులు పాల్గొన్నారు

నేడుఅనాసాగరంగ్రామంలో జరిగేఉచితకంటి వైద్యశిబిరాన్ని సద్వినియోగంచేసుకోండి

అఖిల ఆస్పటల్ కోఆర్డినేటర్ వరప్రసాద్

నేలకొండపల్లి సెప్టెంబర్ 28 మీడియా టుడే ప్రతినిధి

నేలకొండపల్లి మండల పరిధిలోని అనాసాగరం గ్రామంలో ఖమ్మం పట్టణంలోని ప్రముఖ కంటి వైద్యశాల.అఖిల కంటి హాస్పిటల్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత కంటి వైద్యపరీక్షలునిర్వహించనున్నట్లు హాస్పటల్ కోఆర్డినేటర్ వరప్రసాద్.సోమవారం సాయంత్రం మీడియా టుడే ప్రతినిధితో మాట్లాడుతూ చెప్పారు. మంగళవారం ఉదయం ఎనిమిది గంటల 30 నిమిషాలకుస్థానికగ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో ఈ శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు.ఉచితంగా కంటిపరీక్షలునిర్వహించిఅవసరమైన వారికి కళ్ళజోళ్ళు కూడాఇవ్వడం జరుగుతుందని 50% డిస్కౌంట్ తో పాటు మెల్లకన్ను కొయ్యకండ రెటీనా ఆపరేషన్లు ఉచితంగా ఖమ్మం లోనిఅఖిలకంటిఆసుపత్రిలోచేయనున్నట్లు వరప్రసాద్ చెప్పారు.ఈ అవకాశాన్ని ప్రజలందరూసద్వినియోగంచేసుకోవాల్సిందిగా ఆయన కోరారు.00

రామన్నపేటలో మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమం

యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే
,సెప్టెంబర్ 28: రామన్నపేట,ప్రతినిధి

రామన్నపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం (28.09.2026) మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు.ఎంపీడీఓ ఏ.రాములు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి మండలంలోని వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు.మండల ప్రజావాణి నోడల్ అధికారి అయిన ఎంపీడీఓ విడుదల చేసిన హాజరు జాబితా ప్రకారం మొత్తం 31 మంది అధికారులకు గాను 22 మంది హాజరయ్యారు.హాజరైన వారిలో ఎంపీడీఓ ఏ.రాములు, తహసీల్దార్ సి.లాల్ బహదూర్,ఎంపీఓ ఎండీ రఫీ, ఏఓ శ్రీనివాస్ గౌడ్, ఏఈ ఆర్డబ్ల్యూఎస్ ఆశిష్ రాఘవ,మెడికల్ ఆఫీసర్ ఎం.బేబీ శాలిని,వెటర్నరీ అసిస్టెంట్ డా.కె.జ్యోత్స్న, ఎస్ఐ ఆఫ్ పోలీస్ జి.సతీష్ మినహా, అంగన్వాడీ సూపర్వైజర్లు, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్,ఫైర్ డిపార్ట్మెంట్, ఎక్సైజ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.గైర్హాజరైన అధికారుల వివరాలను ఎంపీడీఓ జిల్లా అధికారులకు నివేదించారు.అందులో అడిషనల్ ఛార్జ్ ఏఈ(పీఆర్) సందీప్ రెడ్డి వలిగొండ ఎంపీపీ కార్యక్రమానికి హాజరైనట్లు,హౌసింగ్ ఏఈఈ కె.సురేష్ సెలవులో ఉన్నట్లు పేర్కొన్నారు.అలాగే ఎస్టేట్ఓ జి.సతీష్ కూడా గైర్హాజరైనట్లు నివేదికలో తెలిపారు.6 ఫిర్యాదులు స్వీకరణ:ప్రజావాణిలో మొత్తం 6 దరఖాస్తులు స్వీకరించినట్లు అధికారులు తెలిపారు. అందులో తహసీల్దార్ కు 4, ఇరిగేషన్ శాఖ ఏఈఈ సుచరితకు 1, డీఎం నల్గొండకు సంబంధించిన 1 దరఖాస్తు పచ్చినట్లు అప్లికేషన్ స్టేటస్ రిపోర్ట్ లో పేర్కొన్నారు.ఈ కార్యక్రమం ప్రశాంతంగా ముగిసిందని ఎంపీడీఓ ఏ.రాములు తెలిపారు.



నిబంధనలు బేఖాతర్.. డీజేలపై కేసులు!

బీరంగూడలో మూడు డీజే వాహనాలు, భారీ డిజిటల్ స్క్రీన్లు- అధిక శబ్దంపై పోలీసుల చర్య

అమీన్‌పూర్, సెప్టెంబర్ 28 (మీడియా టుడే)



వినాయక నిమజ్జనం సందర్భంగా బీరంగూడలో డీజేలు, భారీ డిజిటల్ స్క్రీన్ల ఏర్పాటుకు సంబంధించి అనుమతుల నిబంధనల ఉల్లంఘనపై అమీన్‌పూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. బీరంగూడ ప్రభుత్వ పాఠశాల సమీపంలోని నందారం నరసింహ గౌడ్ ఇంటి వద్ద మూడు డీజే వాహనాలతో సౌండ్ సిస్టమ్, భారీ డిజిటల్ స్క్రీన్లు ఏర్పాటు చేసినట్లు పోలీసులు గుర్తించారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సెప్టెంబర్ 27 సాయంత్రం 5 గంటల నుంచి 28వ తేదీ తెల్లవారుజామున 3.30 గంటల వరకు డీజేలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ ఏర్పాట్లకు సంబంధించిన అనుమతులను పోలీసులు పరిశీలించారు. అధిక శబ్దంతో సౌండ్ సిస్టమ్ వినియోగించడం, రోడ్డుపై భారీ డిజిటల్ స్క్రీన్లు ఏర్పాటు చేయడం వల్ల ప్రజలకు ఇబ్బందులు, వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగినట్లు పోలీసులు పేర్కొన్నారు .పెట్రోలింగ్‌లో ఉన్న అమీన్‌పూర్ పోలీసు సిబ్బంది ఈ ఏర్పాట్లను గుర్తించిన అనంతరం మూడు డీజే వాహనాలను, వాటి యజమానులు, సంబంధిత డీజే ఆపరేటర్లను పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. అనంతరం నిబంధనల మేరకు తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు.డీజే వాహనాల వివరాలు:ఝా 39 ఎ 7569 -- యజమాని ఇస్సాక్‌ఝా 12 ఎ 0661 -- యజమాని స్యామ్సన్‌ఝా 12 జుజీ 6440 -- యజమాని విజయ్‌ఈ ఘటనకు సంబంధించి నందారం నరసింహ గౌడ్, సంబంధిత డీజే వాహనాల యజమానులు, డీజే ఆపరేటర్లపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు అమీన్‌పూర్ పోలీసులు తెలిపారు

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నిర్మల్ జిల్లా శాఖ మేనేజింగ్ కమిటీ

ఎన్నికలు ప్రశాంతంగా పూర్తి- చైర్మన్‌గా గొజ్జ జనార్ధన్ ఎన్నిక



నిర్మల్ జిల్లా: (మీడియా టుడే) సెప్టెంబర్ 28, 2026

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నిర్మల్ జిల్లా శాఖ మేనేజింగ్ కమిటీ ఎన్నికలు సోమవారం నిర్మల్‌లో ప్రశాంత వాతావరణంలో నిర్వహించారు. మొత్తం 15 మంది సభ్యులు పూర్తి కోరంతో ఎన్నికల ప్రక్రియలో పాల్గొన్నారు.చైర్మన్ పదవికి యాటకారి సాయన్న, గొజ్జ జనార్దన్ పోటీ చేయగా, అత్యధిక మెజార్టీతో గొజ్జ జనార్దన్ చైర్మన్‌గా ఎన్నికయ్యారు. ఎంసీ లింగన్న వైస్ చైర్మన్‌గా, అల్లాడి రవి ట్రెజరర్‌గా ఎన్నికయ్యారు. స్టేట్ మేనేజింగ్ కమిటీ సభ్యుడిగా సామనపల్లి రాఘవులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ మేరకు ఎన్నికల అధికారి, జిల్లా కో-ఆపరేటివ్ అధికారి కె. సత్యనారాయణ తెలిపారు.ఎన్నికల ప్రక్రియను సహాయ ఎన్నికల అధికారి శరత్ బాబు, సహాయకులు సాయందర్, సిబ్బందితో సమన్వయంతో నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ఎన్నికల ప్రక్రియ సజావుగా, శాంతియుతంగా పూర్తయింది.ఎన్నికైన నూతన మేనేజింగ్ కమిటీ సభ్యులకు పలువురు అభినందనలు తెలిపారు.

రాష్ట్రస్థాయిలో డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రతిభ


యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,సెప్టెంబర్ 28:రామన్నపేట,ప్రతినిధి



ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రస్థాయిలో డిగ్రీ కళాశాలల విద్యార్థులకు నిర్వహించిన రీల్ మేకింగ్ పోటీలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి బహుమతుల్ని సాధించారు. బీఎస్సీ ఫైనల్ ఇయర్ చదువుతున్న పి.భానుశ్రీ , బి .ఏ. ద్వితీయ సంవత్సరం చదువుతున్న వి.చందు రాష్ట్ర పర్యాటక శాఖామంత్రి జూపల్లి కృష్ణారావు చేతుల మీదుగా బహుమతుల్ని అందుకున్నారు.ఈ సందర్భంగా కళాశాల ప్రధానాచార్యులు ఆచార్య రాహత్ ఖానం విద్యార్థుల్ని అభినందిస్తూ హైదరాబాదులోని శిల్పకళారామంలో జరిగిన కార్యక్రమంలో తమ విద్యార్థులు పర్యాటక శాఖామంత్రి చేతుల మీదుగా బహుమతుల్ని అందుకోవడం కళాశాలకు మాత్రమే కాకుండా జిల్లాకే గర్వకారణమని అన్నారు. కళాశాల యువ టూరిజం క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్ డి. కిషన్ మాట్లాడుతూ రీల్ మేకింగ్ లో కళాశాల స్థాయిలో ప్రతిభ కనబరిచి అటు పిమ్మట రాష్ట్రస్థాయిలో అత్యధిక ప్రతిభ కనబరిచినందున విద్యార్థులు బహుమతుల్ని అందుకోవడం జరిగిందని తెలియజేశారు.ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు, కార్యాలయ సిబ్బంది,విద్యార్థులు విజేతలను అభినందించారు.

డీజేలు మద్యానికి కాదు పిల్లల చదువుకు ఖర్చు చేయాలి

ఖైంసా సెప్టెంబర్ 28 మీడియా టుడే జిల్లా ప్రతినిధి



ప్రస్తుత కాలంలో పిల్లలకు విద్య ఎంతో అవసరమని, డీజేలు, మద్యం, సినిమాలపై అనవసరంగా ఖర్చు చేయకుండా అదే డబ్బును పిల్లల చదువుకు వినియోగించాలని ఖైంసా పట్టణం పూలేనగర్‌కు చెందిన ఉపాసన సదుకులు ఆనంద్ రావు శానే అన్నారు.చిన్న వయసులోనే కొందరు యువత మద్యానికి అలవాటు పడుతూ, చదువుపై శ్రద్ధ కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పండుగలు, వేడుకల పేరుతో డీజేలకు లక్షల రూపాయలు ఖర్చు చేస్తూ జీవితాలను నాశనం చేసుకోవడం సరికాదన్నారు. అంతేకాకుండా తల్లిదండ్రులను గౌరవించకుండా మాట్లాడే పరిస్థితులు ఏర్పడటం ఆందోళన కలిగించే విషయమన్నారు.చదువుకు ఖర్చు చేస్తే భవిష్యత్తు మారుతుందిమద్యం, డీజేలకు ఖర్చు చేసే డబ్బును విద్య కోసం వెచ్చిస్తే ఎంతోమంది పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపవచ్చన్నారు. ఆర్థిక స్థోమత లేక అనేక నిరుపేద కుటుంబాల పిల్లలు ఉన్నత విద్యను కొనసాగించలేకపోతున్నారని తెలిపారు. అలాంటి విద్యార్థులకు ఉచితంగా కోచింగ్ సదుపాయాలు కల్పిస్తే వారు డాక్టర్లు, ఇంజినీర్లు, పోలీసులు, ఉపాధ్యాయులు, ఐపీఎస్ అధికారులు వంటి ఉన్నత స్థాయి ఉద్యోగాలు సాధించే అవకాశం ఉంటుందన్నారు.ఒక విద్యార్థికి చదువులో చేయూతనిస్తే అది కేవలం ఒక కుటుంబానికే కాకుండా సమాజానికే మేలు చేసినట్లవుతుందని పేర్కొన్నారు. ఉద్యోగం సాధించిన వారు తాము ఎదుర్కొన్న కష్టాలను గుర్తు చేసుకుని, భవిష్యత్తులో మరో నిరుపేద విద్యార్థికి చేయూత అందించాలనే ఆలోచన కలిగేలా సమాజం ప్రోత్సహించాలన్నారు.దేశ అభివృద్ధికి విద్యే పునాదియువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి విద్య, నైపుణ్యాలపై దృష్టి సారించాలని ఆనంద్ రావు శానే సూచించారు. ప్రతి కుటుంబం తమ పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని విద్యకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. దేశ అభివృద్ధికి విద్య ఎంతో అవసరమని, చదువుకున్న యువతే సమాజాన్ని ముందుకు నడిపించగలదని అన్నారు.

జాతీయ స్థాయి కరాటేలో తొర్రూరు విద్యార్థికి రెండు స్వర్ణాలు

ముంబయిలో నిర్వహించిన 37వ ఆల్ ఇండియా పోటీలు...

కాటాస్, స్పారింగ్ విభాగాల్లో విష్ణేశ్ యాదవ్ ప్రతిభ...

పతకాలు సాధించడంపై సర్వత్రా ప్రశంసలు.



తొర్రూర్,సెప్టెంబర్ 28(మీడియా టుడే)

మహారాష్ట్ర రాజధాని ముంబైలో జరిగిన 37వ ఆల్ ఇండియా కరాటే చాంపియన్‌షిప్‌లో తొర్రూరు మండలానికి చెందిన విద్యార్థి అద్భుత ప్రతిభ కనబరిచి రెండు బంగారు పతకాలతో మెరిశాడు. 'వరల్డ్ ఫునాకోషి శోతోకాన్ కరాటే ఆర్గనైజేషన్' ఆధ్వర్యంలో కెన్యా, శ్రీలంక, నేపాల్, దక్షిణాఫ్రికా దేశాల సంయుక్త భాగస్వామ్యంతో ముంబై (ములుండ్ వెస్ట్) లోని ప్రియదర్శిని స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఈ పోటీలు ఘనంగా జరిగాయి.ఈ పోటీల్లో అండర్-12 బాలుర ఆరెంజ్ కేటగిరీలో తొర్రూరు మండలం ఫతేపురం గ్రామానికి చెందిన గట్టిగొర్ల సోమలింగం కుమారుడు విష్ణేశ్ యాదవ్ పాల్గొన్నాడు. పోటీల్లో భాగంగా 'కాటాస్', 'స్పారింగ్' రెండు విభాగాల్లోనూ ప్రత్యర్థులపై పైచేయి సాధించి, ప్రథమ స్థానాల్లో నిలిచి రెండు బంగారు పతకాలను ముద్దాడాడు.విష్ణేశ్ ప్రస్తుతం తొర్రూరులోని సెయింట్ పాల్స్ స్కూల్‌లో 7వ తరగతి చదువుతున్నాడు. గత మూడేళ్లుగా తొర్రూరుకు చెందిన ప్రముఖ కరాటే మాస్టర్ సోమ శ్రీధర్ వద్ద శిక్షణ తీసుకుంటున్నాడు. జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో సత్తా చాటి రెండు బంగారు పతకాలు సాధించిన విష్ణేశ్‌ను మాస్టర్ సోమ శ్రీధర్, పాఠశాల యాజమాన్యం, ఫతేపురం గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేకంగా అభినందించారు.

గరిడేపల్లిలో నూతన బస్ స్టాండ్, పోలీస్ స్టేషన్ నిర్మించాలి

- కలెక్టర్, ఎస్పీ, ఆర్టీసీ డిపో మేనేజర్లకు ప్రజా సంఘాల వినతి



గరిడేపల్లి ?:సెప్టెంబర్ 28: మీడియా టుడే:

రిడేపల్లి మండల కేంద్రంలో ఇరవై ఆరు సంవత్సరాలుగా వాడుకలో లేక శిథిలావస్థకు చేరిన నూతన బస్ స్టాండ్ సమస్య పరిష్కారం కోసం సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కి, జిల్లా ఎస్పీ కి, ఆర్టీసీ డిపో మేనేజర్ కి ప్రజా సంఘాలు, గరిడేపల్లి యువజన సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.?ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు, జై భీమ్ కమిటీ అధ్యక్షులు కొత్తపల్లి రవి మాట్లాడుతూ... గరిడేపల్లి బస్ స్టాండ్ సమస్య చాలా కాలంగా ఉందని, దీనిపై అన్ని విధాలుగా పోరాడుతున్నామని తెలిపారు. ఇరవై ఆరు సంవత్సరాలుగా వాడుకలో లేక శిథిలమైన నూతన బస్ స్టాండ్ ను బస్ స్టాండ్ కేంద్రంలోకి మార్చాలని డిమాండ్ చేశారు. అలాగే, ప్రస్తుతం బస్ స్టాండ్ లో ఉన్న పోలీస్ స్టేషన్ కు యాభై సంవత్సరాలు పూర్తికావడంతో అది కూడా శిథిలావస్థకు చేరిందని పేర్కొన్నారు.?ఈ రెండింటినీ మార్పు చేసి, పోలీస్ స్టేషన్ స్థలంలో అత్యాధునిక వసతులతో నూతన బస్ స్టాండ్ ను, బస్ స్టాండ్ స్థలంలో నూతన పోలీస్ స్టేషన్ ను నిర్మించాలని కోరారు. ఇప్పటికే అఖిలపక్షం ఆధ్వర్యంలో బస్ స్టాండ్ లో నిరసన తెలిపామని, మండల పరిషత్ అభివృద్ధి అధికారికి వినతి పత్రం ఇచ్చామని, కమ్యూనిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించామని గుర్తుచేశారు. నిన్న నేరేడుచర్లలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారికి కూడా వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు.?అయినా అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత బస్ స్టాండ్ లో నీడ లేక, తాగునీరు లేక, మరుగుదొడ్లు లేక, ఫ్యాన్లు, కూర్చోవడానికి కుర్చీలు, కరెంటు లేక తీవ్రమైన దుర్వాసన వస్తోందని చెప్పారు. దీనివల్ల రోజూ వందలాది మంది విద్యార్థులు, రైతులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కనీస వసతులు కల్పించకుండా ప్రజలను బలవంతంగా బస్టాండ్ లోకి మళ్లించడం సరైన పద్ధతి కాదని పేర్కొన్నారు. రెండు వైపులా వెళ్లే బస్సులు బస్ స్టాండ్ లోకి వచ్చే విధంగా చూడాలని, తక్షణమే మౌలిక వసతులు కల్పించాలని కలెక్టర్, ఎస్పీ, డిపో మేనేజర్లను కోరారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.?ఈ కార్యక్రమంలో జై భీమ్ కమిటీ ప్రధాన కార్యదర్శి నకిరేకంటి రవి, బచ్చలకూరి నాగార్జున, వట్టెపు మధు, మచ్చ విష్ణు, మచ్చ ఆదాం, ఆలంపల్లి శేఖర్, కొత్తపల్లి పవన్, ప్రజా సంఘాల నాయకులు, యువజన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం 9వ ఆవిర్భావ దినోత్సవం విజయవంతం

లిఉద్యమకారులకు ధన్యవాదాలు తెలిపిన టియుఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు : జోగు అంజయ్యలి

మీడియా టుడే వలిగొండ సెప్టెంబర్ : 28



తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆవిర్భావ దినోత్సవం యాదగిరిగుట్టలోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఫంక్షన్ హాల్ లో ఆదివారం రోజు జరిగిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం 9వ ఆవిర్భావ దినోత్స వేడుకలను విజయవంతం చేసిన ప్రతి తెలంగాణ ఉద్యమకారునికి ధన్యవాదాలు తెలుపుతున్నామని టి యు ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజయ్య ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర సాధన కోసం పోరాటాలు చేసిన ఉద్యమకారులను గుర్తించాలని ఉద్యమకారుల న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని గత తొమ్మిది సంవత్సరాల క్రితం డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉద్యమకారుల ఫోరం ఏర్పడిందని నేటికీ 9 సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకున్నందున ఉద్యమ వందనాలు తెలుపుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారుల పట్ల సానుకూలంగా ఉన్నందున ప్రతి ఉద్యమకారుడు అభినందించాలని ఆయన అన్నారు. తదుపరి కార్యచరణ పై త్వరలో రాష్ట్ర కమిటీ సమావేశమవుతుందని ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజయ్య అన్నారు.

వీరత్వానికి నిలువెత్తు నిదర్శనం భగత్ సింగ్

భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు

బియ్యం గింజలతో భగత్ సింగ్ అద్భుత కళకు శ్రీకారం



గజ్వేల్ సెప్టెంబర్ 28మీడియా టూ డే

భగభగ మండే అగ్నిఖనిక విప్లవ వీరకిశోరం షహీద్ భగత్ సింగ్ జయంతి పురస్కరించుకొని సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక అధ్యక్షులు భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు బియ్యం గింజలను ఉపయోగించి భగత్ సింగ్ అపరూప చిత్రాన్ని చిత్రించి సోమవారం రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 23 ఏళ్ల వయసులో నిండు నూరేళ్ల జీవితాన్ని ఆనందంగా ఉరికంబానికి అంకితం చేసిన మహా దేశభక్తుడు భగత్ సింగ్ అన్నారు. ఆయన జన్మించిన రోజు మనందరికీ పండుగ రోజు అన్నారు.

ప్రజావాణికి 100 ఫిర్యాదులు



నిజామాబాదు సెప్టెంబర్ 28 (మీడియా టుడే ప్రతినిధి):

: ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 100 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ భుజంగరావు, డీఆర్ఓ గీత, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జిల్లా పరిషత్ సీఈఓ సాయాగౌడ్, డీఆర్డీఓ సాయన్న, డీపీఓ శ్రీనివాస్, ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డిలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

జెడ్పిహెచ్ఎస్ తొర్రూరు హైస్కూల్‌లో నిర్వహించిన మాక్ పార్లమెంటరీ

ముఖ్య అతిథిగా పాల్గొన్న తొర్రూరు మున్సిపాలిటీ వైస్ చైర్మన్ సోమ రజినీరాజశేఖర్.

తొర్రూర్,సెప్టెంబర్ 28 (మీడియా టుడే)



జెడ్పిహెచ్ఎస్ తొర్రూరు హైస్కూల్‌లో నిర్వహించిన మాక్ పార్లమెంటరీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తొర్రూరు మున్సిపాలిటీ వైస్ చైర్మన్ సోమ రజినీరాజశేఖర్ హాజరై, విద్యార్థుల మాక్ పార్లమెంట్‌ను వీక్షించి, వారిని ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ, ప్రజాస్వామ్య వ్యవస్థ, పార్లమెంటరీ విధానం, నాయకత్వ బాధ్యతలు మరియు ప్రజా సమస్యలపై చర్చించే విధానంపై విలువైన సూచనలు అందించారు. విద్యార్థులు స్పీకర్, మంత్రులు, సభ్యుల పాత్రలను పోషిస్తూ ప్రశ్నోత్తరాలు, చర్చలు, ప్రజా సమస్యల ప్రస్తావన వంటి అంశాలను ఎంతో ఆత్మవిశ్వాసంతో ప్రదర్శించడం అభినందనీయం అని, ఇలాంటి మాక్ పార్లమెంట్ కార్యక్రమాలు విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం, ప్రజాస్వామ్య విలువలు మరియు సామాజిక బాధ్యతను పెంపొందించేందుకు ఎంతో దోహదపడతాయి అని అన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ భూసాని జయమ్మ ఉప్పలయ్య కూడా పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించడం, వారి భవిష్యత్ లక్ష్యాలకు అండగా నిలవడం, విద్యా రంగ అభివృద్ధికి తోడ్పడటం నా బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు.ఈ కార్యక్రమంలో జెడ్పిహెచ్ఎస్ తొర్రూరు హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థు తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో ప్రజావాణి: 111 అర్జీల స్వీకరణ

-- దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి: కలెక్టర్ మను చౌదరి

-- కలెక్టర్‌కు ప్రత్యేక చిత్రపటాలు బహుకరించిన ఫైన్ ఆర్ట్స్ విద్యార్థులు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మీడియా టుడే, (పన్నాల వివేకానంద రెడ్డి)(సెప్టెంబర్ 28):

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం 'ప్రజావాణి' కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి, అదనపు కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డి, డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా రెవెన్యూ అధికారి పాల్గొని ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితుల నుంచి అధికారులు మొత్తం 111 అర్జీలను స్వీకరించారు. భూ సమస్యలు, పింఛన్లు, ఇళ్ల స్థలాలు, ఇతర వ్యక్తిగత సమస్యలపై ప్రజలు వినతిపత్రాలు అందజేశారు.

కాలపరిమితిలోగా సమస్యలు పరిష్కరించాలి

ఈ సందర్భంగా కలెక్టర్ మను చౌదరి అర్జీదారులతో స్వయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును నిర్దేశిత కాలపరిమితిలోగా పరిష్కరించేలా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు ప్రభుత్వ సేవలను వేగంగా, పారదర్శకంగా అందించడమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు.

కలెక్టర్‌కు కళాఖండాల బహుకరణ:

ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని మల్కాజ్‌గిరిలోని టీజీఎస్‌డబ్ల్యూఆర్ ఫైన్ ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు కలెక్టరేట్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ సృజనాత్మకతతో స్వయంగా గీసిన పలు పెయింటింగ్స్‌ను ప్రదర్శించారు. కలెక్టర్ మను చౌదరి పోర్ట్రెయిట్‌తో పాటు 'రైజింగ్ తెలంగాణ' థీమ్‌తో రూపొందించిన చిత్రాలను కలెక్టర్‌కు అందజేశారు. విద్యార్థుల ప్రతిభను కలెక్టర్ మను చౌదరి, అదనపు కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డిలు అభినందించి, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలి: ప్రజావాణిలో వినతి

ములుగు, సెప్టెంబర్ 28: (మీడియా టుడే)



రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు ఇంటి స్థలాలు కేటాయించాలని కోరుతూ ప్రజావాణి కార్యక్రమంలో వినతిపత్రం అందజేశారు. భూమిలేని పేద కుటుంబాలకు సొంత ఇంటి కల నెరవేర్చేలా అర్హులను గుర్తించి ఇంటి స్థలాలు మంజూరు చేయాలని అధికారులను కోరారు.ప్రభుత్వం చేపడుతున్న ప్రజావాణి కార్యక్రమాన్ని వినియోగించుకుని ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువస్తున్నారని అధికారులు తెలిపారు. అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇంటి స్థలాలు అందేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు పేర్కొంటున్నారు. ములుగు జిల్లా మంగపేట మండలం కమలాపురం గ్రామానికి చెందిన గుడిసేవ కమల పుష్పావతి మరియు రాజ్యలక్ష్మి అలాగే పలువురు ప్రజావాణి అధికారికి ఇంటి స్థలం కోసం దరఖాస్తు ఇవ్వడం జరిగింది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ప్రజావాణిలో నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని వాటితో పాటు ఇందిరమ్మ ఇండ్లు కూడా మంజూరు చేసిన ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇంటి స్థలాలు లేని వారికి ఇంటి స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు వాగ్దానం చేయడం జరిగింది. కమలాపురం గ్రామానికి చెందిన గుడిసేవ కమల పుష్పావతి మండల ప్రజావాణి అధికారులకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. మంగపేట మండలంలో కమల పుష్పావతి లాంటివారు అనేకమైన నిరుపేదలు ఇంటి స్థలాలు లేని వారు ఉన్నారని ప్రజలు పత్రిక ముఖంగా అనడం జరుగుతుంది ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇంటి స్థలాలు లేని వారిని గుర్తించి ఇంటి స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వ అధికారులను ప్రజలు కోరుకుంటున్నారు.

నిరుద్యోగులసమస్యలనుకేంద్ర ప్రభుత్వంవెంటనేపరిష్కరించాలి

అక్టోబర్ 2నజరిగేచలోఢిల్లీ కార్యక్రమాన్నిజయప్రదం చేయండి -డివైఎఫ్ఐ ఖమ్మంజిల్లా కార్యదర్శిబొడ్డు మధు



దేశంలోనినిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను కేంద్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి బొడ్డు మధు డిమాండ్ చేశారు.నిరుద్యోగ సమస్య పరిష్కారం,ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, నియామకప్రక్రియలోపారదర్శకత తదితర డిమాండ్లతో డివైఎఫ్ఐ అల్ ఇండియా కమిటీ ఆధ్వర్యంలోఅక్టోబర్2 వ తేదీన నిర్వహించనున్న చలో ఢిల్లీ కార్యక్రమాని కి యువత పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనిఆయనపిలుపునిచ్చారు.ఈ సందర్భంగా బొడ్డు మధు మాట్లాడుతూ.దేశంలో లక్షలాది మంది యువత ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్నప్పటికీ, తమ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన ఆరోపించారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడంతో పాటు, నియామక పరీక్షలను సకాలంలో నిర్వహించిఫలితాలుప్రకటించాలని ఆయనడిమాండ్ చేశారు.నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను పెంచడం, నియామకాల్లో పారదర్శకత తీసుకురావడం, పరీక్షా వ్యవస్థలో లోపాలను సరిచేయడం వంటి అంశాలను డివైఎఫ్ఐ ప్రధానంగా ప్రస్తావిస్తోంది. డివైఎఫ్ఐ జాతీయ స్థాయిలో అక్టోబర్2 వ తేదీన జరిగేచలో ఢిల్లీ కార్యక్రమం ద్వారా శాశ్వత ఉపాధి,నియామకాలు,పరీక్షా వ్యవస్థలో సంస్కరణలు వంటి డిమాండ్లను డి వై ఎఫ్ ఐ హక్కుల కోసం చేపడుతున్న చలో ఢిల్లీ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా నుంచి యువత పెద్ద సంఖ్యలో తరలిరావాలని మధు కోరారు.

మోడీ వ్యవసాయ విధానాలు ప్రమాదకరం

ఏఐకెయంయస్ జాతీయ మహాసభల్లో వక్తల ఉద్ఘాటన




మీడియా టుడే ఖమ్మం (అర్బన్)

ఖమ్మం : మోడీ దేశంలో అనుసరిస్తున్న వ్యవసాయ విధానాలు అత్యంత ప్రమాదకరం అయినవిగా అఖిలభారత కిసాన్ మజ్దూర్ సభ ప్రదాన కార్యదర్శి డాక్టర్ అశీష్ మిట్టల్ వర్ణించారు. దొంగ దొంగ తనం చేస్తూ పట్టుబడినా దొంగ వెనక్కు తగ్గనట్లు,రైతు ఉద్యమానికి తలొగ్గి నల్లచట్టాలు వెనక్కి తీసుకున్నప్పటికీ తిరిగి స్వేచ్ఛ వాణిజ్యం పేరుతో రైతు-కూలీ వ్యతిరేకవైఖరి మోడీ అనుసరిస్తున్నారని దుయ్యబట్టారు.స్వేచ్ఛ వాణిజ్యం పేరుతో ఇతర దేశాలకు మేలు చేసే విదానాలు మోడీ అనుసరిస్తున్నాడని విమర్శించారు.కార్పోరేట్ శక్తులకు వ్యవసాయ రంగం అప్పగించడం ద్వారా మోడీ వ్యవసాయ రంగంను దెబ్బ తీయాలనే ప్రయత్నం లో ఉన్నారని,ఆ ప్రయత్నాలను ఐక్య రైతు ఉద్యమం ఎదుర్కొంటుందని అన్నారు.ఉత్తర భారతదేశం లోనే కాదు దక్షిణ భారత దేశంలో కూడా రైతు ఉద్యమాలు ఉప్పొంగాలసిన అవసరం ఉందని అన్నారు.తెలంగాణా రాష్ట్రం లో అనేక భూస్వామ్య వ్యతిరేక ఉద్యమాలు చేసిన చరిత్ర ఏఐకెయంయస్ కు ఉందని అన్నారు.తెలంగాణా రాష్ట్రంలో కూడా ల్యాండ్ మాఫియా కు వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉంటూందని అన్నారు.మోడీ రైతులపై కార్చే సే మొసలి కన్నీరు మాత్రమే నని అన్నారు.రైతులకు ఇచ్చే కరెంటు యూనిట్ కు ఎక్కువ రేటు కు ఇస్తూ,అదే కార్పోరేట్ శక్తులకు, పారిశ్రామిక వెత్తలకు చాలా తక్కువ రేటుకు విద్యుత్ అందిస్తున్నారని అన్నారు.కార్పోరేట్ కంపెనీలు వ్యవసాయ రంగంలో మోడల్ అబివృద్ధి అని చెప్పి భూములు అప్పగించి,ఆభూముల్లో చాలా హాస్యాస్పదంగా యాకలిప్టస్ పంటలు వేస్తున్నారని, ఇలా రైతులకు కార్పోరేట్ శక్తులు అందించే మోడల్ నా అని ప్రశ్నించారు.దేశంలో కార్పోరేట్ తరహా వ్యవసాయ మోడల్ కోసం ప్రధాని మోడీ కుట్రలు చేస్తున్నారని అన్నారు.మూడు రైతు వ్యతిరేక నల్లచట్టాలు ఎదుర్కొన్న,త్రిప్పికొట్టిన విధంగా రైతాంగ ఐక్య ఉద్యమాలు నిర్మిస్తామని అన్నారు.శాంతిపూర్వకంగా నెలల పాటు డిల్లీ లో రైతులం ఆందోళన చేసి నల్లచట్టాలు త్రిప్పి కొట్టిన విధంగా మరోసారి ఈ స్వేచ్ఛా వాణిజ్య విదానాలు, కార్పోరేట్ అనుకూల విధానాలపై పోరాడతామని అన్నారు.మోడీ చెబుతున్న కంపెనీ కాంటాక్ట్ మోడల్, జీరో బడ్జెట్ మోడల్ రెండు విఫలం ప్రయోగాలు అని అన్నారు.వ్యవసాయ రంగం లో స్వేచ్ఛ వాణిజ్య విధానం వలన శ్రీలంక ప్రభుత్వం సంక్షోభం లో కూరుకున్నా,మోడీ అదే విదానాలు పెట్టుకొని వేలాడుతున్నాయి అన్నారు.తెలంగాణా గ్రామీణ ప్రాంతాలను హైదరాబాద్ తో వేరుచేసే కుట్రపూరిత ఆలోచన్లు కూడా మోడీ మదిలో ఉన్నాయని అన్నారు.ఏఐకెయంయస్ సభల్లో దేశంలో రావాల్సిన ఐక్య ఉద్యమాలు గురించి, గిరిజనుల, ఆదివాసీల,రైతుల భూ సమస్యలు ,పంటలు గిట్టుబాటు దరలగురించి చర్చిస్తామని అన్నారు.స్వామినాదన్ రిపోర్ట్ లో సూచించిన విధంగా ప్రభుత్వాలు పంటలకు కనీస మద్దతు ధర చెల్లించాలని డిమాండ్ చేశారు.ఏఐకెయంయస్ ఉపాధ్యక్షుడు పంజాబ్ రాష్ట్రం కు చెందిన నిర్భయ్ సింగ్ మాట్లాడుతూ మోడీ తెస్తున్న స్వేచ్ఛ వాణిజ్య చట్టాలు మూలంగా ఇతర దేశాల నుండి పాలు,మొక్కజొన్న కూడా దిగుమతి చేసుకునే దౌర్భాగ్య స్థితి ఉందని అన్నారు.ఈబహిరంగసభలో ఏఐకెయంయస్ జాతీయ కార్యదర్శి ఒరిస్సా రాష్ట్రంకు చెందిన బాలచంద్ర షడంగి, బీహార్ రాష్ట్రానికి చెందిన కేదార్ సబాల్, అస్సాం కు చెందిన జెబజీత్, తమిళ నాడు కు చెందిన స్టాలిన్ బాబు,సెల్వరాజ్,కేరళకు చెందిన రాబిన్ ఝు,బయట్టియు జాతీయ నేత టి.శ్రీనివాస్, ఆంధ్రప్రదేశ్ రైతుకూలీ సంఘం నేత చిట్టి పాటి వెంకటేశ్వర్లు, తెలంగాణా రాష్ట్ర నాయకులు మండల వెంకన్న,గౌని ఐలయ్య,మామిడాల భిక్షపతి,వి.కోటేశ్వరరావు,బండారు ఐలయ్య,పిఓడబ్ల్యుజాతీయనేత గాదె ఝాన్సీ, ఏఐకేయంయస్ ఆహ్వానం సంఘం అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ యంయఫ్ గోపినాథ్,టి.వేణు,తదితరులు ప్రసంగించారు.ఈసభకు ఏఐకెయంయస్ జాతీయ అధ్యక్షుడు వేములపల్లి వెంకట్రామయ్య అధ్యక్షత వహించారు.

భగత్ సింగ్ స్ఫూర్తితో మతోన్మాదం పైన యువత పోరాడాలి

మీడియా టుడే వలిగొండ సెప్టెంబర్ : 28



దేశంలో బిజెపి ప్రభుత్వం ప్రజల మధ్య వైషమ్యాలను రెచ్చ గొడుతూ చేస్తున్న మతోన్మాద రాజకీయాల పైన యువత ముందుకు వచ్చి పోరాడాలని ఙ్ఖీ× జిల్లా అధ్యక్షులు కవిడే సురేశ్, ఝాఖీ× జిల్లా అధ్యక్షులు వేముల నాగరాజు లు పిలుపునిచ్చారు.సోమవారం రోజున ఙ్ఖీ×, ఝాఖీ× ల ఆధ్వర్యంలో భగత్ సింగ్ 119వ జయంతి వేడుకను వలిగొండ మండల కేంద్రంలో మతోన్మాదానికి వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించి ఆయన చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సురేష్, నాగరాజు లు మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం అతి చిన్న వయస్సులోనే స్వాతంత్ర పోరాటంలో పాల్గొని విరోచితమైన పోరాటం చేసి ఆనాటి బ్రిటిష్ పార్లమెంటు పైన బాంబుతో దాడి చేసి ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వాన్ని గడగడలాడించారు. ఆనాడే భగత్ సింగ్ సోషలిస్ట్ భావాలతో మతాన్ని, మతో న్మాదాన్ని వ్యతిరేకించారని, ఆయన యొక్క జీవిత చరిత్రను బావి తరాలకు అందించేందుకు పాఠ్యాంశాలలో చేర్చాలని, భగత్ సింగ్ పోరాటాన్ని గుర్తించి, ఆయన ఉద్యమంలో చేసిన విప్లవ పోరాటాలను గుర్తించి భారత రత్న అవార్డు ఇవ్వాలని అన్నారు.అదేవిధంగా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మతాల మధ్య చిచ్చులు పెడుతూ మత విద్వేషాలను రెచ్చ గొడుతూ మతోన్మాద రాజకీయాలను ప్రోత్సహిస్తుందని, ఈ దేశాన్ని హిందూ దేశంగా మార్చాలని చూస్తూ మైనార్టీ మతానికి చెందిన వారి పైన దాడులు చేస్తుందని అన్నారు. స్వాతంత్ర పోరాటంలో ఈసం అంత పాత్ర లేని అనేక మందిని స్వాతంత్ర పోరాట యోధులుగా చిత్రీకరిస్తూ నిజమైన జాతీయోద్యమ నాయకులను విస్మరిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు మద్దెల రాజయ్య, సిరిపంగి స్వామి, కూర శ్రీనివాస్, కందడి సత్తిరెడ్డి, మొగిలిపాక గోపాల్. కల్లూరి రాంచందర్, ఝాఖీ×, ఙ్ఖీ× మండల అధ్యక్షులు మైసోళ్ళ నరేందర్, ద్యానబోయిన యాదగిరి నాయకులు వడ్డెమన్ మధు, పెద్దబోయిన భీమరాజు, సలిగంజీ మురళి, మత్స్యగిరి, కందుల మహేష్, శీలం ఇందిర, కొండూరు సత్తయ్య, గంగాపురం వెంకటేష్, నారి రామస్వామి, తోర్పునూరి శంకరయ్య, కొమ్మగాని అంజయ్య వరికుప్పల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

పేద కుటుంబానికి ఎమ్మెల్యే అండ

నిమ్స్ డైరెక్టర్‌తో మాట్లాడి అత్యవసర వైద్యం అందించాలని ఆదేశం

మీడియా టుడే, సెప్టెంబర్ 28,



ఉప్పల్: చిలకనగర్ డివిజన్‌కు చెందిన పొన్నబోయిన లక్ష్మణ్ తీవ్ర అనారోగ్యంతో నిమ్స్‌లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్పందించారు. నిమ్స్ డైరెక్టర్‌తో మాట్లాడి తక్షణమే అత్యవసర వైద్యం అందించాలని ఆదేశించారు. వైద్య ఖర్చుల కోసం ప్రభుత్వ ఎల్‌వోసీ ద్వారా సహాయం అందిస్తామని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే చొరవకు బాధితుడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

బీజేపీ మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా మామిడాల కవిత నియామకం

జగిత్యాల మీడియా టుడే - సెప్టెంబర్ 28



భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శిగా మామిడాల కవితను నియమించారు. పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం అవుతున్న కవితకు ఈ బాధ్యతలు అప్పగించడం పట్ల పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మామిడాల కవిత మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బీజేపీ మహిళా మోర్చా జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించిన ఇందూరు పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భోగ శ్రావణి, జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు దూరిశెట్టి మమతలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, మహిళలను పార్టీ కార్యక్రమాల్లో మరింత భాగస్వామ్యం చేసే దిశగా కృషి చేస్తానని ఆమె తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తూ, పార్టీ బలోపేతానికి నిరంతరం పనిచేస్తానని కవిత పేర్కొన్నారు.

చాతీ నొప్పి కేసుల్లో గుండె సంబంధిత సమస్యలే అధికం

గణాంకాలు వెల్లడించిన ప్రోగ్రాం మేనేజర్ పాటి శివకుమార్, జిల్లా మేనేజర్ భరత్

నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జి సెప్టెంబర్ 28 మీడియా టుడే న్యూస్



ప్రపంచ హృదయ దినోత్సవాన్ని పురస్కరించుకుని సెప్టెంబర్ 29న ప్రపంచవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. గుండె సంబంధిత వ్యాధులపై ప్రజల్లో అవగాహన కల్పించడం, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించడం ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశం.తెలంగాణలో ఈఎంఆర్ఐ జి హెచ్ ఎస్ 108 అత్యవసర సేవలకు సంబంధించిన గణాంకాల ప్రకారం 2025లో మొత్తం 8,08,755 అత్యవసర కేసుల్లో 3 శాతం (22,699) కేసులు గుండె సంబంధిత సమస్యలకు సంబంధించినవిగా నమోదయ్యాయి. వీటిలో పురుషులు 20,807 మంది, మహిళలు 1,892 మంది ఉన్నారు.41--60 ఏళ్ల వారిలో ఎక్కువ కేసులుగుండె సంబంధిత అత్యవసర కేసుల్లో 41--50 ఏళ్ల వయసు వారిలో 4,699, 51--60 ఏళ్ల వారిలో 4,670 కేసులు నమోదయ్యాయి. 31--40 ఏళ్ల వారిలో 4,139, 61--70 ఏళ్ల వారిలో 3,670, 21--30 ఏళ్ల వారిలో 2,377 కేసులు నమోదైనట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో 71 శాతం కేసులు గుండె సంబంధిత అత్యవసర కేసుల్లో గ్రామీణ ప్రాంతాలకు చెందినవి 16,198 (71 శాతం) కాగా, పట్టణ ప్రాంతాల్లో 5,094 (23 శాతం) కేసులు నమోదయ్యాయి. గుండె సంబంధిత సమస్యలకు రక్తపోటు, మధుమేహం, అధిక కొలెస్ట్రాల్, ఊబకాయం తదితర కారణాలు ప్రభావం చూపే అవకాశం ఉందని, ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.ఈ వివరాలను ఉమ్మడి జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ పాటి శివకుమార్, జిల్లా మేనేజర్ భరత్ వెల్లడించారు

ఎంబిబిఎస్ లో సీటు సాధించిన పేద విద్యార్థిని ఝాన్సీ కి లక్ష రూపాయల సాయం అందించిన సాదే రాజు

మీడియా టుడే అచ్చంపేట (సెప్టెంబర్ 28):



అచ్చంపేట పట్టణంలోని సాయి నగర్ కాలనీకి చెందిన ఝాన్సీ నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థి కష్టపడి చదివి నీట్ లో స్వీట్ సాధించి. చదవడానికి తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో పట్టణానికి చెందిన సాదే రాజు విషయం తెలుసుకొని సోమవారం విద్యార్థిని కలిసి అండగా నిలిచారు. తన వంతుగా లక్ష రూపాయలు సహాయం ఝాన్సీ కి అందజేశారు. రాజు నిర్ణయం పట్ల పలువురు పట్టణ ప్రజల తమ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

విద్యార్థులకు యూనిఫామ్‌ల పంపిణీ



ఖైంసా సెప్టెంబర్ 28 మీడియా టుడే జిల్లా ప్రతినిధి మండలం, సెప్టెంబర్ 28

: ఖైంసా మండలం మాంజ్రి గ్రామంలోని ఎంపీపీఎస్ పాఠశాల విద్యార్థులకు ఏఎంసీ చైర్మన్ సిందే ఆనంద్ పటేల్ యూనిఫామ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు యూనిఫామ్‌లు అందజేసి, విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన వసతులు కల్పించేందుకు కృషి చేయాలని సూచించారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మారుతి, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాస కళ్యాణోత్సవానికి ఎమ్మెల్యేకు ఆహ్వానం

మీడియా టుడే, సెప్టెంబర్ 28



నాచారం: నాచారం బీఆర్‌టీ ఎంక్లేవ్ వద్ద అక్టోబర్ 31న నిర్వహించనున్న శ్రీనివాస శ్రీ కళ్యాణోత్సవానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని శ్రీ శ్రీనివాస సేవా ట్రస్ట్ చైర్మన్ నందికొండ శ్రీనివాస్‌రెడ్డి ఆహ్వానించారు. టీటీడీ ఆధ్వర్యంలో సాయంత్రం 3 గంటలకు జరిగే ఈ వేడుకలకు ముందు 29, 30, 31 తేదీల్లో ఉదయం 5 గంటలకు హోమ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

వర్గల్ లో తెలంగాణ రక్షణ సేన జెండా ఆవిష్కరణ

బీఆర్ఎస్ కాంగ్రెస్ ప్రభుత్వాల్లో ఉద్యమకారులకు అన్యాయం

ఉద్యమకారులకు అన్యాయంపై కవిత పోరాటం

తెలంగాణ రక్షణ సేనతోనే బహుజన తెలంగాణ సాధ్యం

పాంచజన్య సూత్రాలతో ప్రజల్లోకి తెలంగాణ రక్షణ సేన

బీఆర్ఎస్ కాంగ్రెస్ కు ప్రత్యామ్నాయం కవిత పార్టీయే



టీఆర్ ఎస్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్ కొట్టాల యాదగిరి

గజ్వేల్ సెప్టెంబర్ 28మీడియా టూ డే

గజ్వేల్ నియోజకవర్గం వర్గల్ మండల కేంద్రంలో తెలంగాణ రక్షణ సేన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమానికి తెలంగాణ రక్షణ సేన గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్ కొట్టాల యాదగిరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కొట్టాల యాదగిరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉద్యమకారులకు జరిగిన అవమానాలు అన్యాయాన్ని గ్రహించి తెలంగాణకు సూతన రాజకీయ పార్టీ అవసరం ఉందని గుర్తించి కల్వకుంట్ల కవిత గ తెలంగాణ రక్షణ సేన పార్టీని స్థాపించారని తెలిపారు.ప్రజలకు కావలసిన పాంచజన్య సూత్రాలైన ఉచిత విద్య వైద్యం వ్యవసాయం ఉపాధి సామాజిక న్యాయం అనే అంశాలతో పాటు బహుజన తెలంగాణ సాధనే లక్ష్యంగా ప్రజల్లోకి వెళ్తున్నామని అన్నారు. తెలంగాణ రక్షణ సేన పార్టీతోనే ప్రజల ఆకాంక్షలు నెరవేరుతాయని ప్రజలు గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసి అధికారమే లక్ష్యంగా పని చేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఎడ్ల నర్సింలు,స్థానిక నాయకులు స్వామి,కూరాకుల శ్రీకాంత్,లింగాన్ని రాజు,చందు, కుమార్,నరసింహులు,శ్రావణ్, రమేష్,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మల్లాపూర్‌లో గంజాయి పట్టివేత.. వ్యక్తి అరెస్ట్

14 ప్యాకెట్లలో 70 గ్రాముల గంజాయి స్వాధీనం

మీడియా టుడే,నాచారం, సెప్టెంబర్ 28



: మల్లాపూర్ జనప్రియ లేన్ సమీపంలో గంజాయి తరలిస్తున్న వ్యక్తిని నాచారం పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం.. సెప్టెంబర్ 27న అందిన సమాచారంతో బాలాజీ ధాబా, ఎంఎస్ బిర్యానీ షాప్ ఎదుట తనిఖీలు చేపట్టగా ద్విచక్ర వాహనంపై వచ్చిన ముకేష్ చోహన్ (33)ను అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద 14 ప్యాకెట్లలో 70 గ్రాముల గంజాయి లభించింది. గంజాయితో పాటు వివో వై16 సెల్‌ఫోన్, టీవీఎస్ స్పోర్ట్ ద్విచక్ర వాహనం (ఏపీ-29-సీసీ-5026) స్వాధీనం చేసుకున్నారు. ఎన్‌డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేసి న్యాయస్థానంలో హాజరుపరిచారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

బీజేపీ ఘనంగా భగత్ సింగ్ జయంతి వేడుకలు



ఇల్లంతకుంట మండల రిపోర్టర్ : మీడియా టుడే , సెప్టెంబర్ 28

: సోమవారం రోజు ఇల్లంతకుంట మండలం బీజేపీఎం మండల అధ్యక్షులు మంత్రి అరుణ్ ఆధ్వర్యంలో షాహిద్ భగత్ సింగ్ జయంతి వేడుకలు మండల పార్టీ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు దేశెట్టి శ్రీనివాస్, మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొమ్ము హరికృష్ణ, ముస్కాన్ పేట ఉప సర్పంచ్ దాసరి శ్రీనివాస్ లావణ్య, మండల కార్యవర్గ సభ్యులు చేక్యాల శ్రీనివాస్, వార్డు సభ్యులు సుధగోని శ్రీకాంత్, దురుముట్ల వంశీ తదితరులు పాల్గొన్నారు.

పాలవరంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



అనంతగిరి సెప్టెంబర్ 28 మీడియా టుడే -: పాలవరం గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డులను గ్రామ సర్పంచ్ మట్టపల్లి నరేష్ గౌడ్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. స్మార్ట్ రేషన్ కార్డులతో పౌరులకు రేషన్ తదితర ప్రభుత్వ సేవలు మరింత సులభంగా అందనున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎన్నారై బెల్లంకొండ రవి, నాయకులు, పంచాయతీ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

చట్టసభలలో బీసీల రిజర్వేషన్లపై పోరాడుదాం

బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ పెసిడెంట్ తిరుమలగిరి అశోక్



మిర్యాలగూడ, సెప్టెంబర్ 28 (మీడియా టుడే):

బీసీలకు జనాభా దామాషా ప్రకారం అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల్లో రిజర్వేషన్లపై పోరాట దిశగా ఉద్యమించాలని మిర్యాలగూడలో బీసీ యువజన సంఘం సమావేశంలో బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడిచినా కూడా బలహీన వర్గాలకు చట్టసభలలో తగిన ప్రాతినిధ్యం లేకుండా పోతుంది. అత్యధిక జనాభా కలిగిన బీసీలకు చట్టసభలలో తగిన ప్రాతినిధ్యం లేకపోవడంతో బలహీన వర్గాలు ప్రజల సమస్యలు పూర్తిస్థాయిలో తీర్చే నాయకుడు లేకుండా పోయారని అన్నారు. బలహీన వర్గాలకు దక్కవలసినటువంటి రాజ్యాంగ హక్కులను పూర్తిగా విస్మరిస్తున్నారని అన్నారు. బలహీన వర్గాలను కేవలం ఓటు బ్యాంకు గా వాడుకుంటూ ఎంపీటీసీ, కౌన్సిలర్, జడ్పిటిసి, సర్పంచ్ స్థానాలకే పరిమితం చేస్తూ అగ్రవర్ణ నాయకులు చట్టసభలలో కూర్చొని చక్రం తిప్పుతూ బీసీల అణిచివేత కు గురిచేస్తున్నారు. ఎస్సీ, ఎస్టీలకు చట్టసభలలో రిజర్వేషన్లు ఉన్నప్పుడు బీసీలకు ఎందుకు చట్టసభలలో రిజర్వేషన్లు కల్పించలేకపోతున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలను రాజకీయంగా వాడుకుంటున్నారు తప్ప మాకు దక్కవలసినటువంటి రిజర్వేషన్లు ఇవ్వడంలో ఎందుకు ఇంత వివక్ష చూపిస్తున్నారని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా బీసీలను గుర్తించి జనాభా కు తగ్గట్టుగా రిజర్వేషన్లు కేటాయించి బీసీలకు న్యాయం చేయకపోతే పెద్ద ఎత్తున పోరాడడానికి బీసీ లు సిద్ధమై ఉన్నారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్క నాగేశ్వరరావు, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు కొర్రపిడత సురేష్ యాదవ్, బీసీ యువజన సంఘం పట్టణ నాయకులు పట్టేటి రమేష్, యువజన సంఘం పట్టణ కన్వీనర్ రాజు ముదిరాజ్, సతీష్, వెంకట్, రాంబాబు, ఉపేందర్, మణికంఠ, సందీప్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

మండల కేంద్రంలో ఎరువుల దుకాణాలు ఆకస్మిక తనిఖీ

నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు - రైతులకు నాణ్యమైన ఎరువులు అందించడమే లక్ష్యం..

జిల్లా వ్యవసాయ అధికారి బి.చత్రు నాయక్

చిగురుమామిడి మండల రిపోర్టర్
మీడియా టుడే, సెప్టెంబర్ 28

చిగురుమామిడి మండలంలో సోమవారం మండల ప్రత్యేక అధికారి,జిల్లా వ్యవసాయ అధికారి బి.చత్రు నాయక్ , ఎస్సై జగదీశ్వర్, మండల వ్యవసాయ అధికారి తాటిపెల్లి పున్నంచందర్ రెడ్డి సంయుక్తంగా ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.దుకాణాల్లోని నిల్వలు, రికార్డులను వారు నిశితంగా పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి చత్రు నాయక్ మాట్లాడుతూ మార్కెట్లో ప్రభుత్వం అనుమతించిన కంపెనీల ఎరువులను మాత్రమే డీలర్లు విక్రయించాలని, అనుమతి లేని ఇతర బ్రాండ్లు లేదా నకిలీ ఎరువులను విక్రయిస్తే చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. రైతులకు నమ్మకమైన, నాణ్యమైన ఎరువులు అందించాలనే ఉద్దేశంతోనే ఈ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. మండలంలోని ఎరువుల దుకాణదారులందరూ అధికారుల తనిఖీలకు సహకరిస్తూ, రైతులకు మేలైన నాణ్యమైన ఎరువులు, పురుగుమందులను మాత్రమే అందుబాటులో ఉంచాలని సూచించారు.రైతుల ప్రయోజనాలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రీ పూర్తి చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఫార్మర్ రిజిస్ట్రీ ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే వివిధ రకాల వ్యవసాయ పథకాలకు అర్హత లభిస్తుందని తెలిపారు. అంతేకాకుండా,రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే వడ్ల కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి



ఇబ్బందులు లేకుండా ప్రయోజనం పొందాలంటే ఫార్మర్ రిజిస్ట్రీ ఎంతో కీలకమని జిల్లా వ్యవసాయ అధికారి వివరించారు.ఈ కార్యక్రమంలో ఎరువుల దుకాణాల నిర్వాహకులు,వ్యవసాయ శాఖ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

మూఢనమ్మకాల నెపంతో వృద్ధురాలిపై దాడి

చేతబడి చేస్తోందనే అనుమానంతో వృద్ధురాలిని కట్టేసి దాడి

14 మందిపై కేసు.. నోములలో పోలీసుల అవగాహన కార్యక్రమం

ఇబ్రహీంపట్నం ఏసిపి కెవిపి రాజు వెల్లడి



ఇబ్రహీంపట్నం,సెప్టెంబర్28(మీడియా టుడే):

మూఢనమ్మకాల పేరుతో ఓ వృద్ధురాలిపై దాడి చేసిన ఘటన మంచాల మండలం నోముల గ్రామంలో కలకలం రేపింది. చేతబడి చేస్తోందనే అనుమానంతో 60 ఏళ్ల పొల్లాటి వెంకటమ్మను కొందరు గ్రామస్థులు పోచమ్మ గుడి వద్దకు తీసుకెళ్లి స్తంభానికి కట్టేసి దాడి చేసినట్లు పోలీసులకు ఫిర్యాదు అందింది. గర్భిణుల దుస్తులు మాయమవుతున్నాయనే అనుమానంతో ఆమెపై ఆరోపణలు చేసినట్లు సమాచారం.వృద్ధురాలిని రక్షించేందుకు వెళ్లిన ఆమె కుమారుడు మహేష్‌పై కూడా దాడి చేసి, కారును ధ్వంసం చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు 14 మందిపై కేసు నమోదు చేసినట్లు ఇబ్రహీంపట్నం ఏసీపీ రాజు తెలిపారు. నిందితులు పరారీలో ఉన్నారని, వారిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలతో గాలిస్తున్నట్లు వెల్లడించారు.ఈ ఘటనపై ఈ నెల 23వ తేదీనే మంచాల పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు సమాచారం. అయితే కేసు నమోదైనప్పటికీ ఘటన వివరాలు వెంటనే వెలుగులోకి రాకపోవడంతో పోలీసుల వ్యవహారశైలిపై స్థానికంగా చర్చ జరుగుతోంది. దీనిపై పోలీసుల నుంచి మరింత స్పష్టత రావాల్సి ఉంది.

మూఢనమ్మకాలపై పోలీసుల అవగాహన

ఘటన అనంతరం పోలీసులు నోముల గ్రామానికి వెళ్లి ప్రజలకు మూఢనమ్మకాలపై అవగాహన కల్పించారు. చేతబడి, మంత్రాల పేరుతో ఎవరినైనా అనుమానించడం, వేధించడం, దాడి చేయడం చట్టవిరుద్ధమని స్పష్టం చేశారు. అనుమానాలు లేదా సమస్యలు తలెత్తితే చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకుండా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ప్రజలు మూఢనమ్మకాలకు దూరంగా ఉండి, శాస్త్రీయ దృక్పథంతో వ్యవహరించాలని పోలీసులు కోరారు.

సూర్యాపేటలో చేపట్టే దీక్షకు బయలుదేరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.



నడిగూడెం, సెప్టెంబర్ 28. మీడియా టుడే:

కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని రాష్ట్ర పిసిసి కమిటీ పిలుపు మేరకు జిల్లా కేంద్రంలో చేపట్టే నిరసన దీక్షకు నడిగూడెం మండలం నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ ఎత్తున తరలి వెళ్లారు.ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు భిక్షపతి మాట్లాడుతూ జ్ఞానేశ్ కుమార్ ను తొలగించేంతవరకు ఉద్యమం చేపడతామన్నారు. ఓట్ల చోరీకి పాల్పడుతున్న బిజెపికి సహకరిస్తున్న జ్ఞానేశ్ కుమార్ ను వెంటనే బాధ్యతల నుండి తొలగించాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మొక్క భిక్షపతి,సర్పంచుల పోరం మండల అధ్యక్షులు బూత్కూరి వెంకటరెడ్డి, సర్పంచులు దున్నా శ్రీనివాస్, వేల్పుల సోమయ్య, కంభంపాటి సరిత చైతన్య, కేశగాని సరిత లక్ష్మణ్, ఉప సర్పంచ్ లు ఎలుగూరి నాగరాజు,నలమాద వీరబాబు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుండు మహేందర్ ప్రసాద్,కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు శ్రీనివాస్,బాణాల నాగరాజు, బడేటి వెంకటేశ్వర్లు,రేపాల పురుషోత్తం,తదితరులు ఉన్నారు.

కలెక్టర్ ముట్టడి కార్యక్రమంలో పాల్గొన్న పిసిసి ప్రధాన కార్యదర్శి పల్లె శ్రీనివాస్ గౌడ్ దుద్దిల్ల శ్రీనుబాబు



ఆలేరు ఆర్సీ,సెప్టెంబరు28/మీడియా టుడే:

రాహుల్ గాంధీ పిలుపు మేరకు సర్ ప్రక్రియలో జరిగిన వోట్ చోరీకి నిరసనగా ఎన్నికల ప్రధాన కమీషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామాని డిమాండ్ చేస్తూ సోమవారం రోజు హన్మకొండ కలెక్టరేట్ ఆవరణలో జరిగిన మహా ధర్నా కార్యక్రమంలో పాల్గొని కలెక్టర్ కి నిరసన పత్రాన్ని సమర్పించిన వరంగల్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,ఎంపీ కడియం కావ్య, పరకాల ఎంఎల్ఏ రేవూరి ప్రకాష్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు ఇనగల వెంకట్రామ్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు పల్లె శ్రీనివాస్ గౌడ్ మరియు దుద్దిల శ్రీను బాబు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ప్రజలకు నాణ్యమైన మంచినీరు అందించడమే బాలవికాస సంస్థ లక్ష్యం

బాలవికాస వాటర్ ప్లాంట్లహైదరాబాద్ సమైక్య జోనల్ సమావేశం

ముఖ్యఅతిథిగా బాలవికాస వాటర్ ప్లాంట్ల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కేడమ్ లింగమూర్తి



పిట్టల క్రాంతి కుమార్ మీడియా టుడే సిద్దిపేట జిల్లా

బాలవికాస వాటర్ ప్లాంట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సమైక్య జోనల్ సమావేశం హైదరాబాద్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా బాలవికాస వాటర్ ప్లాంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కేడం లింగమూర్తి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఫెడరేషన్ ఆధ్వర్యంలో సుమారు 1,600 వాటర్ ప్లాంట్లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా ఈ సమావేశంలో 70 గ్రామాల వాటర్ ప్లాంట్ల కమిటీ సభ్యులు పాల్గొన్నట్లు తెలిపారు బాలవికాస సంస్థ గురించి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు నాణ్యమైన, స్వచ్ఛమైన మంచినీటిని అందించడమే బాలవికాస సంస్థ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా వాటర్ ప్లాంట్ల ద్వారా అవసరమైన సౌకర్యాలను కల్పించేందుకు సంస్థ నిరంతరం కృషి చేస్తోందన్నారు. ప్రజల భాగస్వామ్యంతో బాలవికాస సంస్థ మరింత విస్తృతంగా సేవలను అందించేందుకు కృషి చేస్తుందని కేడం లింగమూర్తి తెలిపారు. ప్రతి గ్రామంలో స్వచ్ఛమైన తాగునీటి సౌకర్యం అందుబాటులో ఉండేలా సంస్థ తన వంతు బాధ్యతను నిర్వర్తిస్తుందని అన్నారు.ఈ సమావేశంలో ఐలేని మల్లికార్జున్ రెడ్డి బాలవికాస సంస్థ మేనేజర్ మధుసూదన్, జోనల్ డైరెక్టర్లు, డైరెక్టర్లు, సంస్థ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయుడి దుర్మరణం



యాచారం, జనవరి 28 (మీడియాటుడే): ఉదయం పాఠశాలకు వెళ్తున్న ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడిని మృత్యువు వెంటాడింది. చౌదరిపల్లి రోడ్డు సమీపంలో గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో మోటార్‌సైకిల్‌పై వెళ్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు మస్కు సంతోష్‌కుమార్ తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందారు. ఈ విషాద ఘటన స్థానికంగా విషాదాన్ని నింపింది.సోమవారం ఉదయం సుమారు 8.30 గంటల సమయంలో సంతోష్‌కుమార్ మోటార్‌సైకిల్ (టూ 07 ఈు 9593)పై వెళ్తుండగా గుర్తుతెలియని జెసిబి వాహనం ఢీకొట్టినట్లు పోలీసులు తెలిపారు. ప్రమాదానికి కారణమైన డ్రైవర్‌పై చర్యలు తీసుకోవాలని మృతుడి భార్య మస్కు వరలక్ష్మి ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు మేరకు యాచారం పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదానికి కారణమైన వాహనం, డ్రైవర్‌ను గుర్తించేందుకు పోలీసులు చర్యలు చేపట్టారు.

యువత గుండెల్లో రగిలిన భగత్ సింగ్ విప్లవ జ్వాల

కాచారంలో యువకులు, విద్యార్థులు,గ్రామ ప్రజలు ఆధ్వర్యంలో 119వ జయంతి వేడుకలు

భగత్ సింగ్ త్యాగం, ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు యువకులు పోరాడాలి

ఈ దేశంలో దోపిడిదారులను తరిమికొట్టాలి - బేజాడి కుమార్ పిలుపు



ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు28/మీడియా టుడే:

"ఇంక్విలాబ్ జిందాబాద్" అనే నినాదం నేటికీ యువతలో స్ఫూర్తిని నింపుతూనే ఉందని అన్నారు. బ్రిటీష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడి, దేశ స్వాతంత్ర్యం కోసం 23 ఏళ్ల వయసులోనే ప్రాణత్యాగం చేసిన అమరవీరుడు సర్దార్ భగత్ సింగ్ ఆశయాలు నేటి యువతకు మార్గదర్శకమని పేర్కొన్నారు. భగత్ సింగ్ 117వ జయంతి సందర్భంగా కాచారం గ్రామంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మాట్లాడుతూ భగత్ సింగ్ కేవలం ఒక స్వాతంత్ర్య సమరయోధుడు మాత్రమే కాదని, యువతలో విప్లవ చైతన్యాన్ని రగిలించిన స్ఫూర్తిదాయక వ్యక్తి అని అన్నారు. బ్రిటీష్ పాలనలోని అణచివేతకు వ్యతిరేకంగా చిన్న వయసులోనే ఉద్యమ బాట పట్టి, దేశం కోసం తన జీవితాన్ని త్యాగం చేశారని గుర్తుచేశారు. కేంద్ర శాసనసభలో భగత్ సింగ్ బాంబు విసిరిన ఘటనను ప్రస్తావిస్తూ.. అది ప్రాణనష్టం కలిగించాలనే ఉద్దేశంతో కాకుండా, బ్రిటీష్ ప్రభుత్వానికి నిరసన స్వరం వినిపించాలనే ఉద్దేశంతో జరిగిన చర్యగా అన్నారు.

ధర్నాలో పాల్గొన్న ఆత్మకూరు(ఎం)మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు28/మీడియా టుడే:

ఓట్ల చోరీ వ్యవహారంలో సిఈసి జ్ఞానేష్ కుమార్ తీసుకున్న వ్యవస్థ వ్యతిరేక నిర్ణయాలను నిరసిస్తూ, ఆయన వెంటనే రాజీనామా చేయాలని కోరుతూ ఏఐసీసీ, పీసీసీ ఇచ్చిన పిలుపు మేరకు సోమవారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ ముందు నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది.అలాగే సిఈసి జ్ఞానేష్ కుమార్ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ,భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డితో పాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కందడి అనంతరెడ్డి,పిఏసిఎస్ చైర్మన్ యాస లక్ష్మారెడ్డి,ఓబీసీ జిల్లా అధ్యక్షుడు బత్తిని ఉప్పలయ్య గౌడ్,జిల్లా కార్యదర్శి దిగోజు నరసింహ చారి,వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్ధులు గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి జన్నాయికోడే నగేష్, మాజీ జెడ్పిటిసి సభ్యులు కోడిత్యాల నరేందర్ గుప్తా, సర్పంచులు ఇంద్రాల అంజయ్య, తండ మంజుల నరసింహ గౌడ్, మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షులు ఎద్దు వెంకటేశ్వర్లు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతరబోయిన భాస్కర్, సోషల్ మీడియా మండల కన్వీనర్ ఎలగందుల మహేష్, పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు ఉగ్గే నరేష్,నాగం లక్ష్మారెడ్డి, పాశం అనంతరెడ్డి, నరసింహ చారి, లోడి లింగస్వామి, లోడి రాజు, తండా గోపీనాథ్, తదితరులు పాల్గొన్నారు.

పల్లెపహాడు గ్రామంలో అంగన్ మిలన్ సేవ



ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు28/మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెపహాడ్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ ప్రధాని మోడీ అంగన్ మిలన్ సేవ ఆధ్వర్యంలో సోమవారం రోజు అంగన్వాడి ఆశ వర్కర్ల సత్కార కార్యక్రమం సందర్భంగా పల్లె పహాడ్ గ్రామంలో ఆశ వర్కర్లను సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్, ఉపాధ్యక్షుడు కోరే లక్ష్మణ్,ఎస్సీ మోర్చా గజ్జెల్లి మధు, అంగన్వాడీ టీచర్, ఆశకార్యకర్త,అంగన్వాడీ ఆయా, తదితరులు పాల్గొన్నారు.

పాఠాల సరస్సులో మొసలిని సురక్షితంగా విడుదల

మదన్నపేట--బోజ్జానాయక్‌తండా సమీప వాగు నుంచి తరలింపు




నర్సంపేట సెప్టెంబర్ 27,మీడియా టుడే.

వరంగల్ జిల్లా నర్సంపేట మదన్నపేట--బోజ్జానాయక్‌తండా సమీపంలోని వాగులో కనిపించిన మొసలిని అటవీ శాఖ అధికారులు సురక్షితంగా పట్టుకుని పాఠాల సరస్సులోకి సురక్షితంగా వదిలారు. స్థానికుల సమాచారంతో స్పందించిన అటవీ శాఖ సిబ్బంది మొసలిని పట్టుకునేందుకు చర్యలు చేపట్టారు. అనంతరం మొసలిని పాఠాల సరస్సులో సురక్షితంగా వదిలారు.ఈ కార్యక్రమంలో పాఠాల అటవీ శాఖ ఎఫ్‌బీఓ వెంకన్నతో పాటు ఎకో టూరిజం వాచర్లు, బేస్ క్యాంప్ వాచర్లు పాల్గొన్నారు. మొసలి పట్టుబడటంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించి మొసలిని ఎలాంటి ప్రమాదం లేకుండా సరస్సులోకి తరలించినట్లు తెలిపారు.

అభివృద్ధి పనులు త్వరగా చేపట్టాలి

- ఎస్ఈ రమేష్‌బాబుతో సాయిజెన్ శేఖర్ చర్చ



మీడియా టుడే, సెప్టెంబర్ 28,నాచారం:

నాచారం, హెచ్ఎంటీ నగర్ డివిజన్లలో మంజూరైన అభివృద్ధి పనులను త్వరగా ప్రారంభించాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సాయిజెన్ శేఖర్ ఉప్పల్ జోన్ ఎస్ఈ రమేష్‌బాబును కోరారు. నాచారం రైతుబజార్ పక్కన నిర్మించనున్న మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ టెండర్‌లో జాప్యంపై ప్రశ్నించగా సాంకేతిక సమస్యల కారణంగా ఆలస్యమైందని, ప్రతిపాదనను కమిషనర్‌కు పంపామని ఎస్ఈ తెలిపారు.జాన్సన్ గ్రామర్ స్కూల్ వద్ద ముంపు నివారణకు మంజూరైన రూ.50 లక్షల పనులు, ఎర్రగుంట హిందూ స్మశానవాటికకు మంజూరైన రూ.3 కోట్ల పనులను వెంటనే చేపట్టాలని కోరారు. అలాగే ఇందిరానగర్, బాపూజీనగర్, సరస్వతీనగర్, భవానీనగర్, గాంధీనగర్, కౌండిన్యనగర్, శ్రీనగర్ కాలనీ, హనుమాన్‌నగర్, దుర్గానగర్, రామ్‌రెడ్డినగర్ తదితర ప్రాంతాల్లో మంజూరైన రోడ్డు పనులను ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు.

ఓట్ల చోరీ వ్యవహారంపై కలెక్టరేట్ ఎదుట కాంగ్రెస్ నిరసన

సిఈసి జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలి: ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు28/మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ ఎదుట కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఏఐసీసీ, పీసీసీ ఇచ్చిన పిలుపు మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య,భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముందుగా భువనగిరి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసిన నివాళులర్పించి ఆ తర్వాత ర్యాలీగా కలెక్టర్ కార్యాలయం వద్దకు చేరుకొని నిరసన వ్యక్తం చేశారు.ఆ తర్వాత కలెక్టర్ భాస్కర రావుకి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ దేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికల సంఘానికి అత్యంత కీలకమైన బాధ్యత ఉందన్నారు. ప్రతి ఓటరుకు తన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునే అవకాశం కల్పించాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందన్నారు.ప్రతిపక్షాలు లేవనెత్తుతున్న ఓటర్ల జాబితా, ఓట్ల తొలగింపు తదితర అంశాలపై సమగ్రంగా విచారణ జరిపి వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకురావాల్సిన అవసరం ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ లేవనెత్తిన ఆరోపణలపై ఎన్నికల సంఘం స్పష్టమైన సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. భారతదేశంలో 13 కోట్ల ఓట్లు తొలగింపు, తెలంగాణ రాష్ట్రంలో 72 లక్షల ఓట్లు తొలగింపు జరిగిందని. కాంగ్రెస్ పార్టీకి అనుబంధంగా ఉన్న ఓట్లనే తొలగింపు చేశారని ఆరోపించారు.ఓటు అనేది ప్రతి భారత పౌరుడి ప్రజాస్వామ్య హక్కు అని, ఆ హక్కుకు ఎలాంటి భంగం కలగకూడదని బీర్ల అయిలయ్య పేర్కొన్నారు. ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో పారదర్శకమైన విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.సిఈసి జ్ఞానేష్ కుమార్ తీసుకున్న నిర్ణయాలపై కాంగ్రెస్ పార్టీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోందని, ఈ వ్యవహారంపై నైతిక బాధ్యత వహిస్తూ ఆయన వెంటనే రాజీనామా చేయాలని ఏఐసీసీ, పీసీసీ డిమాండ్ చేశాయని తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ విలువలను కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని బీర్ల అయిలయ్య అన్నారు. ఓటు హక్కు పరిరక్షణ కోసం ప్రజల పక్షాన నిలబడి పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా, నియోజకవర్గ స్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు, యువజన కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, ఇతర అనుబంధ విభాగాల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

లివింగ్ ట్రీ డిస్కవరీ హైస్కూలు విద్యా విహార యాత్ర

ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు28/మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం మందనపల్లి కి చెందిన లివింగ్ ట్రీ డిస్కవరీ హై స్కూల్ యొక్క విద్యార్థులు, ఉపాధ్యాయులు సోమవారం రోజు క్షేత్ర పర్యటన (విద్యా విహార యాత్ర)లో భాగంగా వికలాంగుల గృహం (సంపెంబొల్లి గ్రామం, మూడు చింతలపల్లి మండలం, మేడ్చల్ జిల్లా)సందర్శించడం జరిగింది.ఆ గృహంలో దాదాపుగా 300 వందలకు పైగా వికలాంగులు, మానసిక స్థితిలో లేని వారు నివసిస్తూ ఉన్నారు.పాఠశాల డైరెక్టర్ అభిలాష కర్నాటి ఆధ్వర్యంలో ఈ గృహానికి సందర్శించడం జరిగింది.అయితే సందర్శనకు ముఖ్య ఉద్దేశం ఏమనగా సమాజంలో అవసరతలు కలిగిన వారు ఎలా ఉన్నారు, ఎలా ఉంటారు అనేది విద్యార్థులకు అవగాహన కల్పించడానికి వెళ్ళడం జరిగింది.అలాగే వికలాంగులు, మానసిక స్థితిలో ఉన్నవారికి మనం కనీస మానవత్వం చూపించి,గౌరవించాలని,విలువలు తెలిసి రావాలని ఈ ప్రోగ్రాం చేయడం జరిగింది.అభిలాష డైరెక్టర్ మాట్లాడుతూ మనకు బంధువులు,మిత్రులు, కుటుంబాలు ఉన్నాయి కానీ ఈ వికలాంగులకు ఎవరు ఉండరు వారికి వారే బంధువులు, మిత్రులు, శ్రేయోభిలాషులు వీరిని చూసి మనం దయ, జాలి, కరుణ చూపించాలి అలాగే మన వంతుగా తగిన సహాయం కూడా చేయాలి మరియు వికలాంగుల పట్ల మనం ప్రేమతో మాట్లాడాలి సమాజంలో మనం ఎంతో కొంత సహాయం చేయాల్సింది ఇలాంటి వారికే అని సూచించారు. మీరు గొప్పగా చదివి ప్రయోజకులు అయినప్పుడు వికలాంగుల పట్ల,అనాథల పట్ల సహాయం చేసే విధంగా ఎదగాలని కోరారు, విద్యార్థులకు మీ ఇంట్లో మీ తల్లిదండ్రులు మీకు కావాల్సినవి అన్ని సమయానికి అందిస్తున్నారు కానీ వీరికి ఎలాంటి సదుపాయాలు, అవసరతలు అందించేవారు లేరు అన్నారు.ఆ వికలాంగులు అంత ఏదో ఒక రూపంలో కుటుంబం నుండి విడిపోయి బస్ స్టాండ్ లో,రైల్వే స్టేషన్ లో దొరికినవారు. లివింగ్ ట్రీ డిస్కవరీ హై స్కూల్ తరపున 300 మంది వికలాంగులకు కనీస అవసరతలు (ఫెస్ట్, బ్రేస్, కొబ్బరి నూనె, సబ్బులు, ఫినాయిల్, ఇతర సామాగ్రి) ఉచితంగా అందించడం జరిగింది అనంతరం



విద్యార్థులతోనే వికలాంగులకు భోజనం వడ్డించడం జరిగింది. ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు తమ పరిచయ కార్యక్రమం,సందేశం తర్వాత వికలాంగులకు భవిష్యత్ లో తమ వంతుగా సహాయం చేస్తాము అని తెలియజేశారు.విద్యార్థులు, వికలాంగులు కూడా నృత్యాలు చేసి అందరికి సంతోష పెట్టారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ అభిలాష కర్నాటి, ప్రధానోపాధ్యాయులు డి. రమేష్, సంజీవరావు, రాజు, శ్రీనివాస్, నాగయ్య,బాలరాజు, సరిత, స్రవంతి, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

హన్మాపురం దళిత యువకులపై దాడి చేసిన పెత్తందారులను తక్షణమే అరెస్టు చేయాలి

దళితుల రక్షణ కోసం గ్రామంలో పోలీసు టికెట్ ఏర్పాటు చేయాలి

తక్షణం గ్రామాన్ని జిల్లా కలెక్టర్, ఎస్పీ సందర్శించాలి

గాయపడిన దళిత యువకులకు ప్రభుత్వం బాధ్యత తీసుకొని వైద్యం చేయించాలి

ప్రభుత్వం స్పందించకపోతే పోరాటాన్ని ఉధృతం చేస్తాం - రౌండ్ టేబుల్ సమావేశం పాల్గొన్న నాయకుల హెచ్చరిక



ఆలేరు ఆర్సీ, సమాచారం సెప్టెంబరు28/మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం హన్మపురం గ్రామంలో దళిత యువకులను కులం పేరుతో దూషించి, దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడిన ఆ గ్రామ పెత్తందారులు ఏనుగు రాజశేఖర్ రెడ్డి, మహిపాల్ రెడ్డి మరో 10 మందినీ తక్షణమే ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని, దళితుల రక్షణ కోసం గ్రామంలో పోలీసు పికేట్ ఏర్పాటు చేయాలని, గ్రామాన్ని జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ తక్షణం సందర్శించాలని, గాయపడిన దళిత యువకులకు ప్రభుత్వమే వైద్యం చేయించాలని రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న సామాజిక ఉద్యమాల నేత బట్టు రామచంద్రయ్య, పిఎంసి రాష్ట్ర కన్వీనర్ సురుపంగ శివలింగం,తెలంగాణ వ్యవసాయ కార్మిక రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండమడుగు నర్సింహ్మ, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బండారు రవివర్ధన్, మాజీ సభ్యులు బర్రె సుదర్శన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. సోమవారం భువనగిరి జిల్లా కేంద్రంలోని కెవిపిఎస్ జిల్లా కార్యాలయంలో హన్మాపురం గ్రామంలోని దళిత యువకులపై అగ్రకుల పెత్తందారుల అమానుష దాడిని నిరసిస్తూ దాడి చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలని " రౌండ్ టేబుల్ " సమావేశం కెవిపిఎస్ /డిబిఎస్యూ / దళిత బహుజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోజు రోజుకు దేశంలో, రాష్ట్రంలో దళితుల పైన దాడులు, హత్యలు, అత్యాచారాలు పెరిగిపోయాయని ఆవేదన వెలిబుచ్చారు. రాష్ట్రంలో ప్రతి పండుగ సందర్భంగా ప్రధానంగా ఈ మధ్యకాలంలో జరిగిన బోనాలు మరియు వినాయక నిమజ్జనం సందర్భంగా దళితులపై విపరీతమైన దాడులు దౌర్జన్యాలు కొనసాగాయని అన్నారు. 79 సంవత్సరాల భారతావనిలో నేటికీ దళితులకు రక్షణ లేదని అన్ని రంగాలలో వివక్షత గురవుతూనే ఉన్నారని తెలిపారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు, దళితుల రక్షణ కోసం ఉన్న చట్టాలు ఏమాత్రం దళితులకు ఉపయోగపడుతున్న పరిస్థితి లేదని తెలిపారు. దళితులకు రక్షణ కల్పించవలసిన పోలీసు యంత్రాంగము, పాలకులు కూడా అగ్రవర్ణాల వైపు ఉంటున్నారు తప్ప దళితుల వైపు ఉండే పరిస్థితి నేటికీ లేదని విమర్శించారు. పౌర హక్కుల దినోత్సవం ప్రతినెల ప్రజలను ఎద్యుకేట్ చేయడానికి, వివక్షత, అంటరానితనం పాటిస్తే నేరం అనే విధంగా గ్రామాలలో తెలియజేస్తే ఇలాంటి సంఘటనలు జరగవని పౌర హక్కుల దినాన్ని కూడా అధికారులు తమ లెక్కల కోసం దళితవాడకుపోయి తూతూ మంత్రంగా నడుపుతున్నారని విమర్శించారు. భువనగిరి పట్టణానికి కూత వేటు దూరంలో ఉన్న హన్మాపురంలో దళితుల పైన దాడులు జరిగి వారం రోజులు గడుస్తున్నా స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, ఎస్పీకి మరియు ఆర్డీవో, తహసిల్దారికి ఆ గ్రామాన్ని సందర్శించే పరిస్థితి ఉన్నదని అన్నారు. ఇప్పటికైనా ఆగ్రామాన్ని సందర్శించి దళితులకు అండగ ఉన్నామని చెప్పాలని డిమాండ్ చేశారు. తక్షణం దళిత యువకుల పైన దాడి చేసిన నిందితులను అరెస్టు చేయకపోతే జిల్లా వ్యాప్తంగా పోరాటాన్ని కొనసాగిస్తామని అవసరమైతే కలెక్టర్ ఆఫీసును కూడా ముట్టడి చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి కేవిపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నంపట్ల కృష్ణ అధ్యక్షత వహించగా డిబిఎస్ జిల్లా కార్యదర్శి కే. సరూప, దళిత సేన రాష్ట్ర అధ్యక్షులు పల్లెర్ల వెంకటేష్, టీపీఎఫ్ జిల్లా అధ్యక్షులు కాశిపాక మహేష్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవేందర్, ఎమ్మార్పీఎస్ (యం) జిల్లా అధ్యక్షులు బోట్ల శ్రీనివాస్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బుర్రు అనిల్, బీఎస్పీ జిల్లా నాయకులు దాసు, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ లింగం మాట్లాడగా లావణ్య, సాయి, భరత్, జనార్ధన్, ప్రభాకర్, బాలరాజు, సుధాకర్, మహేందర్, కొండల్ హన్మాపురం గ్రామ దళితులు తదితరులు పాల్గొన్నారు.

షాహిద్ భగత్ సింగ్ స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి: సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి

ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు28/మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని సిపిఐ మండల కార్యాలయంలో జరిగిన కౌన్సిల్ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం భగత్ సింగ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ షాహిద్ భగత్ సింగ్ స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని, శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని అన్నారు. భారతదేశ స్వాతంత్రోద్యమంలో కీలక పాత్ర పోషించి 23 ఏళ్లకే ఉరి కొయ్యలను ముద్దాడిన అమరవీరుడని ఆయన అన్నారు. వేలమంది ప్రాణాలు విడిచిన మట్టివాసనే ప్రాణవాయువుగా పీల్చుకొని బ్రతికాడని, తెల్ల దొరల ముందు ధైర్యంగా మీసం మెలివేసిన పౌరుష దీశాలి భగత్ సింగ్ అని ఆయన కొనియాడారు. భారతదేశ చరిత్రలో అరుణారునా అక్షరాలతో లిఖించబడిన విప్లవ వేగుచుక్క షహీద్ భగత్ సింగ్ అని అన్నారు. భగత్ సింగ్ ఒక విప్లవకారుడు సామాజికవేత్త ఉద్యమకారుడు. మార్క్సిస్టు ఆశయ సాధన కోసం ఈనాటి యువతరం అతని జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని భారతదేశ ప్రజాస్వామ్య రాజ్యాంగ పరిరక్షణ కొరకు పాటుపడాల్సిన అవసరం ఉందని యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు, సిపిఐ మండల కార్యదర్శి మారుపాక వెంకటేష్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎండి నయీమ్, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు యాస బుచ్చి రెడ్డి (ఆత్మకూర్ మాజీ సర్పంచ్) , జల్లి రాములు, జక్క దయాకర్ రెడ్డి, బొబ్బల లాల్ రెడ్డి, మారుపాక అంజయ్య, మండల కౌన్సిల్ సభ్యులు మజ్జిగ



నరసయ్య, అంబోజి రాములు, కొమ్ము కిష్టయ్య, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి అల్లంశెట్టి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

భారత ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ దిష్టిబొమ్మ దగ్ధం

పాల్గొన్న డిసిసి అధ్యక్షులు ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి



ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు28/మీడియా టుడే:

అఖిల భారత కాంగ్రెస్ కమిటీ పిలుపుమేరకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆదేశానుసారం సోమవారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిల ఆధ్వర్యంలో భారత ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన ధర్నా కార్యక్రమం చేపట్టి ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిలు మాట్లాడుతూ దేశంలో పౌరుల ఓటు హక్కును కాలరాస్తూ ఓట్ల చోరీ జరుగుతుందని లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ చేసిన హెచ్చరికలు నేడు అక్షరాల నిజమని తేలాయి ఎస్ ఐ ఆర్ పేరుతో లక్షలాది ఓట్లను అక్రమంగా తొలగించిన తీరును స్వయంగా ఎన్నికల కమిషనర్లే అంగీకరించడం దేశ ప్రజాస్వామ్యానికే పెను ముప్పు అని అన్నారు. ప్రజాస్వామ్యానికి ప్రాణవాయువైన ఓటు హక్కును కాపాడుకోవడానికి భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్క దేశ పౌరుడు కలిసి రావాలని ప్రతి పౌరుడికి ఓటు హక్కును పరిరక్షించే వరకు కాంగ్రెస్ పార్టీ రాజీలేని పోరాటం కొనసాగిస్తుందని అన్నారు. ప్రతిపక్షాలు లేవనెత్తుతున్న ఓటర్ల జాబితా ఓట్లు తొలగింపు తదితర అంశాలపై సమగ్రంగా విచారణ జరిపి వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకురావాల్సిన అవసరం ఉందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ లేవనెత్తిన ఆరోపణలపై ఎన్నికల సంఘం స్పష్టమైన సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. భారతదేశంలో 13 కోట్ల ఓట్లు తొలగింపు ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో 72 లక్షల ఓట్ల తొలగింపు జరిగిందని కాంగ్రెస్ పార్టీకి అనుబంధంగా ఉన్న ఓట్లను తొలగింపు చేశారని ఆరోపించారు.ఓటు అనేది ప్రతి భారత పౌరుడి ప్రజాస్వామ్య హక్కు,ఓటు హక్కుకు ఎలాంటి భంగం కలగకూడదని పేర్కొన్నారు. ఓటర్ల జాబితాలో అవకతవకలను జరిగాయన్న ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో పారదర్శకమైన విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.భారత ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తీసుకున్న నిర్ణయాలపై కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేస్తుందని ఈ వ్యవహారంపై నైతిక బాధ్యత వహిస్తూ ఆయన వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోత్నక్ ప్రమోద్ కుమార్, పడిగెల ప్రదీప్, ఆలేరు మాజీ ఎంపీపీ గంధమల్ల అశోక్, కాసగళ్ల చందు, మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకురాలు నీలం పద్మ, రాచమల్ల రమేష్ బాబులు, కౌసర్, కృష్ణారెడ్డి, డాకూరి ప్రకాష్, పిట్టల బాలరాజ్, వాజేద్, గుమ్మడి రమేష్, శ్యామల రవీందర్, తదితరులు పాల్గొనడం జరిగింది.

దాడి చేసిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి



ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు28/మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం హనుమపురం గ్రామంలో దళిత యువకుడు మనోజ్ పై దాడి చేసిన అగ్రకులనికి చెందిన ఏనుగు రాజ శేఖర్ రెడ్డి మైపాల్ రెడ్డి లపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కూరెళ్ల రమేష్ మాదిగ,ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు బొట్ల శ్రీనివాస్ మాదిగలు డిమాండ్ చేశారు. ఈనెల 22న వినాయక నిమగ్నన కార్యక్రమంలో కులం పేరుతో దూషించి దాడి చేసి అత్యయత్నానికి పాల్పడిన ఏనుగు రాజశేఖర్ రెడ్డి మహిపాల్ రెడ్డిలను అరెస్టు చేసి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి లేదంటే ఎమ్మార్పీఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డిఎస్పీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బైరపాక నాగరాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కొల్లూరు యాదగిరి మాదిగ, మండల కన్వీనర్ బొట్ల పరమేష్, మండల్ నాయకులు ఆడవు బుచ్చయ్య, గ్రామ యువసేన కొల్లూరు మధు మదిగ, యస్ స్వామి మాదిగ ,తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్ సమావేశంలో బండారి లక్ష్మారెడ్డి

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాన్ని మళ్లీ గెలుస్తాం: కేటీఆర్

ఓటరు నమోదుపై పార్టీ శ్రేణులు దృష్టి పెట్టాలి



మీడియా టుడే, హైదరాబాద్, సెప్టెంబర్ 28:

హైదరాబాద్--రంగారెడ్డి--మహబూబ్‌నగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాన్ని మళ్లీ బీఆర్ఎస్ గెలుచుకుంటుందని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో మూడు జిల్లాల నేతలతో నిర్వహించిన సమావేశంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.గతంలో వాణీదేవిని గెలిపించిన స్ఫూర్తితో ఈసారి కూడా సమష్టిగా పనిచేయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. ఓటరు నమోదు ప్రక్రియ ప్రారంభమైనందున అర్హులైన పట్టభద్రులందరూ ఓటర్లుగా నమోదయ్యేలా పార్టీ శ్రేణులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. బీజేపీ, కాంగ్రెస్‌పై యువతలో అసంతృప్తి ఉందని కేటీఆర్ పేర్కొన్నారు.

సూర్యాపేట డీఈవోగా శ్రీనివాసరావుకు అదనపు బాధ్యతలు.

సూర్యాపేట, సెప్టెంబర్ 28 (మీడియా టుడే):



సూర్యాపేట జిల్లా విద్యాశాఖాధికారిగా (డీఈవో) సి.హెచ్ శ్రీనివాసరావుకు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ తెలంగాణ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది.ప్రస్తుతం శ్రీనివాసరావు నిర్మల్ జిల్లా డీఈవో కార్యాలయంలో ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ అధికారిగా విధులు నిర్వహిస్తున్నారు.ఆయనకు సూర్యాపేట జిల్లా డీఈవోగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఈ బాధ్యతలు కొనసాగనున్నాయి.తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో డీఈవో పోస్టుల ఖాళీల నేపథ్యంలో జిల్లా పరిపాలన సజావుగా సాగేందుకు ప్రభుత్వం ఈ అదనపు బాధ్యతల ఏర్పాట్లు చేసింది. ఇందులో భాగంగా వరంగల్, సూర్యాపేట, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు అధికారులను ఇంచార్జ్ డీఈవోలుగా నియమించింది. ప్రస్తుతం ఇక్కడ ఇంచార్జ్ డీఈఓ గా గత కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్న కొత్తడి అశోక్ కుమార్ తిరిగి డైరెక్టరేట్ లో రిపోర్ట్ చేయనున్నారు.

జగదేవ్‌పూర్‌లో ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

జగదేవ్‌పూర్, సెప్టెంబర్ 28 (మీడియా టుడే):



నకిలీ, కల్తీ ఎరువుల విక్రయాలను అరికట్టేందుకు వ్యవసాయ శాఖ ఆదేశాల మేరకు జగదేవ్‌పూర్‌లో ఎరువుల దుకాణాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి వసంతరావు ఆధ్వర్యంలో దుకాణాల అనుమతులు, బిల్లులు, స్టాక్, విక్రయ రికార్డులు, ఎరువుల బ్యాచ్ వివరాలను పరిశీలించారు.రైతులు అధీకృత డీలర్ల వద్ద మాత్రమే ఎరువులు కొనుగోలు చేసి తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని వసంతరావు సూచించారు. నకిలీ లేదా అనుమానాస్పద ఎరువులు గుర్తిస్తే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

మాదిగ విద్యార్థుల మహాసభను విజయవంతం చేయాలి:కరుణాకర్



జగదేవ్‌పూర్, సెప్టెంబర్ 28 (మీడియా టుడే):

హైదరాబాద్‌లో అక్టోబర్ 6న జరిగే మాదిగ విద్యార్థుల జాతీయ మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు తప్పెట్ల కరుణాకర్ మాదిగ పిలుపునిచ్చారు. అక్టోబర్ 7న జరిగే 'చలో అమరావతి' కార్యక్రమాన్ని కూడా విజయవంతం చేయాలని కోరారు.మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జగదేవ్‌పూర్‌లో ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల మండల కమిటీ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టీజేడబ్ల్యూఎఫ్ నారాయణఖేడ్ అధ్యక్షుడిగా పుట్టి సంజీవ్ కుమార్

వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బిరదర్ ప్రతాప్.. జనరల్ సెక్రటరీగా కైసర్



నారాయణఖేడ్: తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీజేడబ్ల్యూఎఫ్) నారాయణఖేడ్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నారాయణఖేడ్ పట్టణంలో నిర్వహించిన ఫెడరేషన్ కార్యవర్గ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు.ఫెడరేషన్ నారాయణఖేడ్ అధ్యక్షుడిగా పుట్టి సంజీవ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బిరదర్ ప్రతాప్, జనరల్ సెక్రటరీగా కైసర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా పండ్లిక్, దత్తు గౌడ్, రవి వర్మ, సిద్రం, శరణప్ప, మారుతి, ఆంజనేయులు, సంతోష్, సుదర్శన్, ఉదయ పాటిల్, సంగారెడ్డి, ఎన్నికయ్యారు.సహాయ కార్యదర్శులుగా సతీష్, నాగిశెట్టి, డానియల్, మోహన్, ఫయాజ్ ప్రవీణ్ కుమార్, అంజద్ అలీ, జలీల్ రుస్తుం, సంగ్రామ్, విశ్వనాథ్ సంతోష్ రెడ్డి శంకర్, సయాబాజ్, కోశాధికారిగా ఇబ్రహీం ఖాన్, పీఆర్వోగా కాశీనాథ్, కార్యవర్గ సభ్యులుగా సంతోష్ కుమార్, యశోదర్, సోహెల్, మజార్, ఆనంద్, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులకు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా అధ్యక్షులు, జర్నలిస్టులు శుభాకాంక్షలు తెలిపారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, హక్కుల పరిరక్షణకు నూతన కార్యవర్గం కృషి చేయాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా అధ్యక్షులు, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

కోదాడ నియోజకవర్గంలో రూ.21.64 కోట్లకు పైగా

ముఖ్యమంత్రి సహాయ నిధి ఎల్ ఓ సి ఆర్థిక సహాయం

5,123 మందికి ఆర్థిక చేయూత -- ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

కోదాడ, సెప్టెంబర్ 28, (మీడియా టుడే)-:

కోదాడ నియోజకవర్గ ఎమ్మెల్యేగా తాను ఎన్నికైన నాటి నుంచి ఇప్పటి వరకు నియోజకవర్గ వ్యాప్తంగా 5,123 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎల్ వో సి ద్వారా మొత్తం రూ.21,64,96,850 ఆర్థిక సహాయం అందించినట్లు కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి తెలిపారు.సోమవారం 25 విడత మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు కోదాడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పటి వరకు ముఖ్యమంత్రి సహాయనిధి కింద 4,895 చెక్కుల ద్వారా రూ.16,92,71,850, అలాగే ఎల్ వో సి కింద 228 చెక్కుల ద్వారా రూ.4,72,25,000 ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు.మొత్తం 5,123 చెక్కుల ద్వారా రూ.21,64,96,850 ఆర్థిక సహాయం అందించినట్లు వెల్లడించారు. మండలాల వారీగా ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల వివరాలు అనంతగిరి: 663 చెక్కులు -- రూ.2,24,11,500 చిలుకూరు: 709 చెక్కులు -- రూ.2,54,80,200 కోదాడ మండలం: 672 చెక్కులు -- రూ.2,30,88,500 కోదాడ టౌన్: 706 చెక్కులు -- రూ.2,72,39,000 మోతె: 832 చెక్కులు -- రూ.2,72,99,550 మునగాల: 684 చెక్కులు -- రూ.2,20,50,000 నడిగూడెం: 577 చెక్కులు -- రూ.1,97,28,600?? ఇతరులు: 52 చెక్కులు -- రూ.19,74,50ొత్తం: 4,895 చెక్కులు -- రూ.16,92,71,850 25వ విడతలో మరో 295 మందికి రూ.1.22 కోట్లకు పైగా ముఖ్యమంత్రి సహాయ నిధి ముఖ్యమంత్రి సహాయ నిధి 25వ విడతలో కోదాడ నియోజకవర్గానికి 295 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.1,22,42,850 విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు మంజూరైనట్లు తెలిపారు. 25వ విడతలో మండలాల వారీగా చెక్కుల వివరాలు: ?? అనంతగిరి: 35 చెక్కులు -- రూ.15,07,000?? చిలుకూరు: 54 చెక్కులు -- రూ.22,55,200?? కోదాడ రూరల్: 37 చెక్కులు -- రూ.15,21,000?? కోదాడ టౌన్: 53 చెక్కులు -- రూ.20,83,000?? మోతె: 41 చెక్కులు -- రూ.17,06,550?? మునగాల: 34 చెక్కులు -- రూ.14,20,500?? నడిగూడెం: 40 చెక్కులు -- రూ.17,29,600?? ఇతరులు: 1 చెక్కు -- రూ.20,000 మొత్తం: 295 చెక్కులు -- రూ.1,22,42,85025వ విడతలో భాగంగా ఈరోజు కోదాడ మండలం, కోదాడ పట్టణం,



అనంతగిరి, చిలుకూరు మండలాల పరిధిలోని లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందజేయడం జరిగిందని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి తెలిపారు.అలాగే నేడు మోతె, మునగాల, నడిగూడెం మండలాల పరిధిలోని లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేయనున్నట్లు ఆమె వెల్లడించారు.పేద, మధ్యతరగతి కుటుంబాలకు వైద్య చికిత్స సమయంలో ఆర్థిక భరోసా కల్పించేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎల్ ఓ సి ద్వారా అందుతున్న సహాయాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సూచించారు.

రాజ్యాంగ సంస్థలను అప్రతిష్ట పాలు చేయడమే కాంగ్రెస్ నైజం

ఓటమి భయంతోనే ఓటు చోరీ డ్రామాలు



గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (సెప్టెంబర్ 28)

ప్రజాస్వామ్య వ్యవస్థలపై కాంగ్రెస్ దాడి ఎన్నికల్లో వరుస ఓటములతో దేశ ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన కాంగ్రెస్ పార్టీగద్వాల పట్టణంలోని డికె.బంగ్లా లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు మాట్లాడుతూ.కేంద్ర ఎన్నికల సంఘం (జజుజ) అత్యంత పారదర్శకంగా చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ꟻ×=) ప్రక్రియపై రాహుల్ గాంధీ కాంగ్రెస్ నేతలు చేస్తున్న ఆరోపణలు కేవలం వారి రాజకీయ దివాళా కోరతనానికి నిదర్శనం అని అన్నారు.సుప్రీంకోర్టు తీర్పును కూడా గౌరవించరా? అని ఈ ꟻ×= ప్రక్రియ అంతా చట్టబద్ధంగా, నిబంధనల ప్రకారమే జరుగుతోందని మే 27, 2026 న గౌరవ సర్వోన్నత న్యాయస్థానం (ꟻబజూతీవఎవ జశీబతీ) స్పష్టమైన తీర్పునిచ్చింది. సుప్రీంకోర్టే ఈ ప్రక్రియ చెల్లుబాటు అవుతుందని చెప్పిన తర్వాత కూడా, కాంగ్రెస్ పార్టీ ఇంకా అబద్ధాలను ప్రచారం చేయడం అంటే న్యాయవ్యవస్థను సైతం అవమానించడమే అవుతుందని అన్నారు.కాంగ్రెస్ పార్టీకి ఒక రాష్ట్రంలో ఒక నీతి, ఢిల్లీలో ఒక నీతి ఉంటుందా? కేరళలో వారి సొంత హోంమంత్రే "ꟻ×= ప్రక్రియ ద్వారా నకిలీ ఓట్లు, చనిపోయిన వారి ఓట్లు మరియు అక్రమ ఓటర్లను తొలగించడానికి వీలవుతుంది" అని అంగీకరించారు. తెలంగాణ, కర్ణాటక, కేరళ వంటి కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఇదే వ్యవస్థ ద్వారా ఎన్నికలు జరిగితే ఒప్పుకుంటారు.. కానీ వారు ఓడిపోయే రాష్ట్రాల్లో మాత్రం ఎన్నికల సంఘంపై నిందలు వేస్తారు. ఇది కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ వైఖరి అని అన్నారు.అక్రమ ఓట్ల తొలగింపుపై కాంగ్రెస్ ఎందుకు ఉలిక్కి పడుతోందని దేశ భద్రతకు ముప్పుగా మారిన అక్రమ చొరబాటుదారుల ఓట్లను, బోగస్ ఓట్లను తొలగించడం కాంగ్రెస్ పార్టీకి ఇష్టం లేదు. ఎందుకంటే ఆ బోగస్ ఓట్లే వారి రాజకీయాధారం. నిజమైన ఓటర్లకు సౌకర్యవంతంగా ఉండేలా, బూత్ లెవల్ అధికారులు (డీూూ) నేరుగా ఇళ్లకు వెళ్లి డాక్యుమెంట్లు సేకరిస్తారని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ఇంత పారదర్శకమైన ప్రక్రియను కాంగ్రెస్ ఎందుకు అడ్డుకోవాలని చూస్తోంది అని ప్రశ్నించారు. తెలంగాణలో ఈ ప్రక్రియను విజయవంతం కాకుండా చూసేందుకు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తోంది.కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీ వెంటనే దేశ ప్రజలకు, ఎన్నికల సంఘానికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎక్కోటే, శ్యామ్ రావు, బిజెపిఎం జిల్లా అధ్యక్షుడు బాబుల్ రెడ్డి, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దాస్, మండల అధ్యక్షుడు శ్రీనివాసులు,బిజెపి సీనియర్ నాయకులు మీర్జాపురం వెంకటేశ్వర్ రెడ్డి సద్దల కృష్ణ నరసింహ శెట్టి తదితరులు పాల్గొన్నారు

ఫార్మాసిటీ రద్దు చేయాలి భూములు మాకు ఇవ్వాలి

జీవో 31 రద్దు చేయాలని రైతుల డిమాండ్- ఇబ్రహీంపట్నం ప్రజాభవన్ వద్ద ఉద్రిక్తత

రైతులను పోలీస్‌స్టేషన్లకు తరలింపు -వినూత్నంగా బతుకమ్మతో నిరసన

ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 28 (మీడియాటుడే):

యాచారం ప్రాంతంలో ప్రతిపాదించిన ఫార్మాసిటీని రద్దు చేసి, ప్రభుత్వం సేకరించిన తమ భూములను తిరిగి అప్పగించాలని డిమాండ్ చేస్తూ ఫార్మా రైతులు సోమవారం ఇబ్రహీంపట్నంలో ఆందోళన చేపట్టారు. ఫార్మా వ్యతిరేక కమిటీ ఆధ్వర్యంలో ప్రజాభవన్ వద్ద పెద్ద సంఖ్యలో రైతులు చేరుకుని జీవో నం.31ను రద్దు చేయాలని, తమ భూములు తమకు తిరిగి ఇవ్వాలని నినాదాలు చేశారు. దీంతో అక్కడ కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది.ఎన్నికల సమయంలో ఫార్మాసిటీని రద్దు చేసి రైతుల భూములను తిరిగి ఇస్తామని హామీలు ఇచ్చినా, మూడేళ్లు గడిచినా అమలు కాలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ భూముల సమస్యను ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి చొరవ తీసుకుని పరిష్కరించాలని కోరారు. ఫార్మాసిటీ స్థానంలో ఫ్యూచర్ సిటీ పేరుతో తమ భూములను తీసుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని రైతులు ఆరోపించారు. అయితే ఈ ఆరోపణలపై ప్రభుత్వ, అధికారిక వర్గాల స్పందన తెలియాల్సి ఉంది. ఫార్మాసిటీపై ప్రభుత్వ వైఖరికి సంబంధించి గతంలోనూ స్పష్టతపై చర్చ కొనసాగింది.

ప్రజాభవన్ వద్ద ఉద్రిక్తత

రైతులు పెద్ద సంఖ్యలో చేరుకుని నినాదాలు చేయడంతో పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. ఆందోళనలో పాల్గొన్న పలువురు రైతులను వివిధ పోలీస్‌స్టేషన్లకు తరలించినట్లు రైతులు తెలిపారు. దీంతో ప్రజాభవన్ పరిసరాల్లో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.

మధ్యాహ్న భోజనంతో నిరసన

తమ భూములు తమకు ఇవ్వాలనే డిమాండ్‌ను వినూత్నంగా వ్యక్తం చేస్తూ రైతులు మధ్యాహ్న భోజన కార్యక్రమం నిర్వహించారు. "మా భూములు మాకు ఇవ్వాలి" అనే సందేశంతో చేపట్టిన నిరసనలో బతుకమ్మ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. రైతులు తమ సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు.

ఆర్టీసీ బస్సులో రైతు ఆత్మహత్యాయత్నం

ఇదిలా ఉండగా, భూముల సమస్యపై తీవ్ర ఆవేదనతో



ఆందోళనలో పాల్గొన్న ఓ ఫార్మా రైతు ఆర్టీసీ బస్సులో ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు రైతులు తెలిపారు. ఘటనపై పూర్తి వివరాలు, పోలీసుల అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది."హామీలు కాదు.. మా భూములు మాకు కావాలి" అంటూ రైతులు నినాదాలు చేశారు. జీవో నం.31ను రద్దు చేసి, తమ భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే వరకు భూ పోరాటాన్ని కొనసాగిస్తామని రైతులు స్పష్టం చేశారు.

రెడ్‌క్రాస్ వరంగల్ జిల్లా చైర్మన్‌గా భేతి అశోక్‌బాబు ఏకగ్రీవ ఎన్నిక



పాలడుగుల నాగరాజు, మీడియా టుడే,వరంగల్,సెప్టెంబర్ 28

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ వరంగల్ జిల్లా నూతన పాలకవర్గ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. జిల్లా చైర్మన్‌గా భేతి అశోక్‌బాబు,వైస్ చైర్మన్‌గా శానబోయిన రాజకుమార్, ట్రెజరర్‌గా బొల్లం శివ, స్టేట్ మేనేజింగ్ కమిటీ సభ్యుడిగా నాడెం శాంతికుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.మేనేజింగ్ కమిటీ సభ్యులుగా కుసుమ సత్యనారాయణ (రిటైర్డ్ తహసీల్దార్), తోట సంపత్, మండల పరుషరాములు, మామిడాల రమేష్‌బాబు,వద్ది రాజు,చొప్పరి సోమయ్య, ముల్క ప్రసాద్, పుల్లూరి వేణు, డాక్టర్ విద్యాసాగర్‌రెడ్డి, మోతె తిరుపతిరెడ్డి, డాక్టర్ గజవెల్లి రాజకుమార్ ఎన్నికయ్యారు.నూతనంగా ఎన్నికైన చైర్మన్, ఇతర పదవుల ప్రతినిధులకు పలువురు అభినందనలు తెలిపారు. అనంతరం నూతన పాలకవర్గ సభ్యులు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు, కలెక్టర్ డాక్టర్ సత్యశారదను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

అచ్చంపేటలో విద్యుత్ వైర్ల దొంగలను పట్టుకున్న కాలనీవాసులు



మీడియా టుడే అచ్చంపేట (సెప్టెంబర్ 28):

అచ్చంపేట మున్సిపాలిటీ పరిధిలోని పలకపల్లి రోడ్డు పక్కన నిర్మాణంలో ఉన్న ఇంట్లో విద్యుత్ వైర్లు చోరీ చేస్తున్న ముగ్గురు యువకులను స్థానికులు పట్టుకున్నారు. అనంతరం వారిని పోలీసులకు అప్పగించారు యువకుల దృశ్యాలు సిసి కెమెరాలు రికార్డు అయ్యాయి.ఇటీవల కొందరి ఇండ్లలో నల్లాలు విద్యుత్ వైర్లు చోరీకి గురైనట్లు స్థానికులు తెలిపారు.

చిన్నకిష్టాపూర్‌లో ఘనంగా పోషణ సంబరాలు

చిరుధాన్యాలతో ఆరోగ్యం.. తల్లులకు అవగాహన



జగదేవ్‌పూర్, సెప్టెంబర్ 28 (మీడియా టుడే):

చిన్నకిష్టాపూర్ గ్రామంలో సెక్టార్ స్థాయిలో పోషణ సంబరాలను ఘనంగా నిర్వహించారు. జణూా సరిత వేడుక్, పోషణ్ అభియాన్ కోఆర్డినేటర్ డాక్టర్ రాజశేఖర్, xజణూా సూపర్‌వైజర్ సంతోష ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించి, గర్భిణీ స్త్రీలకు సీమంతాలు నిర్వహించారు. అనంతరం చిరుధాన్యాల ప్రాధాన్యత, వాటిలో ఉండే పోషక విలువలు, ఆరోగ్య ప్రయోజనాలపై తల్లులకు అవగాహన కల్పించారు. చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు పోషకాహారం అందించడంలో కుటుంబ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.

సూర్యతండ విద్యార్థులకు ఎమ్మార్వో విద్యా సామగ్రి పంపిణీ

పాలడుగుల నాగరాజు, మీడియా టుడే,గీసుకొండ,సెప్టెంబర్ 28



మండలంలోని సూర్యతండ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని 12 మంది విద్యార్థులకు గీసుకొండ ఎమ్మార్వో ఎండి రియాజుద్దీన్ తన సొంత ఖర్చులతో స్కూల్ బ్యాగులు, పెన్నులు, కంపాస్ బాక్సులు,ఇతర విద్యా సామగ్రిని అందజేశారు.విద్యార్థుల అవసరాలను సర్పంచ్ బానోత్ రాఘవేంద్ర ఎమ్మార్వో దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించి మానవతా దృక్పథంతో సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుధారాణి, ఉపాధ్యాయుడు రజినీకాంత్, సూర్యతండ జీపీ ఓ రవికుమార్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

నశా ముక్త్ ప్రతిజ్ఞ చేసిన ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల విద్యార్థులు


పిట్టల క్రాంతి కుమార్ మీడియా టుడే
సిద్దిపేట జిల్లా
హుస్నాబాద్ సెప్టెంబర్ 28



సమాజాన్ని పట్టిపీడిస్తున్న మత్తు పదార్థాల మహమ్మారిని తరిమికొట్టి ఆరోగ్యకరమైన వ్యసన రహిత సమాజాన్ని నిర్మించడం కోసం నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంపై సోమవారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు.అనంతరం విద్యార్థులు అధ్యాపకులు కలిసి వ్యసనాలకు దూరం– వికాసానికి దగ్గర అంటూ నశా ముక్త్ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ ఎస్ రాజు మాట్లాడుతూ మాదకద్రవ్యాల బారిన పడిన వారిని నేరస్తులుగా చూడకుండా,సరైన వైద్యం, కౌన్సిలింగ్, పునరావాస కేంద్రాల ద్వారా వారిని సాధారణ జీవితం లోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని, నశా రహిత సమాజ నిర్మాణంలో విద్యార్థులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ఎస్ రాజు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి తిరునహరి రణధీర్ కుమార్ అధ్యాపకులు యస్.సత్యనారాయణ, వి. సదాశివ్, వి రజని, బి. వాల్య , ఎస్. వెంకట ముత్యం, సిహెచ్. విద్యాసాగర్, పి.చంద్రమోహన్, సిహెచ్. రాజిరెడ్డి,ఎం.వెంకటేష్, ఏ. మమత, గ్రంథ పాలకులు ఆర్.వాసవి,వెంకటసాయి,శ్వేత, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ

మర్కుక్,సెప్టెంబర్ 28, మీడియా టుడే



మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు చిన్నబోయిని రాజమణి లక్ష్మణ్ ఇంటి నిర్మాణానికి సోమవారం కొబ్బరికాయలు కొట్టి భూమి పూజ చేసిన గ్రామ సర్పంచ్ దుబ్బాసి భవాని బాలకిషన్,మాజీ ఎంపీపీ పాండు గౌడ్,మండల బిఆర్ఎస్ బిసి సెల్ అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్,ఉపసర్పంచ్ జుట్టు సుధాకర్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతామని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి నరేందర్,వార్డు మెంబర్ మ్యాకల శ్రీనివాస్, చిన్నబోయిని కృష్ణ,చెక్కల రాములు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన జిల్లా ఎస్పీ

ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు28/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఎస్పీకి నేరుగా వివరించారు. ప్రజలు అందించిన అర్జీలను ఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ప్రతి ఫిర్యాదును చట్టపరిధిలో, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా పరిశీలించి పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రజలకు పోలీస్ శాఖపై నమ్మకం కలిగేలా వారి సమస్యలపై త్వరితగతిన స్పందించాలని తెలిపారు.ప్రజలు తమ సమస్యలను పోలీస్ అధికారుల దృష్టికి తీసుకువచ్చేందుకు ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుంది అని జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్ తెలిపారు.

ఖమ్మం నగర కేంద్రంలో ఘనంగా పగడాల జన్మదిన వేడుకలు





మీడియా టుడే ఖమ్మం అర్బన్)

ఖమ్మం : నగర బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు పగడాల నాగరాజు జన్మదినాన్ని పురస్కరించుకొని ఖమ్మం నగర నియోజకవర్గ వ్యాప్తంగా నాయకులు, కార్యకర్తలు ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఖమ్మం కార్పొరేషన్ పలు డివిజన్ లలో అన్నదానం, పండ్ల పంపిణీ వంటి సేవా కార్యక్రమాలను చేపట్టారు.ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ సేవా కార్యక్రమాల్లో పగడాల నాగరాజు స్వయంగా పాల్గొని కార్యక్రమాలను ప్రారంభించారు. సేవా కార్యక్రమాల ద్వారా పుట్టినరోజు వేడుకలను ప్రజలకు ఉపయోగపడే విధంగా నిర్వహించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు.ఖమ్మం జిల్లా పార్టీ కార్యాలయం, తెలంగాణ భవన్ లో ఘన పుట్టినరోజు వేడుకలు నిర్వహించిన పార్టీ నాయకులు ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం, తెలంగాణ భవన్ లో శ్రీ పగడాల నాగరాజు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేయించి నాయకులు, కార్యకర్తలు వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఖమర్, మాజీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళి ప్రసాద్, కార్పొరేటర్లు మబ్బుల్, తోట రామారావు, కూరాకుల వలరాజు ,ముక్కల కమల కార్మిక విభాగం జిల్లా నాయకుడు పాషా, పార్టీ నాయకురాలు షకీనా, డివిజన్ అధ్యక్షులు, కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.వృద్ధాశ్రమంలో పండ్ల పంపిణీ, అన్నదాన కార్యక్రమాలుబల్లేపల్లిలోని మదర్ థెరిసా మానసిక దివ్యాంగుల ఆశ్రమం లో సిగ రమేష్, రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన పండ్ల మరియు బ్రేడ్స్ పంపిణీ కార్యక్రమాన్ని పగడాల నాగరాజు ప్రారంభించారు.దివ్యాంగులతో ఆప్యాయంగా మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.గాయత్రీ మానసిక దివ్యాంగుల అనాథాశ్రమంలో కొంపెల్లి కొంపల్లి నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పగడాల నాగరాజు పాల్గొని స్వయంగా భోజనం వడ్డించారు.శ్రీనివాస్ నగర్‌లోని నేను వున్నాను వృద్ధాశ్రమం లో సాగర్ ,నాగరాజు ,జావేద్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని కూడా స్వయంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, న్యాయవాదులు బిచ్చలా తిరుమల రావు ,మేకల సుగుణారావు పాలడుగు పాపారావు ,కొప్పెర నర్సింహారావు ,దడాల రఘు ,కోడి లింగయ్య,ఖయూమ్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని శ్రీ పగడాల నాగరాజు కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

సామాజిక కార్యకర్త పత్తేం శ్రీనివాస్‌కు స్వర్ణనంది అవార్డు ప్రధానం

శ్రీనివాస్ సామాజిక సేవలను గుర్తించిన మెగా హెల్పింగ్ ఫౌండేషన్

స్వర్ణనంది అవార్డు రావడం పట్ల పలువురు హర్షం శుభాకాంక్షలు





చిగురుమామిడి మండల రిపోర్టర్
మీడియా టుడే , సెప్టెంబర్
: చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామానికి చెందిన ప్రముఖ సామాజిక కార్యకర్త పత్తేం శ్రీనివాస్‌ను స్వర్ణానంది అవార్డు వరించింది.మెగా హెల్పింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా ఈవెంట్‌లో ఫౌండేషన్ నిర్వాహకులు పి.శిరీష రెడ్డి చేతుల మీదుగా ఆయన ఈ ఉత్తమ సామాజిక కార్యకర్త పురస్కారాన్ని అందుకున్నారు.గత 26సంవత్సరాలుగా శ్రీనివాస్ సమాజానికి చేసిన విశేష సేవలను గుర్తిస్తూ ఈ ఘన సన్మానం చేశారు.శ్రీనివాస్ 2001లో ఎన్ఎస్ఎస్ ద్వారా శ్రమదానం,పచ్చదనం కార్యక్రమాల్లో పాల్గొనడంతో పాటు హెచ్ఐవి,ఎయిడ్స్ వంటి వ్యాధులపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించారు. 2003లో చైతన్య యూత్ అసోసియేషన్ సభ్యుడిగా, అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టి సుందరగిరి గ్రామంలోనే కాకుండా మండల,జిల్లా స్థాయిల్లో ఎన్నో సామాజిక కార్యక్రమాలు నిర్వహించి ప్రజల్లో చైతన్యం నింపారు. తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొని ధూమ్ ధామ్ కళాబృందాలతో కలిసి గ్రామంలో ప్రజలు వర్ణిస్తూ కల్పించారు. అలాగే లీడ్ ఇండియా ఫౌండేషన్ ద్వారా ఎంతో మంది యువతకు మార్గనిర్దేశం చేస్తూ,మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం ఆశయాల సాధన కోసం నేటికీ కృషి చేస్తున్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన గ్రామ జ్యోతి కార్యక్రమంలో ఆయన చురుగ్గా పాల్గొన్నారు.ప్రతిమ ఫౌండేషన్ భాగస్వామ్యంతో ఎంతో మంది నిరుపేద రోగులకు ప్రతిమ హాస్పిటల్‌లో ఉచిత వైద్యం అందేలా శ్రీనివాస్ సహకారం అందించారు.గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని నిరుద్యోగ యువతను గుర్తించి,వారికి ప్రతిమ ఫౌండేషన్ స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సుల ద్వారా హౌస్ వైరింగ్,బైక్ మెకానిక్, ఏసీ మెకానిక్,జేసీబీ ఆపరేటర్ వంటి సాంకేతిక రంగాలలో శిక్షణ ఇప్పించి ఉపాధి అవకాశాలు కల్పించారు.దీనితో పాటు ఆకర్ ఆశ హాస్పిటల్ శస్త్రచికిత్స విభాగంతో కలిసి గ్రహణమొర్రి,బర్నింగ్ వంటి సమస్యలతో బాధపడుతున్న ఎంతో మంది రోగులకు ఉచిత సర్జరీలు చేయించి చేయూతనిచ్చారు. శ్రీనివాస్ ప్రస్తుతం చిగురుమామిడి జనంసాక్షి రిపోర్టర్ గా పనిచేస్తున్నారు.రెండు దశాబ్దాలుగా నిరంతరాయంగా సామాజిక సేవలో కొనసాగుతున్న పత్తేం శ్రీనివాస్‌కు హెల్పింగ్ ఫౌండేషన్ పి శిరీష రెడ్డి ఆధ్వర్యంలో మెగా ఈవెంట్స్ లో ప్రథాని రామకృష్ణ గౌడ్ ఛాంబర్ ఆఫ్ చైర్మన్,రిటైర్డ్ ఐపీఎస్ రత్న,ఫిలిం యాక్టర్ గౌతమ్ రాజు ఫిలిం డైరెక్టర్ చెన్నివెల్లి మణికుమార్,విశ్వక్ సినిమా మూవీ డైరెక్టర్ వేణుల చేతుల మీదుగా స్వర్ణానంది పురస్కారం దక్కడం పట్ల మండల ప్రజలు,యువత హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు తెలియజేస్తున్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



పిట్టల క్రాంతి కుమార్ మీడియా టుడే సిద్దిపేట జిల్లా
హుస్నాబాద్ సెప్టెంబర్ 28
: మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వి. లలిత సూచించారు. సోమవారం హుస్నాబాద్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపాల్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొని మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ వాటి నిర్మూలనకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వి. లలిత మాట్లాడుతూ విద్యార్థినులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి పట్టుదలతో చదివి తమ లక్ష్యాలను సాధించాలన్నారు. మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై సమాజంలోని ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. కళాశాల స్టూడెంట్ కౌన్సిలర్, మాదకద్రవ్యాల నిర్మూలన కన్వీనర్ టి. నిర్మలదేవి మాట్లాడుతూ విద్యార్థినులు మాదకద్రవ్యాల ప్రభావం, వాటి వల్ల కలిగే నష్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డి. కర్ణాకర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల నిర్మూలనపై సమాజంలో అవగాహన కల్పించడంతోపాటు సామాజిక కార్యక్రమాల్లో విద్యార్థినులు చురుకుగా పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బి. లక్ష్మయ్య, ఏ. సంపత్, డి. రవీందర్, ఎస్. సదానందం, కే. స్వరూప, ఎస్. కవిత, జి. కవిత, ఆస్మా పిర్దోస్, ఓ. రాణి, జూనియర్ అసిస్టెంట్లు కే. గీతాంజలి, ఎస్. రాములు, రికార్డు అసిస్టెంట్ టి. రమాదేవి, విద్యార్థినులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

ప్రజల్లో పోలీస్ వ్యవస్థ పై నమ్మకాన్ని పెంచాలి

సిపి రష్మీ పెరుమాళ్


మార్కు కు, సెప్టెంబర్ 28, మీడియా టుడే



సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మార్కుక్ పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీలలో భాగంగా సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాళ్, ఐపీఎస్ సోమవారం సందర్శించి, తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న కమిషనర్‌కు మార్కుక్ ఎస్ఐ యూనుస్ అహ్మద్ అలీ ముందుగా సిబ్బందితో రిపోర్ట్ చేసి , అనంతరం ఎస్ఐ పరేడ్ నిర్వహిస్తే సిపి పరిశీలించారు. అనంతరం సిబ్బంది యొక్క కిట్ ఆర్టికల్స్‌ను, పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న కేసులకు సంబంధించిన వాహనాలను తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను, రికార్డులు మరియు అన్ని వర్టికల్స్ పనితీరును సీపీ క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ: ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది విధుల్లో క్రమశిక్షణ, సమయపాలన ఖచ్చితంగా పాటించాలి. గౌరవప్రదంగా, నిబద్ధతతో విధులు నిర్వహించాలి. ప్రజల సమస్యలను ఓపికగా విని, వాటిని త్వరితగతిన పరిష్కరించాలి. కమ్యూనిటీ పోలీసింగ్‌కు అధిక ప్రాధాన్యతనిస్తూ ప్రజల్లో పోలీసు వ్యవస్థపై నమ్మకాన్ని పెంచాలి అని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు, నేరాల నియంత్రణకు ప్రతి గ్రామంలో 'సిద్దిపేట సురక్ష నేత్ర' కార్యక్రమంలో భాగంగా సీసీటీవీ కెమెరాల నిఘాను పెంచేలా ఎస్ఐ చర్యలు తీసుకోవాలి. గ్రామాల్లోని యువతకు 'సిద్దిపేట పోలీస్ ఉద్యోగ మిత్ర' ప్రోగ్రామ్ ద్వారా అవగాహన కల్పించి, వారికీ సరైన దిశానిర్దేశం చేయాలి అని , విధుల్లో బిజీగా ఉంటూ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. "నివారణే మేలైన మార్గం" అనే సూత్రాన్ని గుర్తుచేస్తూ, సిబ్బంది అంతా తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.అనంతరం సిబ్బంది యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రతి వర్టికల్ ఇన్‌చార్జ్ తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని ఆదేశించారు. ఈ తనికిలో గజ్వేల్ ఏసిపి నరసింహులు, గజ్వేల్ రూరల్ సీఐ రవి రాజు , ఎస్ఐ యూనుస్ అహ్మద్ అలీ , సిబ్బంది పాల్గొన్నారు.

స్వచ్ఛ ఆటో, టిప్పర్ కార్మిక వ్యవస్థను ప్రైవేటు సంస్థ రాంకీకి అప్పగించవద్దు

కార్మికుల స్వయం ఉపాధి, సామాజిక భద్రతను ప్రభుత్వం కాపాడాలి - మానవ హక్కుల వేదిక డిమాండ్,Human Rights Forum



"మనిషిని మనిషిగా చూడడం సమానత్వానికి, పాలకులుకూడా వేల్మంది పాకాలమీద మానవ హక్కుల పాకాలు"
- శ్రీ. బాలగోపాల్

మానవ హక్కుల వేదిక
Human Rights Forum (HRF)
Telangana State Committee

PRESIDENT
Athram Bhujangarao
Utnoor
Ph: 9440585605
ab9440585605@gmail.com

VICE PRESIDENTS
V. Balraj
Hyderabad
Ph: 9440939180
balraj.vuppala@gmail.com

S.K. Khader Babu
Khammam
Ph: 9848478031
skkhaderbabu99@gmail.com

B. Raju
Warangal
Ph: 9490939038
brhrfwgl@gmail.com

GENERAL SECRETARY
Dr. S. Thirupathaiah
Jammikunta
Karimnagar district
Ph: 9849228212
drthirupathi.ped@gmail.com

SECRETARIES
N. Amar
Vikarabad
Ph: 9959082023
amarfsf@gmail.com

Shaik Ahmed
Medak
Ph: 8500207963
ahmed786sk@gmail.com

T. Harikrishna
Warangal
Ph: 9494037288
thkwgl@gmail.com

PUBLICATIONS EDITOR
K. Anuradha
Vishakapatnam
Ph: 9701924796
anuradha_kavuri@yahoo.co.in

Date : Dt.28-09-2026

స్వచ్ఛ ఆటో, టిప్పర్ కార్మిక వ్యవస్థను ప్రైవేటు సంస్థ రాంకీకి అప్పగించవద్దు; కార్మికుల స్వయం ఉపాధి, సామాజిక భద్రతను ప్రభుత్వం కాపాడాలి - మానవ హక్కుల వేదిక డిమాండ్

హైదరాబాద్ నగరంలో ప్రజల ఇళ్ల నుంచి, దుకాణాలు, హోటళ్లు, ఇతర వాణిజ్య, సంస్థల నుంచి ప్రతిరోజూ చెత్తను సేకరించి, జీహెచ్ఎంసీ నిర్దేశించిన ప్రాంతాలకు తరలించే స్వచ్ఛ ఆటోలు, టిప్పర్లు, ట్రాలీల కార్మిక వ్యవస్థను ప్రైవేటు సంస్థకు అప్పగించే చర్యలను ప్రభుత్వం నిలిపివేయాలని మానవ హక్కుల వేదిక డిమాండ్ చేస్తోంది.గత రెండు దశాబ్దాలుగా హైదరాబాద్‌లో చెత్త సేకరణ, తరలింపు కోసం ఈ విధానం అమలులో ఉంది. గత ప్రభుత్వం సబ్సిడీపై దళిత, వెనుకబడిన వర్గాలకు చెందిన కార్మికులకు సుమారు 4,750 స్వచ్ఛ చెత్త తరలింపు వాహనాలను అందించింది. ఈరంగం లో ఉపాధికి అవకాశం ఉందని,నిరుద్యోగులు గత 20 సంవత్సరాల్లో సుమారు 15,000 మంది కార్మికులు స్వంతంగా ఆటోలు, ట్రాలీలు తదితర వాహనాలను సమకూర్చుకుని చెత్త సేకరణ, తరలింపు ద్వారా స్వయం ఉపాధి పొందుతున్నారు.ఈ కార్మికులు ప్రజల ఇళ్ల నుంచి, దుకాణాలు, హోటళ్లు, ఇతర సంస్థల నుంచి చెత్తను సేకరించి, అందుకోసం కొంత తీసుకుంటూ తమ జీవనోపాధిని కొనసాగిస్తున్నారు. ఈ విధంగా వారు తమ స్వంత శ్రమ,ఆర్థిక వనరులు సమకూర్చుకొని,దాదాపు 10 వేల వాహనాలను ఖరీదు చేసి,ఒక వికేంద్రీకృత చెత్త సేకరణ, తరలింపు వ్యవస్థను ఏర్పరచుకున్నారు.ప్రస్తుతం సేకరించిన చెత్తను జీహెచ్ఎంసీ నిర్దేశించిన ప్రాంతాలకు తరలించిన అనంతరం, అక్కడి నుంచి రాంకీ ఎన్విరో ఇంజనీర్స్ సంస్థకు చెందిన వాహనాల ద్వారా జవహర్‌నగర్‌లోని ప్రధాన డంపింగ్ యార్డుకు తరలిస్తున్నారు.అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే ఉన్న ఈ స్వచ్ఛ ఆటో, టిప్పర్ కార్మిక స్వయం ఉపాధి వ్యవస్థను, అందులో ఆధారపడి జీవిస్తున్న వేలాది మంది కార్మికులతో సహా, ఒక ప్రైవేటు సంస్థకు అప్పగించే ప్రయత్నం చేస్తు శీదని తెలుస్తోంది. ఈ చర్య అమలైతే, తమ స్వంత శ్రమతో ఏర్పరచుకున్న స్వయం ఉపాధి అవకాశాలను కోల్పోయే ప్రమాదం కార్మికులకు ఏర్పడుతుంది. అంతేకాకుండా వారి జీవనోపాధి, సామాజిక భద్రతపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది.తమను మున్సిపల్ శాఖ ఆధీనంలోనే కొనసాగించాలని, తమ ఉపాధికి భద్రత కల్పించడంతో పాటు పెన్షన్, ఆరోగ్య భద్రత, బీమా తదితర సామాజిక భద్రతా సౌకర్యాలతో కూడిన వ్యవస్థను ఏర్పాటు చేయాలని స్వచ్ఛ ఆటో, టిప్పర్ కార్మికులు కొంతకాలంగా ఆందోళన చేస్తున్నారు.ప్రజారోగ్యం, పారిశుద్ధ్యం వంటి కీలకమైన ప్రజా సేవలను నిర్వహిస్తున్న కార్మికుల జీవనోపాధిని ప్రైవేటీకరణ పేరుతో దెబ్బతీయడం చాలా అన్యాయం. ఇప్పటికే తమ స్వంత శ్రమ,స్వంత పెట్టుబడితో ఏర్పరచుకున్న ఈ కార్మికుల స్వయం ఉపాధి వ్యవస్థను మరింత బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. స్వచ్ఛ ఆటో, టిప్పర్, ట్రాలీ కార్మిక వ్యవస్థను రాంకీ వంటి ప్రైవేటు సంస్థకు అప్పగించవద్దని;ఈ కార్మికులు నిర్మించుకున్న వ్యవస్థ ను, మరింత పటిష్టం చేయాలని,వారికి ఆరోగ్య బీమా, ప్రమాద బీమా, పెన్షన్ తదితర సామాజిక భద్రతా సౌకర్యాలతో కూడిన సమగ్ర సంక్షేమ వ్యవస్థను ఏర్పాటు చేయాలని,చెత్త సేకరణ, తరలింపు రంగంలో పనిచేస్తున్న వేలాది మంది కార్మికుల జీవనోపాధికి ప్రభుత్వం పూర్తి రక్షణ కల్పించాలనిమానవ హక్కుల వేదిక తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది.ఎస్. జీవన్ కుమార్,ఉభయ రాష్ట్రాల సమన్వయ కమిటీ సభ్యుడుడా. తిరుపతయ్య,రాష్ట్ర ప్రధాన కార్యదర్శిసంజీవ్,నగర ప్రధాన కార్యదర్శి

బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, సెప్టెంబర్ 28:
హైదరాబాద్ నగరంలో ప్రజల ఇళ్ల నుంచి, దుకాణాలు, హోటళ్లు, ఇతర వాణిజ్య, సంస్థల నుంచి ప్రతిరోజూ చెత్తను సేకరించి, జీహెచ్ఎంసీ నిర్దేశించిన ప్రాంతాలకు తరలించే స్వచ్ఛ ఆటోలు, టిప్పర్లు, ట్రాలీల కార్మిక వ్యవస్థను ప్రైవేటు సంస్థకు అప్పగించే చర్యలను ప్రభుత్వం నిలిపివేయాలని మానవ

కృష్ణజింకను వేటాడి.. మాంసంతో పట్టుబడ్డ 9 మంది

షాద్‌నగర్‌లో పోలీస్, ఎస్‌వోటీ, అటవీశాఖ అధికారుల సంయుక్త ఆపరేషన్



మీడియా టుడే షాద్నగర్ సెప్టెంబర్ 29

షాద్‌నగర్: కృష్ణజింకను వేటాడి, దాని మాంసాన్ని ముక్కలుగా నరికి హైదరాబాద్‌కు తరలిస్తున్న తొమ్మిది మంది వ్యక్తులను షాద్‌నగర్ పోలీసులు, ఎస్‌వోటీ, అటవీశాఖ అధికారులు సంయుక్తంగా పట్టుకున్నారు. నిందితుల నుంచి లైసెన్స్‌డ్ రైఫిల్, బుల్లెట్లు, సుమారు 13 కిలోల కృష్ణజింక మాంసం, రెండు వాహనాలు, సెల్‌ఫోన్లు, నగదు తదితరాలను స్వాధీనం చేసుకున్నారు.రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ డీసీపీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో డీసీపీ శిరీష రాఘవేంద్ర కేసు వివరాలను వెల్లడించారు. పోలీసుల వివరాల ప్రకారం.. సెప్టెంబర్ 26న అర్ధరాత్రి హైదరాబాద్‌కు చెందిన తొమ్మిది మంది కార్లలో నారాయణపేట జిల్లా మరికల్ అటవీ ప్రాంతానికి వెళ్లారు. మరుసటి రోజు ఉదయం లైసెన్స్‌డ్ తుపాకీతో కృష్ణజింకను వేటాడి చంపిన అనంతరం, మాంసాన్ని ముక్కలుగా చేసి ప్యాక్ చేసుకుని హైదరాబాద్‌కు బయలుదేరినట్లు పోలీసులు తెలిపారు.విశ్వసనీయ సమాచారం మేరకు రాయకల్ టోల్‌ప్లాజా సమీపంలో పోలీసులు తనిఖీలు చేపట్టగా నిందితులు పట్టుబడ్డారు. విచారణలో కృష్ణజింకను తామే వేటాడినట్లు వారు వెల్లడించినట్లు అధికారులు తెలిపారు.స్వాధీనం చేసుకున్న వస్తువులు:. 315 రైఫిల్‌టెలిస్కోప్, సైలెన్సర్19 బుల్లెట్లుసుమారు 13 కిలోల కృష్ణజింక మాంసంనల్లటి స్కార్పియో, సుజుకి ఎస్-క్రాస్ వాహనాలు8 స్మార్ట్‌ఫోన్లురూ.28,590 నగదు2 టార్చ్‌లైట్లుక్యాసన్ కెమెరానిందితులు ఎం.డి. హాజీ ఉద్దీన్, మీర్ ముక్తార్ అలీ, ఎం.డి. తాజుముల్, మీర్ రాజా అలీ ఖాన్, ఖుర్రం ఖాన్, సయ్యద్ సల్మాన్ అలీ, ఎం.డి. అఫ్రోజ్ ఖాన్, ఎం.డి. అబ్దుల్ అజీజ్, ఎం.డి. రియాజ్‌గా పోలీసులు గుర్తించారు.నిందితులపై వన్యప్రాణి సంరక్షణ చట్టం-1972లోని సెక్షన్లు 9, 39, 50, 51, 57, అలాగే ఆర్మ్స్ యాక్ట్ సెక్షన్ 30 కింద కేసులు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.వన్యప్రాణులను వేటాడటం, చంపడం, వాటి మాంసాన్ని అక్రమంగా తరలించడం లేదా విక్రయించడం చట్టరీత్యా తీవ్రమైన నేరమని డీసీపీ శిరీష రాఘవేంద్ర హెచ్చరించారు. అక్రమ వేటకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. వన్యప్రాణుల అక్రమ వేటకు సంబంధించిన సమాచారం తెలిస్తే 1800-425-5364, 040-23231440 నంబర్లకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు.మీడియా సమావేశంలో ఏసీపీ లక్ష్మీనారాయణ, పట్టణ సీఐ సీతారాం, ఎస్‌వోటీ పోలీసులు, అటవీశాఖ అధికారులు పాల్గొన్నారు.

నర్సంపేట ఆర్టీసీ డ్రైవర్ల దురుసు ప్రవర్తన ఏమిటని ప్రశ్నిస్తున్న ప్రయాణికులు

ప్రయాణికుల ఆరోపణలపై ఆర్టీసీ అధికారులు స్పందించాలంటున్న ప్రజలు

పాలడుగుల నాగరాజు,మీడియా టుడే,
రంగల్,సెప్టెంబర్ 28

నర్సంపేట ఆర్టీసీ డిపోకు చెందిన కొందరు బస్సు డ్రైవర్లు ప్రయాణికుల పట్ల దురుసుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,ఆర్టీసీ అధికారులు ఈ వ్యవహారంపై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.సోమ వారం ఉదయం కొమ్మాల గ్రామంలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ దర్వాజ రిక్వెస్ట్ బస్‌స్టాప్ వద్ద జరిగిన ఘటనపై ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేశారు. సెప్టెంబర్ 28న ఉదయం సుమారు 6:15 గంటలకు నర్సంపేట నుంచి వరంగల్ వైపు వెళ్తున్న యూ03 0004 నంబర్ గల బస్సును ఓ ప్రయాణికురాలు ఆపాలని కోరినట్లు తెలిపారు.డ్రైవర్ బస్సును ఆపినప్పటికీ, ప్రయాణికురాలు బస్సులో ఎక్కే క్రమంలోనే బస్సును కదిలించడంతో ఆమె కిందపడేంత ప్రమాదకర పరిస్థితి ఏర్పడిందని ప్రత్యక్షంగా ఉన్న ప్రయాణికులు ఆరోపించారు.అనంతరం డ్రైవర్ బస్సును వేగంగా ముందుకు తీసుకెళ్లినట్లు తెలిపారు.అదే సమయంలో వెనుక నుంచి నర్సంపేట డిపోకు చెందిన డీలక్స్ బస్సు వెళ్లిపోవడంతో ప్రయాణికురాలు ఈ బస్సు ఆపకున్న డిలక్స్ బస్సు ఆగేది అని తీవ్ర నిరాశకు గురైనట్లు పేర్కొన్నారు.ఈ ఘటనను చూసిన అక్కడి ప్రయాణికులు, "నర్సంపేట డిపోకు చెందిన కొందరు డ్రైవర్లు ప్రయాణికులతో ఎందుకు దురుసుగా ప్రవర్తిస్తున్నారు?" అంటూ చర్చించుకున్నట్లు తెలిపారు.

బస్సు స్టాప్‌లపై అధికారుల స్పందన ఏది?

వివిధ గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని, రిక్వెస్ట్ బస్‌స్టాప్‌ల వద్ద బస్సులను నిలిపేలా చర్యలు తీసుకోవాలని ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు పలుమార్లు ఆర్టీసీ అధికారులకు తీర్మానాలు, వినతిపత్రాలు అందజేసినప్పటికీ తగిన స్పందన లేదనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.ప్రయాణికుల భద్రత,ముఖ్యంగా ఉదయం వేళల్లో మహిళలు, వృద్ధులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఆర్టీసీ అధికారులు బస్సు సిబ్బందికి తగిన సూచనలు ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు.ప్రయాణికులతో దురుసుగా ప్రవర్తించడం, బస్సు ఎక్కే సమయంలో నిర్లక్ష్యంగా వాహనాన్ని కదిలించడం వంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. కొమ్మాల వద్ద జరిగిన ఘటనపై సమగ్ర విచారణ జరిపి, సీసీ కెమెరా లేదా ఇతర అందుబాటులో ఉన్న ఆధారాలను పరిశీలించి వాస్తవాలను నిర్ధారించాలని, బాధ్యులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని,ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తున్న డ్రైవర్లపై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

ఆపదలో అండగా నిలిచిన మాజీ సర్పంచ్ రాజునాయక్



యాచారం,సెప్టెంబర్ 28 (మీడియా టుడే)

మండలంలోని నందివనపర్తి గ్రామానికి చెందిన పంది నర్సింహా అనారోగ్యంతో మృతి చెందడంతో మాజీ సర్పంచ్ డా. రాజునాయక్ ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేసి, కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జెనిగే శ్రీశైలం, మాజీ ఉపసర్పంచ్, వార్డు సభ్యులు మూడేడ్ల గోవర్ధన్ రెడ్డి, యంజాల విజేత చంద్రకాంత్, నిట్టి బీరప్ప, కందికంటి రాందాస్, కొంగరి బిక్షపతి, పంది సురేష్, ముల పవన్ తదితరులు పాల్గొన్నారు.

హేమనగర్‌లో విద్యుత్ అంతరాయం ఏఈ వినయ్‌కుమార్‌రెడ్డి


33 కేవీ టవర్ పనులతో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా నిలిపివేత

మీడియా టుడే, సెప్టెంబర్ 28, ఉప్పల్: 33 కేవీ టవర్ ఏర్పాటు పనుల కారణంగా సెప్టెంబర్ 29న హేమనగర్ ఫీడర్ పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనుందని చిల్కానగర్ ఏఈ వినయ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు హేమనగర్, సాయిభవాని నగర్, గాయత్రి హిల్స్, మల్లయ్యనగర్, వాసవినగర్, సప్తగిరి కాలనీ, నార్త్ బాలాజీ హిల్స్, తిరుమల మెడోస్, రెడ్డీస్ కాలనీల్లో సరఫరా నిలిచిపోతుందని పేర్కొన్నారు. వినియోగదారులు ముందస్తు ఏర్పాట్లు చేసుకుని సహకరించాలని కోరారు00

పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలి

ఫారం--18 ద్వారా దరఖాస్తు చేయాలి

బీజేపీ పట్టణ అధ్యక్షుడు గన్నోజు బాబీదేవ్



మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి
సెప్టెంబర్ 28

అర్హత కలిగిన పట్టభద్రులు తప్పనిసరిగా ఫారం--18 ద్వారా ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు గన్నోజు బాబీదేవ్ సూచించారు. తెలంగాణ శాసనమండలిలోని పట్టభద్రుల నియోజకవర్గాల ఓటరు జాబితా పునఃసిద్ధీకరణకు సంబంధించిన షెడ్యూల్ విడుదలైందని తెలిపారు.2026 నవంబర్ 1 నాటికి పట్టభద్రులై కనీసం మూడేళ్లు పూర్తయిన వారు పట్టభద్రుల నియోజకవర్గ ఓటరుగా నమోదు చేసుకునేందుకు అర్హులని పేర్కొన్నారు. సాధారణ శాసనసభ, లోక్‌సభ ఎన్నికల ఓటరు జాబితా మాదిరిగా పట్టభద్రుల నియోజకవర్గ ఓటర్ల జాబితా శాశ్వతంగా ఉండదని తెలిపారు.గతంలో పట్టభద్రుల నియోజకవర్గంలో ఓటు హక్కు కలిగి ఉన్న వారు సైతం కొత్తగా ఫారం--18 ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని బాబీదేవ్ వివరించారు. అర్హులైన పట్టభద్రులు ఎన్నికల ప్రధాన అధికారి వెబ్‌సైట్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. నిర్దిష్ట గడువులోగా ఫారం--18 సమర్పించి ఓటరు జాబితాలో తమ పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను పాటిస్తూ అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు గన్నోజు బాబీదేవ్ విజ్ఞప్తి చేశారు.

మల్లంపల్లి అంగడి స్థలం ఎక్కడ

1972లో గ్రామం కోసం ఇచ్చిన రెండు ఎకరాలు.

ఐదు దశాబ్దాలుగా అంతుచిక్కని హక్కులు

2016లో కోర్టు తీర్పు.. అయినా హద్దులు తేల్చని అధికారులు

ప్రజావాణిలో ఫిర్యాదు చేసినా కదలని యంత్రాంగం.. భూమి ఎవరికి?

మల్లంపల్లి, సెప్టెంబర్ 28 (మీడియా టుడే):


ఐదు దశాబ్దాల క్రితం గ్రామ అవసరాల కోసం అందించినట్లు చెబుతున్న రెండు ఎకరాల విలువైన భూమి నేడు ఎక్కడుంది? ఎవరి ఆధీనంలో ఉంది? రికార్డుల్లో దాని స్థితి ఏమిటి? అనే ప్రశ్నలు మల్లంపల్లి ప్రజల్లో తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. సర్వే నంబర్ 1లో జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న ఈ భూమికి సంబంధించి వివాదం సంవత్సరాలుగా కొనసాగుతున్నా.. అధికారికంగా హద్దులు నిర్ణయించి పూర్తి స్థాయి పరిష్కారం చూపడంలో అధికారులు ఎందుకు విఫలమయ్యారన్నది ప్రశ్నార్థకంగా మారింది.

గ్రామం కోసం ఇచ్చిన భూమి.. ఇప్పుడు ఎవరి ఆధీనంలో?

1972లో పట్వారి రామనాథం అంగడి సంత నిర్వహణ కోసం తనకు చెందిన రెండు ఎకరాల స్థలాన్ని గ్రామానికి అందించినట్లు స్థానికులు చెబుతున్నారు. అప్పట్లో జాతీయ రహదారిపై సంత నిర్వహణతో భద్రతా సమస్యలు తలెత్తడంతో పోలీసుల సూచనల మేరకు ఈ స్థలంలో అంగడి నిర్వహించినట్లు గ్రామస్తులు పేర్కొంటున్నారు.అయితే గ్రామ అవసరాల కోసం ఉపయోగించినట్లు చెబుతున్న ఆ భూమి కాలక్రమంలో వివాదంలోకి వెళ్లింది. ప్రస్తుతం దాని హక్కులు, స్వాధీనం, రికార్డుల పరిస్థితిపై స్పష్టత లేకపోవడమే అసలు సమస్యగా కనిపిస్తోంది.

2010లో ఘర్షణ.. 16 మందికి జైలుభూమి విషయంలో 2010లో వివాదం తీవ్ర రూపం

దాల్చినట్లు స్థానికులు చెబుతున్నారు. ఘర్షణలు, పోలీసు కేసులు, కోర్టు వ్యవహారాలతో సమస్య మరింత జటిలమైంది. ఈ ఘటనకు సంబంధించి 16 మంది జైలుకు వెళ్లిన పరిస్థితి ఏర్పడిందని గ్రామస్తులు గుర్తుచేస్తున్నారు.ఒక భూమి వివాదం ఇంతటి స్థాయికి చేరినప్పటికీ, దాని అసలు హక్కులు ఏమిటో అధికారికంగా తేల్చే ప్రక్రియ ఎందుకు పూర్తికాలేదన్నది ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మారింది.2016 కోర్టు తీర్పు.. మరి అమలు ఎక్కడ?ఈ భూమికి సంబంధించి 2016లో కోర్టు తీర్పు వెలువడినట్లు స్థానికులు చెబుతున్నారు. తీర్పు అనంతరం అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి హద్దులు నిర్ణయించి, గ్రామపంచాయతీకి సంబంధించిన రెండు ఎకరాల భూమిని స్పష్టంగా గుర్తించాల్సి ఉందని వారు పేర్కొంటున్నారు.యితే తీర్పు వెలువడి సంవత్సరాలు గడిచినా భూమి స్థితిగతులపై స్పష్టత లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. కోర్టు తీర్పు ఉన్నప్పుడు దాని అమలు ఎందుకు జరగలేదు? సర్వే ఎందుకు పూర్తికాలేదు? హద్దులు ఎందుకు నిర్ణయించలేదు? అన్న ప్రశ్నలకు అధికారులే సమాధానం చెప్పాల్సి ఉంది.ప్రజావాణిలో ఫిర్యాదు.. ఫైల్ ఎక్కడ ఆగింది?భూమి వివరాలను పూర్తిగా పరిశీలించి, రికార్డుల ప్రకారం హక్కులు నిర్ధారించి, కోర్టు ఉత్తర్వులను అమలు చేయాలని కోరుతూ గ్రామస్తులు జిల్లా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ నెల 17న మల్లంపల్లిలో నిర్వహించిన ప్రజావాణిలోనూ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.అయినా ఇప్పటివరకు స్పష్టమైన చర్యలు కనిపించకపోవడంతో ప్రజావాణిలో ఇచ్చిన ఫిర్యాదు ఏ దశలో ఉంది? ఏ అధికారి వద్ద పెండింగ్‌లో ఉంది? క్షేత్రస్థాయి విచారణ ఎప్పుడు జరుగుతుంది? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.భూమి విలువ పెరిగింది.. స్పష్టత మాత్రం రాలేదుజాతీయ రహదారికి ఆనుకుని ఉండటంతో ఈ రెండు ఎకరాల భూమికి ప్రస్తుతం భారీ విలువ ఉందని స్థానికులు చెబుతున్నారు. భూమి విలువ పెరుగుతున్న కొద్దీ దాని హక్కులు, రికార్డులు, స్వాధీనంపై స్పష్టత మరింత అవసరం. కానీ దశాబ్దాలు గడిచినా వివాదం కొనసాగుతుండటంపై గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.కొత్త మండలానికి భూమి అవసరం.. గ్రామ భూమి రక్షణ ఎప్పుడు? 2023లో మల్లంపల్లి మండలంగా ఏర్పడిన తర్వాత ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజా అవసరాల కోసం స్థలాల అవసరం పెరిగింది. ఈ పరిస్థితుల్లో గ్రామ ప్రయోజనాల కోసం గతంలో కేటాయించిన భూమి వాస్తవంగా పంచాయతీకి చెందినదైతే, దానిని రక్షించి ప్రజా అవసరాలకు వినియోగించాలనే డిమాండ్ వినిపిస్తోంది.అసలు తేలాల్సింది ఇదే..1972లో గ్రామం కోసం ఇచ్చినట్లు చెబుతున్న రెండు ఎకరాల భూమి రికార్డుల్లో ఎలా నమోదై ఉంది?016 కోర్టు తీర్పులో అసలు ఏముంది?తీర్పు అమలులోకి ఎందుకు రాలేదు?ప్రస్తుతం భూమి ఎవరి ఆధీనంలో ఉంది? అధికారులు క్షేత్రస్థాయి సర్వే ఎందుకు నిర్వహించలేదు?ప్రజావాణి ఫిర్యాదుపై ఇప్పటివరకు తీసుకున్న చర్యలేమిటి?ఈ ప్రశ్నలకు అధికారిక రికార్డులు, కోర్టు ఉత్తర్వులు, క్షేత్రస్థాయి సర్వే ఆధారంగా సమాధానం రావాల్సి ఉంది. గ్రామం కోసం 1972లో ఇచ్చినట్లు చెబుతున్న భూమి 2026లోనూ మిస్టరీగానే మిగలడం.. పరిపాలనా వ్యవస్థకు ఒక ప్రశ్నగా నిలుస్తోంది.



లయన్స్ క్లబ్ ఆఫ్ భువనగిరి ఫోర్ట్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత అల్పాహారం



ఆలేరు ఆర్సీ,సెప్టెంబరు 28/మీడియా టుడే:

ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స కు వచ్చేవాళ్లు వాళ్ళకు సహాయకులుగా వచ్చే వారికి అల్పాహారాన్ని ఉచితంగా అందించాలన్న సంకల్పంతో లయన్స్ క్లబ్ ఆఫ్ భువనగిరి ఫోర్ట్ ఆధ్వర్యంలో శ్రీ స్వర్ణగిరి వెంకటేశ్వర స్వామి దేవాలయం సహాయ సహకారాలతో సంయుక్తంగా ప్రతిరోజు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడానికి పూనుకుంది.సోమవారం జిల్లా లయన్స్ క్లబ్ గవర్నర్ భువనగిరి లయన్స్ క్లబ్ ఆఫ్ భువనగిరి ఫోర్ట్ అధ్యక్షులు రంగా కృష్ణయ్య,ప్రధాన కార్యదర్శి కొడితల నవీన్ మరియు శ్రీ స్వర్ణగిరి వెంకటేశ్వర స్వామి వారి ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ మాన్య శ్రావణ చార్యులు వారి శిష్య బృందం చేత ప్రత్యేక పూజలు నిర్వహించి అల్పాహార వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ భువనగిరి ఫోర్ట్ అధ్యక్షులు రంగ కృష్ణయ్య మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయం ఎనిమిది గంటల నుండి 9 గంటల వరకు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఆవరణలో వితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, దానికి సహకరిస్తున్న శ్రీ స్వర్ణగిరి వెంకటేశ్వర స్వామి దేవాలయ నిర్వాహకులు, వారి కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్ కె వి ప్రసాద్ డిస్ట్రిక్ట్ గవర్నర్, ఐపిడి జి లయన్ మదన్మోహన్, డిస్టిక్ జిఎస్టి కోఆర్డినేటర్ లయన్ రవీందర్రావు బాచుపల్లి,లయన్ నువ్వుల సిద్ధప్ప లయన్ క్రమ బోనగిరి ఫోర్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మద్దినేని రంగయ్య దశ దిన కార్యక్రమానికి హాజరైన టిడిపి జిల్లా నాయకుడు కొండ బాల కరుణాకర్



నేలకొండపల్లి సెప్టెంబర్ 28 మీడియా టుడే ప్రతినిధి

పాలేరు నియోజకవర్గం ఖమ్మం రూరల్ మండల పరిధిలోనిఆరెకోడు గ్రామానికి చెందిన మద్దినేని రంగయ్య దశదిన కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకుడు కొండబాల కరుణాకర్ హాజరై రంగయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగానివాళులు అర్పించా రు.వారి కుటుంబసభ్యులని పరామర్శించి సంతాపాన్ని సానుభూతిని తెలియజేశారు. ఈకార్యక్రమంలో మాజీ ఏజీపీ కొండబాల కళాధర్, నాగార్జున శ్రీనివాస్ , ఖమ్మంరూరల్ మండల పార్టీ అధ్యక్షుడు కొప్పుల నాగేశ్వరరావు , కొప్పుల వెంకట్రావు.సాయిలి లక్ష్మణ్.రావు ,తిరుమలాయపాలెం పంచాయతీ వార్డ్ సభ్యులు మల్లీడి భాగ్యమ్మ , కర్ణాటి అశ్వనీకుమార్ , కామినేని శ్రీనివాస్ , మల్లీడి రమేష్ , యడ్లపల్లికార్తీక్ ,తిరుమలాయపాలెం గ్రామ అధ్యక్షులు మల్లీడి నాగేశ్వరరావు ,ఆళ్లనరసింహారావు తదితరులు పాల్గొన్నారు.


అంతారం భూముల రీ-సర్వేను వేగవంతం చేయాలి



కొడిపల్లి, సెప్టెంబర్ 28 (మీడియా టుడే)

కొడిపల్లి మండలం అంతారం గ్రామంలోని భూముల రీ-సర్వే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి, తదుపరి కార్యాచరణ చేపట్టాలని మెదక్ జిల్లా సర్వే అధికారి కిషన్ అధికారులను ఆదేశించారు.అంతారం గ్రామ భూముల రీ-సర్వేకు సంబంధించిన అంశంపై సోమవారం కొడిపల్లి మండలంలో కొడిపల్లి, చిలిపిచెడ్ మండలాల తహసీల్దార్లు, సర్వేయర్లతో జిల్లా సర్వే అధికారి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇప్పటివరకు చేపట్టిన రీ-సర్వే పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు.క్షేత్రస్థాయిలో సర్వే ప్రక్రియను పర్యవేక్షిస్తూ పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతం చేయాలని సూచించారు. రీ-సర్వేలో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి, సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని కిషన్ ఆదేశించారు.నిర్దిష్ట సమయంలోగా సర్వే ప్రక్రియను పూర్తి చేసి, తదుపరి కార్యాచరణకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ సమావేశంలో కొడిపల్లి తహసీల్దార్ జి. కృష్ణ, చిలిపిచెడ్ మండల తహసీల్దార్ శివప్రసాద్, ఆయా మండలాల సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి బీఎన్ఆర్ ట్రస్ట్ ఆర్థిక సాయం



యాచారం, సెప్టెంబర్ 28(మీడియా టుడే): మండల పరిధిలోనీ

నందివనపర్తి గ్రామపంచాయతీలో సుదీర్ఘకాలం విధులు నిర్వహించిన పంది నర్సింహ అనారోగ్యంతో మృతి చెందడంతో బీఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శేఖర్‌రెడ్డి ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చి రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. నర్సింహ సేవలను గుర్తుచేసుకుంటూ కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కొంగళ్ల జోగిరెడ్డి, కంబాలపల్లి మల్‌రెడ్డి, వార్డు సభ్యులు నూకం శ్రీలత--మహేందర్, సభాపత్ హరీశ్వర్, మాజీ వార్డు సభ్యులు, గ్రామస్థులు తెల్గమల్ల రవి, బండి అలెగ్జాండర్, ముచ్చర్ల వెంకటరమణ, పంది సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

భగత్ సింగ్ ఆశయాల సాధనే లక్ష్యం

- బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు అత్తెల్లి అనంత్‌రెడ్డి



చేవెళ్ల, సెప్టెంబరు 28(మీడియా టుడే):
దేశం కోసం చిన్న వయసులోనే ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన షహీద్ భగత్ సింగ్ త్యాగం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని చేవెళ్ల బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు అత్తెల్లి అనంత్‌రెడ్డి అన్నారు. భగత్ సింగ్ జయంతి సందర్భంగా సోమవారం చేవెళ్లలో భగత్ సింగ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అనంత్‌రెడ్డి మాట్లాడుతూ.. దేశభక్తి, ధైర్యం, అంకితభావం, త్యాగానికి భగత్ సింగ్ జీవితం నిలువెత్తు నిదర్శనమని అన్నారు. స్వాతంత్ర్యం కోసం ఆయన చేసిన పోరాటం, చూపిన తెగువ, చేసిన త్యాగం తరతరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు. నేటి యువత భగత్ సింగ్ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. దేశం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. భగత్ సింగ్ స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ మనీషా అనంత్‌రెడ్డి, బీజేపీ నాయకులు పాగా వెంకటేష్, చాకలి శ్రీనివాస్, భార్గవ్‌రెడ్డి, తెలుగు శ్రీనివాస్, గణేష్, దామోదర్, శివ, హర్షిత్తో పాటు బీజేపీ కార్యకర్తలు, యువత, భగత్ సింగ్ అభిమానులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ పిల్లలకు పౌష్టికాహారం అందించాలి

బిజెపి మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు చామకూర చిత్రలేఖ



ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు28/మీడియా టుడే: అంగన్‌వాడీ కేంద్రాల్లోని పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందేలా చూడాలని బీజేపీ జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు చామకూర చిత్రలేఖ సూచించారు. సోమవారం ఆత్మకూరు(ఎం) బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో 'అంగన్ మిలన్ సేవా' కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరు, కొరటికల్, పల్లెపహాడ్ గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలను నాయకులు సందర్శించారు. మండల పార్టీ అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యురాలు గుర్రం చైతన్య, వార్డు సభ్యురాలు పైళ్ల ప్రసన్న, మండల ప్రధాన కార్యదర్శి మజ్జిగ లక్ష్మణ్,గజ్జెల్లి మధు, తదితరులు పాల్గొన్నారు

వినాయకుని మెడలో నీ నోట్లదండవేలంపాటలో

గోదా ఆంజనేయులు యాదవ్ రికార్డ్



మర్కుక్ ,సెప్టెంబర్ 28, మీడియా టుడే
మర్కుక్ మండలం ఎర్రవల్లి గ్రామంలో శివాజీ యూత్ ఆధ్వర్యంలో వినాయక నిమజ్జనం సందర్భంగా లడ్డూల వేలంపాటలో పాల్గొన్న బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు గోదా ఆంజనేయులు. వేలంపాటలో ఒక చరిత్ర సృష్టించారు .వినాయక స్వామి మెడలో వేసినటువంటి 1116/- రూపాయల నోట్ల దండను వేలం పాట పాడగా ఆ యొక్క దండను ఏకంగా 56000/- వేలరూపాయలకు పాట పాడి ఆ యొక్క దండను దక్కించుకున్నారు. అనంతరం గోద ఆంజనేయులు మాట్లాడుతూ ఈ దండ నాకు దక్కడం అదృష్టంగా భావిస్తున్నాను.స్వామి వారి యొక్క ఆశీస్సులు తనపై ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా వేడుకుంటున్నాను .స్వామివారి ఆశీస్సులతో గ్రామ ప్రజలకు సేవ చేస్తానని అన్నారు.

పెద్దపాపయ్యపల్లి ఎస్సారెస్పీ కాలువ వద్ద యువకుడి దారుణ హత్య

కత్తితో పొడిచి హత్య.. పోలీసులకు లొంగిపోయిన నిందితుడు

క్లూస్ టీమ్ ఆధారాల సేకరణ



మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ సెప్టెంబర్ 28
కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ మండలం పెద్దపాపయ్యపల్లి గ్రామంలోని ఎస్సారెస్పీ కాలువ వద్ద యువకుడి దారుణ హత్య చోటుచేసుకుంది. కమలాపూర్ మండలం ఉప్పులపల్లి(ఉప్పల్) గ్రామానికి చెందిన వడిగే రాకేశ్‌ను అదే గ్రామానికి చెందిన ప్రశాంత్ కత్తితో పొడిచి హత్య చేసినట్లు సమాచారం.హత్య అనంతరం నిందితుడు ప్రశాంత్ పోలీసుల ఎదుట లొంగిపోయినట్లు తెలుస్తోంది. ఘటనకు గల అసలు కారణాన్ని పోలీసులు ఇంకా అధికారికంగా వెల్లడించలేదు. హత్యకు సంబంధించిన వివిధ కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేపట్టారు.సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. క్లూస్ టీమ్‌ను రప్పించి అక్కడి నుంచి కీలక ఆధారాలను సేకరించింది. హత్యకు దారితీసిన పరిస్థితులు, నిందితుడి పాత్రతో పాటు ఈ ఘటనలో మరెవరైనా ప్రమేయం ఉందా అనే కోణంలోనూ పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

గ్రామీణ వైద్యుని కుటుంబానికి ఆర్థిక చేయూత



రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 28:
రాయికల్ మండల ఆర్ఎంపి వైద్యులు తోటి ఆర్ఎంపి వైద్యుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఎండపల్లి మండలానికి చెందిన ఆర్ఎంపి వైద్యులు జగన్ ఆర్థిక ఇబ్బందులతో ఇటివల ఆత్మహత్య చేసుకొన్నాడు. జగన్ ఆర్థిక పరిస్థితి తెలుసుకున్న రాయికల్ మండల ఆర్ఎంపి వైద్యులు సోమవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి 30,115 రుపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా జగన్ కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాయికల్ మండల అధ్యక్షులు చెలిమెల మల్లేశం, ప్రధానకార్యదర్శి రొట్టె శ్రీధర్, కోశాధికారి మహ్మద్ సమీర్, జిల్లా ఉపాధ్యక్షులు సల్లూరి తిరుపతి, సలహాదారులు మోర వెంకటేశ్వర్లు, కార్యవర్గ సభ్యులు పుదరి వేణు, ఎల్ల రాజేశం తదితరులు పాల్గొన్నారు.

వైద్య విద్యార్థినికి ఆర్థిక సహాయం

రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 28:
రాయికల్ మండలం రామాజీపేట గ్రామానికి చెందిన వైద్య విద్యార్థిని కనికరపు అంజలి చదువుకు దుబాయ్ లోని ఈటిసిఏ వ్యవస్థాపక అధ్యక్షులు చర్ల కిరణ్ కుమార్ సోమవారం 50వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ మాట్లాడుతూ అంజలి భవిష్యత్తులో ఖర్చులు సైతం భరిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు కిరణ్ కుమార్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బెజ్జంకి మోహన్, ఉపసర్పంచ్ సుధీర్ రెడ్డి, మాజీ సర్పంచ్ వాసరీ రవి, వెంకటేశ్వర్లు, బిజెపి మండల అధ్యక్షులు ఆకుల మహేష్, అన్నవేణి వేణు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ కనబర్చిన విద్యార్థి



రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 28:
రాయికల్ మండల స్థాయిలోప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఉపన్యాస, వ్యాసరచన పోటీలలో హిందీ భాషలో వ్యాసరచన చేసి ద్వితీయ బహుమతి సాధించిన మైతాపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థి కృపాకర్ ను సోమవారం ప్రధానోపాధ్యాయులు ముక్కాల మోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు వేముల మధు, అంతడుపుల గంగారాజం, కొండూరి రజినీకాంత్, సిద్దె గంగారాజం, ఎర్ర శ్రావ్యలు అభినందించారు. అందరు విద్యార్థులు తెలుగు, ఇంగ్లీష్ భాషలలో పోటీలలో పాల్గొనగా... కృపాకర్ మాత్రమే హిందీ భాషలో ఉపన్యాస, వ్యాసరచన పోటీలలో పాల్గొన్నారు.

ప్రీ-ప్రైమరీ టీచర్ ట్రైనింగ్ కోర్సులకు ఆన్‌లైన్ దరఖాస్తుల ఆహ్వానం



మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ సెప్టెంబర్ 28
హైదరాబాద్,మహిళలకు స్వయం ఉపాధి, ఉద్యోగ అవకాశాలు మెరుగుపరిచే లక్ష్యంతో నేషనల్ స్కిల్ అకాడమీ ఆధ్వర్యంలో టీచర్ ట్రైనింగ్ కోర్సులలో శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు అకాడమీ డైరెక్టర్ వెంకట రెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లాలు, నగరాలు, పట్టణాలు మరియు గ్రామీణ ప్రాంతాలకు చెందిన మహిళలు, విద్యార్థినులు ఈ ఆన్‌లైన్ శిక్షణకు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు.ప్రి-ప్రైమరీ టీచర్ ట్రైనింగ్,మాంటెస్సోరి టీచర్ ట్రైనింగ్,నర్సరీ టీచర్ ట్రైనింగ్,కంప్యూటర్ టీచర్ ట్రైనింగ్ లో శిక్షణ తరగతులు ఉంటాయని తెలిపారు. ఇంటర్మీడియట్, డిగ్రీ లేదా పీజీ పూర్తి చేసిన మహిళలు, విద్యార్థినులు అర్హులు. పూర్తి ఉపాధి ఆధారితమైన ఈ కోర్సులను ఈ-లెర్నింగ్ (ఆన్‌లైన్) ద్వారా ఇంట్లో ఉండే పూర్తి చేసుకోవచ్చన్నారు. శిక్షణ ముగిసిన అనంతరం ఆన్‌లైన్ పరీక్షలు నిర్వహిస్తారు. ఉత్తీర్ణులైన వారికి కేంద్ర ప్రభుత్వ ఆమోదం పొందిన సంస్థల నుంచి ధృవీకరణ పత్రాలు (సర్టిఫికేట్లు) అందజేస్తారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా ప్రీ-స్కూల్ విద్యకు ప్రాధాన్యత పెరుగుతుండటంతో 2030 నాటికి సుమారు 20 లక్షల వరకు ప్రీ-స్కూల్ ఉద్యోగాలు అందుబాటులోకి రానున్నాయని పేర్కొన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు ప్రైవేట్, ఇంటర్నేషనల్ ప్రీ-స్కూల్స్, ప్లే స్కూల్స్‌లో మాంటెస్సోరి, ప్రి-ప్రైమరీ, నర్సరీ టీచర్లుగా మరియు ప్రైవేట్ పాఠశాలల్లో కంప్యూటర్ టీచర్లుగా మంచి ఉపాధి అవకాశాలు లభిస్తాయి.ఆసక్తి గల మహిళలు షఽషఽ.ఱ్‌అశీఅశ్రీంఎఅశ్రీశ్రీఘ్షుఽవఎఎ.అఅ వెబ్‌సైట్‌ను సందర్శించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు.మరిన్ని వివరాలకు 9505800050 ఫోన్ నంబరులో సంప్రదించవచ్చని నేషనల్ స్కిల్ అకాడమీ డైరెక్టర్ వెంకట రెడ్డి తెలిపారు.

నేడే 'ప్రపంచ హృదయ దినోత్సవం'

గుండె ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరం -యువతలోనూ పెరుగుతున్న గుండె సమస్యలు

ముందస్తు జాగ్రత్తలు, జీవనశైలి మార్పులే శ్రీరామరక్ష -మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మనోజ్ రెడ్డి



మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ సెప్టెంబర్ 28
ముషీరాబాద్,మారుతున్న జీవనశైలి కారణంగా ప్రస్తుతం గుండె జబ్బులు కేవలం వృద్ధులకే పరిమితం కాకుండా యువతలోనూ వేగంగా పెరుగుతున్నాయని ముషీరాబాద్ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (ఖూనజ) మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మనోజ్ రెడ్డి తెలిపారు. సెప్టెంబర్ 29న నిర్వహించే 'ప్రపంచ హృదయ దినోత్సవం' (ఔశీతీశ్రీఽ ఎఱుతీ ఱుఖఎ) పురస్కరించుకుని గుండె ఆరోగ్యంపై ప్రజలు అవగాహన పెంచుకోవాలని ఆయన సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అనారోగ్యకరమైన ఆహార అలవాట్లు, శారీరక శ్రమ లేకపోవడం, మానవసిక ఒత్తిడి, నిద్రలేమి, ధూమపానం వంటి అలవాట్లు గుండె పనితీరుపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి ముఖ్యమైన సూచనలు:క్రమం తప్పకుండా వ్యాయామం: రోజుకు కనీసం 30 నిమిషాల పాటు వాకింగ్, జాగింగ్ లేదా సైక్లింగ్ చేయడం వల్ల బిపి, కొలెస్ట్రాల్ మరియు బరువు అదుపులో ఉంటాయి.సమతుల్య ఆహారం: అధిక ఉప్పు, చక్కెర, జంక్ ఫుడ్ తగ్గించి పండ్లు, కూరగాయలు, సంపూర్ణ ధాన్యాలు, నట్స్ (బాదం, వాల్‌నట్స్) తీసుకోవాలి.ఒత్తిడి నివారణ ఽ నాణ్యమైన నిద్ర: రోజుకు 7 నుండి 8 గంటల నిద్ర అవసరం. యోగా, ధ్యానం ద్వారా మానసిక ఒత్తిడిని తగ్గించుకోవాలి. పడుకునే ముందు ఎలక్ట్రానిక్ గాడ్జెట్ల వినియోగాన్ని తగ్గించాలి.పొగాకుకు స్వస్తి: పొగతాగడం, పొగాకు ఉత్పత్తులు వాడటం పూర్తిగా మానేయాలి .సమయానుకూల వైద్య పరీక్షలు: రక్తపోటు (బ్లీూ), షుగర్, కొలెస్ట్రాల్ పరీక్షలను క్రమం తప్పకుండా చేయించుకోవాలి. ముఖ్యంగా కుటుంబంలో గుండె జబ్బుల చరిత్ర ఉన్నవారు మరింత జాగ్రత్తగా ఉండాలి.ఛాతీలో నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, అసాధారణంగా చెమటలు పట్టడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని డాక్టర్ మనోజ్ రెడ్డి సూచించారు. రోజువారీ జీవితంలో చేసుకునే చిన్న చిన్న ఆరోగ్యకర మార్పులే గుండెకు రక్షణగా నిలుస్తాయని పేర్కొన్నారు.

ఓటర్ల జాబితా సవరణ SIR ప్రక్రియలో అర్హులైన ఓటర్ల హక్కులు


పరిరక్షించబడేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు

అసోం దినపత్రిక »PratidinMediaNetworkμ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలో నిర్వహించిన »TheConclave2026' కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు.




బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, సెప్టెంబర్ 28:
ప్రజాస్వామ్యంలో ఎవరు పరిపాలించాలన్నది ప్రజలే నిర్ణయిస్తారని, ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి మూలస్తంభమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.దేశంలో జనాభా పెరుగుతున్న సమయంలో ఓటర్ల సంఖ్యలో తగ్గుదల ఎలా జరుగుతుందని ప్రశ్నించారు. ఓటర్ల జాబితా నుంచి పేర్ల తొలగింపు, అర్హతల నిర్ధారణ వంటి ప్రక్రియలు స్పష్టంగా, ప్రజలకు అర్థమయ్యేలా ఉండాలన్నారు. ఓటు హక్కు విషయంలో ఎలాంటి అనుమానాలకు తావులేకుండా చర్యలు ఉండాలని పేర్కొన్నారు.అసోం దినపత్రిక »PratidinMediaNetworkμ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలో నిర్వహించిన ?మ్మవజశీఅఽశ్రీఘఽజవ2026' కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. 'xఅఽఱుం'o చీవశ్ జష్ట్రుజ్ఞవతీ' అంశంపై జరిగిన చర్చలో దేశ భవిష్యత్ దిశ, విద్య, నైపుణ్యాభివృద్ధి, తెలంగాణ అభివృద్ధి ప్రణాళికలు, మెట్రో రైలు విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్డు, నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్), ఓటర్ల జాబితా సవరణకు సంబంధించిన సర్ ూ×= తదితర అంశాలపై విస్తృతంగా మాట్లాడారు.దేశ అభివృద్ధిలో అన్ని రాష్ట్రాలకు సమాన అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఒక రాష్ట్రంలో ఉన్న సామర్థ్యాన్ని అక్కడి స్థానిక వనరులు, మానవ వనరులతోనే అభివృద్ధి చేసే విధంగా కేంద్రం ప్రోత్సహించాలని పేర్కొన్నారు.తెలంగాణ కు సంబంధించిన ప్రాజెక్టులకు కేంద్రం నుంచి తగిన మద్దతు లభిస్తే రాష్ట్రం మరింత వేగంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్డు, జాతీయ రహదారులు వంటి కేంద్రం వద్ద సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కీలక ప్రాజెక్టుల విషయాన్ని ప్రస్తావించారు.నియోజకవర్గాల డెలిమిటేషన్ అంశాన్ని ప్రస్తావిస్తూ, జనాభా నియంత్రణను విజయవంతంగా అమలు చేసిన దక్షిణాది రాష్ట్రాలకు భవిష్యత్తులో రాజకీయంగా నష్టం కలగకుండా చూడాల్సిన అవసరం ఉందన్నారు. 1976లో నియోజకవర్గాల సంఖ్యను స్థిరీకరించిన నిర్ణయం, ఆ తర్వాత జరిగిన పరిణామాలను ప్రస్తావించారు. జనాభా నియంత్రణలో ముందున్న రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గే పరిస్థితి రాకూడదని అన్నారు.దేశ రాజకీయాల్లో సంఖ్యాబలం కీలకమని, లోక్‌సభలో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గితే జాతీయ విధానాల రూపకల్పనలో దక్షిణాది రాష్ట్రాల వాదన బలహీనపడుతుందని విశ్లేషించారు.తెలంగాణను.. విద్య, నైపుణ్యాలు, పెట్టుబడులు, మౌలిక వసతుల ఆధారంగా అభివృద్ధి చేసి, దేశ ప్రగతిలో రాష్ట్రాన్ని కీలక భాగస్వామిగా నిలపాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి గారు తెలిపారు. యువతకు విద్యతో పాటు అవసరమైన నైపుణ్యాలు అందించాలన్నది ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు.ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం, నర్సరీ విద్య వంటి అంశాలపై ప్రజల నుంచి వచ్చిన అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని విద్యా రంగంలో సంస్కరణలకు శ్రీకారం చుట్టామని చెప్పారు. ప్రాంతీయ భాషతో పాటు ఇంగ్లీష్ భాషపై పట్టు సాధించేలా విద్యా విధానాన్ని రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు.నర్సరీ నుంచి 12వ తరగతి వరకు విద్యతో పాటు భాష, కమ్యూనికేషన్ నైపుణ్యాలను పెంపొందించాల్సిన అవసరం ఉందని, ఉద్యోగావకాశాల పరంగా ఇంగ్లీష్ కీలకమైన భాషగా మారిందని పేర్కొన్నారు.

బీమా చెక్కు అందజేత



రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 28:
రాయికల్ మండలం ఉప్పుమడుగు గ్రామానికి చెందిన బొల్లారం గంగరాజుశీ అనే వ్యక్తి రాయికల్ కేడీసీసీబీలో ఖాతాదారుడు. గంగరాజం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ప్రధానమంత్రి జీవన జ్యోతి పథకం కింద ఖాతాదారునికి రెండు లక్షల రూపాయలు భీమా చెక్కు మంజూరు కాగా సోమవారం నామిని బొల్లారం గంగుకు బ్యాంకు మేనేజర్ రామకృష్ణ అందజేశారు. కేవలం సంవత్సరానికి 436 రూపాయలతో రెండు లక్షల రూపాయల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తున్నట్లు... ఖాతాదారులు తప్పనిసరిగా ప్రధానమంత్రి జీవనజ్యోతి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మేనేజర్ కోరారు.

నెలలుగా వెలుగని విద్యుత్ దీపాలు



రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 28:
రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలోని చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద నెలలుగా హైమాస్ట్ లైట్లు (విద్యుత్ దీపాలు) వెలుగక పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చీకట్లో నడిచి వెళ్లే వారు భయందోళన చెందుతున్నారు. వార్డు సభ్యురాలు సుతారి రోజా సమస్యను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పరిష్కారం కావడం లేదు. ప్రమాదాలు జరుగక ముందే అధికారులు స్పందించి విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.